UNIVERSAL
LIBRARY
OU_206098
UNIVERSAL
LIBRARY

OUP—391—29-4-72—10,000.

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T494·8135 N18A Accession No. PG T264

Author నన్నయభట్టారక.

Title ఆంధ్రశబ్దచింతామణి. 1937.

This book should be returned on or before the date last marked below.

శ్రీరస్తు.

# ఆంధ్రశబ్దచింతామణి

## సటీకము

నన్నయభట్టారకప్రణీతము.


చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్రకటితము.

1937.



All Rights Reserved

శ్రీ ర స్తు.

# సటీకాన్ధ్రశబ్దచిన్తామణి

## సంజ్ఞాపరిచ్ఛేదము.

సూత్రమ్. విశ్వశ్రేయగ కావ్యమ్. ౧

టీక. కావ్యం = కావ్యము, విశ్వశ్రేయః-విశ్వ = ప్రపంచమునకు, శ్రేయః=శ్రేయస్కరము. అనఁగాఁ గావ్యము నిఖిలలోకులకు ధర్మాద్యఖిల పురుషార్థప్రదం బనుట.

సూ. త దదోషౌ పరికృతౌ చ వాగర్థౌ. ౨

టీ. తత్=ఆకావ్యము, అదోషౌ=అప్రయుక్తాది దోషవర్జితములును, పరికృతౌచ = గుణాలంకారాదియుక్తములునగు, వాగర్థౌ = శబ్దార్థములు, అనఁగాఁ గావ్యదోషము లగునప్రయుక్తాపుష్టార్థాది పదగతసప్తదోషముల చేతను, అపార్థవ్యర్థాద్యర్థగతాష్టాదశదోషముల చేతను, దూషితములు గాక మాధుర్యసౌకుమార్యాది గుణముల చేతను ఉపమాద్యలంకారముల చేతను శోభితము లగు శబ్దార్థములే కావ్య మని తాత్పర్యము.

సూ. సా వాగ్యా రసవృత్తిః. 3

టీ. యా=ఏది, రసవృత్తిః-రస=శృంగారాదిరసము, వృత్తిః=జీవనము గాఁగలదో, సా=అది, వాక్=శబ్దము. అనఁగా శృంగారాదిరసవ్యంజకం బగు నదియే శబ్దమనుట.

సూ. సాధ్యో హి రసో యథాతథం కవిభిః. ౪

టీ. కవిభిః=కవులచేత, రసః=రసము, యథాతథమ్ = యథాస్వరూపముగా, సాధ్యోహి=సాధింపఁదగినదికదా. అనఁగాఁ గావ్యము రచించువారిచేత శృంగారాదిరసము యథాయోగముగా సాధింపఁదగిన దని తాత్పర్యము.

సూ. స్వస్థాన వేషభాషాభిమతాస్సన్తో రసప్రలుబ్ధధియః, లోకే బహుమన్యన్తే వైకృతకావ్యాని చాన్య దపహాయ. ౫

టీ. లోకే=లోకమందు, రసప్రలుబ్ధధియః-రస=రసమందు, ప్రలుబ్ధ=మిక్కిలియాశగల. ధియః = బుద్ధిగలిగిన, సన్తః=సత్పురుషులు, స్వస్థానవేషభాషాభిమతాః-స్వస్థాన = తమదేశమందలి, వేషభాషా=వేషభాషలయందు, అభిమతాః=అభిమానముగలవారలగుచు, అన్యత్ =అన్యదేశభాషాకావ్యమును, అపహాయ=విడిచి, వైకృతకావ్యానిచ = స్వదేశభాషాకావ్యములను, బహుమన్యన్తే=బహుమానించుచున్నారు. అనఁగాఁ బ్రపంచమందు శృంగారాదిరసాయత్తచిత్తు లగు పెద్దలు స్వదేశవేషభాషలయం దభిమానము గలవారు గావున నన్యదేశభాషాకావ్యములఁ బరిత్యజించి సంస్కృతకావ్యంబులవలె స్వదేశభాషాకావ్యంబుల నాదరించుచున్నారని తా.

సూ. సిద్ధి ర్లోకా ద్దృశ్యా. ౬

టీ. సిద్ధిః=ఆంధ్రశబ్దస్వరూపసిద్ధి, లోకాత్ =లోకవ్యవహారమువలన, దృశ్యా=తెలియఁదగినది. అనఁగా నాంధ్రశబ్దస్వరూపము లోకవ్యవహారమువలన సిద్ధించుచున్నదనుట.

సూ. లోకోఽనన్యాదృశశ్చ నిత్యశ్చ. ౭

టీ. లోకః=లోకవ్యవహారము, అనన్యాదృశశ్చ = ఏకరూపముగాను, నిత్యశ్చ=శాశ్వతముగానున్నది. అనఁగా లోకవ్యవహార మెల్లకాలంబు నేకరీతిగా నవిచ్ఛిన్నమయి యుండుఁ గావున నట్టిలోకవ్యవహారముచేత నాంధ్రశబ్దస్వరూపసిద్ధి గలుగుటకు బాధకంబులేదని తాత్పర్యము.

సూ. సంస్కారార్థో నియమః. ౮

టీ. నియమః=శాస్త్రము, సంస్కారార్థః-సంస్కార = సుశబ్దాపశబ్ద పరిజ్ఞానమే, అర్థః=ప్రయోజనముగాఁ గలది. అనఁగా శాస్త్రము సుశబ్దాప శబ్దపరిజ్ఞానార్థం బనుట. సుశబ్దాపశబ్దపరిజ్ఞానంబువలనఁ గలుగులాభ మేమి యనిన;—వచనము- "ఏక శ్శబ్ద స్సమ్య జ్ఞాతశ్చేత్స్వర్గే లోకే కామధుగ్భవతి, శ్లో. అపశబ్దాన్ ప్రయుఞ్జానో రౌరవం నరకం వ్రజేత్" అనుట వలన సుశబ్దప్రయోగంబువలన స్వర్గలోకంబును, అపశబ్దప్రయోగంబువలన నరకలోకంబును గలుగునని పెద్దలు చెప్పుదురు గాన సుశబ్దాపశబ్దంబుల నెఱుంగవలయు ననుట.

సూ. అనియమా ద్గ్రామ్యం హి. ౯

టీ. అనియమాత్ = శాస్త్రము లేకపోవుటవలన, గ్రామ్యం హి = గ్రామ్యముగదా, అదియే ప్రయోగానర్హము-అనఁగా శాస్త్రమును బరిత్యజించునపుడు ప్రయోగానర్హమైనభాష గ్రామ్యం బగు నని తాత్పర్యము.

సూ. యత్త్వపభ్రంశః. ౧౦

టీ. యత్తు=ఏది, అపభ్రంశః=అపశబ్దమో. అనఁగా నేది యపశబ్దంబో అదియే గ్రామ్యం బని తాత్పర్యము.

సూ. శాస్త్ర మపౌరుష మాద్యం ప్రాయిక నిత్యప్రయోగ
లక్ష్మైతత్, దృశ్య మతిస్థవిరం యద్జ్ఞాత్వా శబ్దగ ప్రయుక్త
ఆర్ష సమః. ౧౧

టీ. ఏతత్ శాస్త్రం=ఈశాస్త్రము, అపౌరుషమ్=పురుషప్రణీతముగానిదియు, ఆద్యమ్=మొదటిదియు, ప్రాయికనిత్యప్రయోగలక్ష్మ-ప్రాయిక=బహుశముల్తైన, నిత్య=నిత్యముల్తైన, ప్రయోగ=ప్రయోగములే, లక్ష్మ=చిహ్నములు గాఁగలవియు, అతిస్థవిరమ్ = అనాదిగా, దృశ్యమ్=చూడఁదగినది. యత్ = ఏశాస్త్రమును, జ్ఞాత్వా=ఎఱిఁగి, ప్రయుక్తః = ప్రయోగింపఁబడిన, శబ్దః=

శబ్దము, ఆర్షసమః-ఆర్ష = వైదికశబ్దముతోడ, సమః=సమానమో. అనఁగా బహుళములయి యవ్యభిచరితంబులైన సత్కవిప్రయోగంబులు చిహ్నంబులు గాఁ గైకొని చేయఁబడిన యీశాస్త్రం బనాదియే కాని మనుష్యకృతంబు గాదు గావున నిట్టిశాస్త్రంబు నెఱింగి ప్రయోగింపఁబడినశబ్దంబు వైదికశబ్దం బువలె నిర్దుష్టం బని తాత్పర్యము.

సూ. ఆద్యప్రకృతిః ప్రకృతి శ్చాద్యే ఏషా తయో ర్భవే
ద్వికృతిః. ౧౨

టీ. ఆద్యప్రకృతిః = సంస్కృతమును, ప్రకృతిశ్చ=ప్రాకృతమును, ఆద్యే=తెనుఁగునకుఁ బ్రకృతిభూతములు. ఏషా=ఈయాంధ్రభాష, తయోః= ఆసంస్కృతప్రాకృతములయొక్క, వికృతిః = వికారముగాను, భవేత్ = అగును. అనఁగా నీయాంధ్రభాషలోఁజేరిన తద్భవతత్సమములు సంస్కృత ప్రాకృతంబులవలనఁ బుట్టినవని తాత్పర్యము.

సూ. కేవలతయానుసర్పత్యుభే చ యేయం యథా తథా
భాషా. ౧౩

టీ. యేయంభాషా=ఏయీయాంధ్రభాష గలదో, సా=అది, ఉభేచ= సంస్కృతప్రాకృతంబులు, యథా = ఎట్టులో, తథా=అట్లు, కేవలతయా= పృథగ్భావముతోడ, అనుసర్పతి = వాని ననుసరించుచున్నది. అనఁగాఁ బ్రాకృతంబు సంస్కృతజన్యంబైనను సంస్కృతంబునందుఁ జేరక వేఱుగా నెట్టులాసంస్కృతంబు ననుసరించుచున్నదో యట్లు సంస్కృతప్రాకృతజన్యంబైన యీయాంధ్రభాష వానిలోఁ జేరక పృథగ్భూతంబై వాని ననుసరించు చుండునని తాత్పర్యము.

సూ. ఆద్యాయాః పఞ్చాశ ద్వర్ణాః. ౧౪

టీ. ఆద్యాయాః = సంస్కృతభాషకు, వర్ణాః=అక్షరములు, పఞ్చాశత్=ఏఁబది. అనఁగా-సంస్కృతభాషానిష్పాదకంబులయినవర్ణంబు లేఁబది.

సంస్కృతభాష యేఁబది వర్ణంబులచే సిద్ధించుచున్నది. ఇందులకు వరరుచి వచనము.—శ్లో. "ద్విధాక ఏచోఽనుస్వారో విసర్గ ష్షోడశస్వరాః, స్పర్శా అంతస్థ శ్శోష్మాణ శ్చతుస్త్రింశ ద్ధల స్సమృతాః."

టీ. ద్విధా=రెండువిధములైన, అకః=అఇఉఋఌను, ఏచః=ఏఐఓఔలును, అనుస్వారః = పూర్ణబిందువును, విసర్గః = విసర్జనీయమును, షోడశ = ఈపదియాఱును, స్వరాః=అచ్చులు. స్పర్శాః=స్పర్శములును, అన్తస్థశ్శోష్మాణః-అన్తస్థ=యరలవలును, శ=శకారమును, శ్శోష్మాణః=శషసహలును, చతుస్త్రింశత్ = ఈముప్పదినాలుగు, హలః = హల్లులు. అనఁగా హ్రస్వదీర్ఘ భేదమువలన రెండువిధములైన, అఇఉఋఌను, ఏఐఓఔలును, పూర్ణబిందువిసర్జనీయములు నను నీపదియాఱును అచ్చులు. స్పర్శములును-అనఁగాఁ గకారంబు మొదలు మకారమువఱకు నగువర్ణంబులును, యరలవలును, శకారమును, శషసహలు నను ఈముప్పదినాలుగు హల్లులని తాత్పర్యము.

సూ. ప్రకృతే స్తు తే దశోనా స్స్యుః. ౧౫

టీ. ప్రకృతేస్తు=ప్రాకృతమునకైతే, తే=ఆవర్ణములు, దశోనాః-దశ=పదింటిచేత, ఊనాః = తక్కువైనవి, స్యుః=అగును. అనఁగాఁ బ్రాకృతభాషానిష్పాదకములైనవర్ణంబులు నలువదియని తెలియఁదగినది. ఇందులకు హేమచంద్రాచార్యవచనము. శ్లో. "ఋఌవర్ణా హ్రస్వదీర్ఘా వైజావాద్యా వనునాసికౌ, శషౌ వేతే దశోనా స్స్యుః ప్రాకృతోక్తిషు సర్వదా."

టీ. హ్రస్వదీర్ఘా=హ్రస్వదీర్ఘములైన, ఋఌవర్ణా = ఋకారఌకారములును, ఐచ్=ఐఔలును, ఆద్యౌ=మొదటివైన, అనునాసికౌ= అనునాసికములును, శషౌ=శవర్ణషకారములును, ఏతేదశ = ఈపదివర్ణములును, ప్రాకృతోక్తిషు= ప్రాకృతవచనములయందు, సర్వదా=ఎల్లప్పుడు, ఊనాః=తక్కువయినవి, స్యుః=అగును. అనఁగా సంస్కృతభాషకుఁజెప్పిన యేఁబదివర్ణములలో, ఋౠఌౡఐఔఙఞశష అను నీపదివర్ణంబులు ప్రాకృతభాషకుఁ

దక్కుఁవయగుచున్న వని తాత్పర్యము. ప్రాకృతభాషయం దచ్చులు ౧౦. అ ఆ ఇ ఈ ఉ ఊ ఏ ఓ అం అః. హల్లులు ౩౦. క ఖ గ ఘ చ ఛ జ ఝ ట ఠ డ ఢ ణ త థ ద ధ న ప ఫ బ భ మ య ర ల వ స హ ళ.

సూ. షట్త్రింశదత్ర తే. ౧౬

టీ. అత్ర=ఈ యాంధ్రభాషయందు, తే=ఆవర్ణములు, షట్త్రింశత్=ముప్పదియాఱు. అనఁగాఁ దత్సమాన్యదేశ్యగ్రామ్యములఁ గూడని దేశ్య తద్భవాత్మకమయిన యాంధ్రభాషయందు ముప్పదియాఱు వర్ణంబులని తాత్పర్యము.

సూ. అన్యే చానుప్రవిశన్తి శబ్దయోగవశాత్. ౧౭

టీ. అన్యేచ=ఇతరవర్ణములును, శబ్దయోగవశాత్-శబ్ద=తత్సమాదిశబ్దములయొక్క, యోగవశాత్=ప్రయోగవశమువలన, అనుప్రవిశన్తి = అనుసరించి చేరుచున్నవి. అనఁగా వక్ష్యమాణములయిన ముప్పదియాఱు వర్ణముల కంటెనన్యములయిన, ఋ ౠ ౡ ౡ ఖ ఛ ఠ థ ఫ ఘ ఝ ఢ ధ భ ఙ ఞ శ ష ఈ పందొమ్మిదివర్ణములును దత్సమాన్యదేశ్యగ్రామ్యశబ్దములయొక్క ప్రయోగవశమువలనఁ బ్రవేశించుచున్న వని తాత్పర్యము.

సూ. ద్వివిధాదిదు దేదోతోఽచో వక్రతమావనుస్వారౌ,
కగచజయుగటడణతదనపబమయరలవసహాళంతుహాల్వర్గః.

టీ. ద్వివిధాదిదు దేదోతః-ద్వివిధ=రెండువిధములయిన, అదిదు దేదోతః=అఇఉఎఒలును, వక్రతమా=ఐకారఔకారములును, అనుస్వారౌ = పూర్ణ ఖండబిందువులును,అచః=అచ్చులు. కగచజయుగటడణతదనపబమయరలవస హాళంతు-కగ = కకారగకారములును, చజయుగ-చ = చకారములయొక్క, జ=జకారములయొక్క, యుగ = యుగ్మములును, టడణతదనపబమయరలవ సహాళంతు = టడణతదనపబమయరలవసహాళలును, హాల్వర్గః-హల్=హల్లుల యొక్క,వర్గః = సముదాయము. అనఁగా దేశ్యతద్భవాత్మకమైన యాంధ్ర

భాషయందుఁగల ముప్పదియాఱువర్ణంబులలో హ్రస్వదీర్ఘ భేదములవలన రెండువిధములైన అఇఉఋఎఒలును, ఐకారౌకారములును పూర్ణఖండబిందువులను నీపదునాలు గచ్చులును, దంత్యతాలవ్యభేదములవలన రెండువిధములైన చకారజకారములును, కగటడణతదనపబమయరలవసహాళ లనునీయిరువది రెండును హల్లు లనంబడు నని తాత్పర్యము.

సూ. సిద్ధస్సాధ్యశ్చానుస్వారః పూర్ణార్ధభేదతో ద్వివిధః. ౧౯

టీ. సిద్ధః=సిద్ధమయిన, సాధ్యశ్చ=సాధ్యమునైన, అనుస్వారః=బిందువు, పూర్ణార్ధభేదతః = పూర్ణఖండభేదమువలన, ద్వివిధః = రెండువిధములుగలది. అనఁగా ననుస్వారము సిద్ధంబు సాధ్యంబు నని ద్వివిధంబు. అందు సిద్ధమయిన యనుస్వారంబు పూర్ణఖండభేదమువలన ద్వివిధంబు. సాధ్యమయిన యనుస్వారంబును బూర్ణఖండభేదమువలన ద్వివిధం బని తా. సిద్ధమనఁగా సహజము. సాధ్యమనఁగా శాస్త్రమువలనఁ గలుగునది. అవియేవి యనిన: అందము, డెందము, చందము ఇత్యాదిశబ్దములయందున్న బిందువు సిద్ధపూర్ణము. చెందొవ, కెందమ్మి ఇత్యాదిశబ్దములయందున్న బిందువు సాధ్యపూర్ణము. కలఁగి, తొలఁగి ఇత్యాదిశబ్దములయందున్న బిందువు సిద్ధఖండము. వచ్చెఁగమలాక్షుఁడు-మెచ్చెఁదామరసాక్షుఁడు ఇత్యాదిశబ్దములయందున్నబిందువు సాధ్యఖండము అని యెఱుంగఁదగినది. కా. "తృతీయే ప్రథమే వర్ణే పర ఏవహి దృశ్యతే, బిందుర్ద్వైకృపమధ్యేతు నాన్యవర్ణే పరేతు సః." అనుటవలనఁ దత్సమవ్యతిరిక్తములైన యాంధ్రశబ్దములయందు బిందువు పరుష సరళములకు ముందుగా నుండును గాని తక్కినవర్ణములకు ముందుగా నుండదు. కా. "హ్రస్వతః ప్రథమం ఖణ్డో నస్యలోపశ్చ నేష్యతే." అనుటవలన, చెందొవ, కెందమ్మి ఇత్యాదిశబ్దంబుల మొదటిదైనహ్రస్వాక్షరముమీఁద నరసున్నయును, నకారలోపంబును గలుగదు. ఇఁక, అఁట, చూఁడు అనుశబ్దంబులకుమాత్రము గలుగును. కా. "పూర్ణేన్దుసదృశః పూర్ణస్త్వర్ధస్త్వర్ధేన్దుసన్నిభః." అనుట

వలన పూర్ణానుస్వారము పూర్ణచంద్రునివలెను, అర్ధానుస్వార మర్ధచంద్రునివలె నుండు ననుట.

సూ. హ్రస్వాత్పూర్ణోఽపి భవేత్. ౨౦

టీ. హ్రస్వాత్ = హ్రస్వముకంటెఁ బరమైన, ఖణ్డః = అరసున్న, పూర్ణోఽపి=నిండుసున్నయును, భవేత్=అవును. అనఁగా హ్రస్వముమీఁద నున్న యరసున్న వికల్పముగా నిండుసున్నయగునని తా. చెలఁగి, తొలఁగి ఇత్యాదులయం దరసున్న హ్రస్వముమీఁదనున్నది గావున దానికి నెరసున్న వచ్చినపక్షమందు, చెలంగి, తొలంగి యని యగుచున్నది.

సూ. దీర్ఘాచ్చేత్ఖణ్డ ఏవ స జ్ఞేయః. ౨౧

టీ. దీర్ఘాత్ = దీర్ఘముకంటెఁ బరముగా, భవేచ్చేత్ = అయ్యెనేని. సఏవ=ఆఖండముగానే, జ్ఞేయః = ఎఱుఁగఁదగినది. అనఁగా దీర్ఘముమీఁద నరసున్నగలిగెనేని యది యరసున్నగానే యుండునని తా. వాఁడు, వీఁడు, వాఁక,వీఁక ఇత్యాదులయందు దీర్ఘముమీఁదఁగలిగినది గావున నది పూర్ణము కానేరదు. ఈసూత్రమునందున్న ఖణ్డః అనుపదము పూర్వసూత్రమునందుఁ గర్తృపదముగా నన్వయింపఁబడినదిగాన నిచ్చటఁ దచ్ఛబ్దముచే నది పరామర్శింపఁ బడెను.

సూ లఘువోఽలఘువశ్చేతి ద్వేధాంతస్థాన్వదన్తి శాస్త్రారః. ౨౨

టీ. శాస్త్రారః=శబ్దశిక్షకులు, అన్తస్థాన్ = యరలవలను, లఘవః= లఘువులు, అలఘవశ్చేతి=అలఘువులునని, ద్వేధా=రెండువిధములుగా,వదన్తి= చెప్పుచున్నారు. అనఁగా యరలవలు లఘ్వలఘుభేదమువలన ద్వివిధంబులని తా. మీఁదఁజెప్పంబడుసూత్రముచేత హరియతఁడు, శ్రీయిచ్చె, వన్నెయొల్లె ఇత్యాదులయం దచ్చుకంటెఁ బరమయిన యచ్చునకు వచ్చిన యకారము లఘువు. చాయ, కాయ, బయలు, హాయలు ఇత్యాదిశబ్దములయందలి యకార మలఘువు. ఏఱు, గోరు, పాలు, త్రాడు ఇత్యాదులయందు బహు

వచనము పరంబగునపుడు ఏళ్లు, గోళ్లు, పాళ్లు, త్రాళ్లు అని రలడల కాదేశముగా వచ్చినళకార మలఘువు. అల, కల, నెల, తల ఇత్యాదులయందలి లకారము లఘువు. అతఁడుపలికె, నితఁడువోయె నిత్యాదులయందుఁ బ్రథమమీఁది పకారమున కాదేశముగా వచ్చినవకారము లఘువకారము. పడఁకుద్రోవ, పడముడి, పఱచ, పఱపు ఇత్యాదులయందలి పకార మలఘువు. ఎఱుఁగు, విఱుగు ఇత్యాదులయందలఘురేఫము. అరవము, అరుదు ఇత్యాదులయందు లఘురేఫము.

సూ. అన్యేఽన్యవ్యాకరణస్పృష్టా రస్త్వత్ర గృహ్యతే ద్వివిధః.

టీ. అన్యే=రేఫేతరములయినయవలలు, అన్యవ్యాకరణ స్పృష్టాః-అన్యవ్యాకరణ = సంస్కృతప్రాకృతవ్యాకరణములయందు, స్పృష్టాః = విశదములు. రస్తు=రేఫముమాత్రము, అత్ర=ఈ యాంధ్రవ్యాకరణమునందు, ద్వివిధః=రెండువిధములుగలదిగా, గృహ్యతే = గ్రహింపఁబడుచున్నది. అనఁగా, సూ. "వ్యోర్లఘుప్రయత్నతరశ్శాకటాయనస్య" అని సంస్కృతవ్యాకరణమందును, సూ. "లోళః" అని ప్రాకృతవ్యాకరణమందును యవలలకు లఘుత్వాలఘుత్వము గలదు. రేఫము తెనుఁగుభాషయందు మాత్రము ద్వివిధముగా గ్రహింపఁబడుచున్నది గావున నీయాంధ్రభాషయందు యరలవలు నాలుగును ద్వివిధములయ్యెనని తాత్పర్యము.

సూ. అద్యగ క్రియాసు భూతార్థద్యోతిన మాద్యగం వినా సర్వః. ౨౮

టీ. క్రియాసు=క్రియలయందు, భూతార్థద్యోతినమ్-భూతార్థ=భూతార్థమును, ద్యోతినమ్=ప్రకాశింపఁజేయు యకారమును, అద్యగమ్=పదాదిగతయకారమును, వినా=తప్ప, సర్వః=సమస్తమైన, యః=యకారము,అల్=అకారాంతము. అనఁగా, చనియె, కనియె,వినియె ఇత్యాదిభూతార్థక్రియాపదములయందుఁగల యకారమును, చనియెడు, వినియెడు ఇత్యాదితద్ధర్మార్థక

క్రియాపదములయందున్న యకారమును, ఎవ్వఁడు, ఎలమి ఇత్యాదులయందుఁ బదాదిగతయకారమును ఎకారాంతము. చాయ, కాయ, బయలు మొదలైన సమస్తశబ్దములయందున్న యకార మకారాంత మని తా. సూత్రకారులు పదాదియందు యకారము గలదని చెప్పిరి. అథర్వణాచార్యులు మొదలైన పండితులు పదాదియందు యకారము లేదని చెప్పిరి గావున నాపక్షమందు ఎవఁడు, ఎలమి అని యజాదిగా నేయుండును. ఉయ్యేల, పయ్యెద, తాయెతు అను శబ్దంబులయందుమాత్రము మధ్యయకారంబుల కెత్వంబుగలదని కొందఱు. ఈమూఁడుపదములకు మధ్యనున్న యకారము లకారాంతము లేయని మఱి కొందఱుం జెప్పుదురు. ఈమూఁడుపదములయందున్న మధ్యవర్ణములు, ఊఁచు ఏల - ఉయ్యేల, పయి ఎద - పయ్యెద, తాయి ఎతు-తాయెతు అని సమాస ఘటితములైనపదాద్యచ్చులుగాని పదమధ్యయకారములు కావు. కావున మధ్య యకారంబున కెత్వంబులేదనియే గ్రహింపవలయు. కా. "ణయశా అప్యదోదన్తవశ్చ నాత్ర పదాదిగాః" అనుటవలన నాంధ్రభాషయందుఁ బదాదిని ణకార యకార శకారములును, ఫు ఫూ వొ వో అనువర్ణములును లేవుగాన, ఇతఁడు, ఈతఁడు, ఉయ్యేల, ఉంగరము, ఊఁట, ఊరు, ఓడలు, ఓగిరము ఇవి మొదలగుశబ్దంబు లజాదులుగా నెఱుంగఁ దగినవి.

సూ. యశ్రుతి మార్యా లఘుయం ప్రవదన్తి ప్రాణతఃపరం ప్రాణమ్. ౨౫

టీ. ఆర్యాః=పెద్దలు, ప్రాణతః = అచ్చుకంటె, పరమ్=పరమయిన, యశ్రుతిమ్=యకారముయొక్క శ్రవణమువంటి శ్రవణముగల, ప్రాణమ్=అచ్చును, లఘుయమ్=లఘుయకారమునుగా, ప్రవదన్తి=చెప్పుచున్నారు. అనఁగా నచ్చుకంటెఁ బరమయినదియై యకారమువలె వినఁబడునట్టిస్వరము లఘు యకార మని పెద్దలు చెప్పుచున్నారని తా. హరియతఁడు, శ్రీయిచ్చె, మైయొఱపు, రోయావి, గ్లాయుదయించె నిత్యాదు లూహ్యంబులు.

సూ. నాన్యేషాం వైధర్మ్యం లఘ్వలఘూనాం రయోస్తు నిత్యం స్యాత్. ౨౬

టీ. లఘ్వలఘూనాం=లఘ్వలఘువులైన, అన్యేషాం=రేఫేతరములైన యవలలకు, వైధర్మ్యం=విరోధము, న=లేదు. రయోస్తు=రేఫములకైతే, వైధర్మ్యం=విరోధము, నిత్యం=నిత్యముగా, స్యాత్=అగును. అనఁగా లఘ్వలఘువులైన యకారవకారలకారములకు యతిప్రాసములయందు విరోధము లేదు. రేఫశకటరేఫములకు యతిప్రాసములయందు విరోధము నిత్యముగాఁ గలదని తాత్పర్యము. తే-గీ. నీళ్లు పాలును గలసిన ట్లెల్లప్రొద్దు, నాయహివిభూషణుఁడు నీవుఁ బాయకుండుఁ, డనుచుఁ జెలికత్తెవల్కు హైమాచలాత్మ, భవముఖాబ్జంబు వంచి సిగ్గువడి యుండె. ఈపద్యమందుఁ గ్రమముగా ద్వివిధములయిన లకార యకార వకారములకుఁ బ్రథమ ద్వితీయ చతుర్థపాదములయందు మైత్రి చెప్పఁబడియె. తే-గీ. ఱెక్కలు గలట్టి పెనుఁబాఁపఱేఁడ్లవంటి, కఱకుటమ్ముల శంభు నుక్కఱుగఁ జేసి, పరమకల్యాణి గిరికులేశ్వరతనూజ, రణవినోదంబు సలిపె నిర్జరులు పొగడ. ఈప్రకారంబున రేఫశకటరేఫములకుఁ బరస్పర మైత్రి లేకుండుట యెఱుంగఁదగినది.

సూ. అద్దన్త్యస్తాలవ్యశ్చు ర్వక్రస్స్యా న్మిథస్సవర్ణశ్చ. ౨౭

టీ. దన్త్యః=దంత్యమైన, చుః=చవర్గమే (అనఁగా చజలు), అత్=అకారముగలది. తాలవ్యః=తాలవ్యమైన, చుః=చవర్గము (అనఁగా చజలు), వక్రః=ఏకారముగలది, స్యాత్-అగును. మిథః=పరస్పరము, సవర్ణశ్చ=సవర్ణమైనదియును, స్యాత్=అగును. అనఁగా చెలువ, చేరువ, జెట్టి, జేజే ఇత్యాదులయందు చజలమీఁదనున్నవి. ఎ, ఏకారములా అ, ఆకారములా యనిసంశయము రాఁగాఁ దాలవ్యచజలు ఎ, ఏకారములు గలవిగాని, అ ఆకారములుగలవి గావని యీసూత్రం బాసంశయం బపనోదించె. మఱియు దంత్యతాలవ్య

వివేచనం బెట్లనిన, కా. "చుస్తాలవ్యే స్వరే కణ్ఠతా లవ్యేపిచ తాలుజః,దన్త్యో ఽన్యత్ర పదాద్యేఽచి బహుళం పూర్వవ ద్భవేత్." అనుటవలన, ఇ ఈ ఎ ఏయను నచ్చులతోఁగూడిన చకార జకారములు తాలవ్యములు. ఇతరముల యిన యచ్చులతోఁగూడిన చజలు దంత్యములు. ఉ.—చిగురు,చీర, చెంగు, చేప, జిగి, జీతము, జెముడు, జేగురు ఇవి తాలవ్యములు. చక్కెర, చాన, చుట్టము, చూపు, చొప్పు, చోటు, జత, జాతర, జున్ను, జూదము, జొంపము, జోలి ఇవి దంత్యములు. ఇవ్విధంబున నెల్లెడ నూహింపవలయు. పదాదిగతమైనయచ్చు పరంబగునపుడు సంధిచేయకమును పుచ్చరించినట్లు బహుళముగా నుచ్చరింపఁబడు. రాజితఁడు. సంస్కృతప్రాకృతభాషలయందుఁ దాలవ్యచజలేగాని దంత్యచజలు లేవు. దంత్యతాలవ్యములైన చ జ లొకటితో నొకటి, యథాయోగముగా యతిప్రాసములయందు మైత్రిఁ బొందును. ఆ-వే. చక్కఁదనము లోకజయవైభవము భక్తి, రాచవారు పడసి రాచరించి, చెలుప నద్రికన్య సేవించువారికి, జగతిఁ గన్గొనఁగ నసాధ్య మెద్ది.

సూ: ప్రాతిపదికం హి నామ. ౨౮

టీ. ప్రాతిపదికమ్=ప్రాతిపదికము, నామహి=నామము. అనఁగా ధాతుభిన్నంబును, ప్రత్యయాంతభిన్నంబును, ప్రత్యయభిన్నంబునగు నర్థవచ్ఛబ్దరూపము ప్రాతిపదికము. అది యీ యాంధ్రభాషయందు నామ మనుసంజ్ఞ గలది యని తాత్పర్యము. రామ, కృష్ణ, గోవింద ఇత్యాదులు.

సూ. ప్రత్యయ ఇహ వర్ణకః. ౨౯

టీ. ఇహ=ఈయాంధ్రమందు, ప్రత్యయః=ప్రత్యయము,వర్ణకః=వర్ణకము. అనఁగా నీభాషయందు, డు, ము, వు మొదలగునవి వర్ణక మనుసంజ్ఞ గలది యగునని తాత్పర్యము.

సూ. క్రియా ధాతుః. ౩౦

టీ. ధాతుః=ధాతువు, క్రియా=క్రియ. అనఁగా పోషించు, భరించు, అనుభవించు, కొట్టు, తిట్టు, చేయు, కూయు, విడుచు, ముడుచు ఇత్యాదికము క్రియయనుసంజ్ఞగలది యని తా.

సూ. ప్రాణా స్సమాసతోఽచః. ౩౧

టీ. సమాసతః=సామాన్యముగా, అచః=అచ్చులు, ప్రాణాః=ప్రాణములు. అనఁగా నచ్చులు సాధారణముగాఁ బ్రాణము లనుసంజ్ఞగలవి యని తా.

సూ. బిన్దు రనుస్వారః. ౩౨

టీ. అనుస్వారః=అనుస్వారము, బిన్దుః=బిందువు. అనఁగా ననుస్వారము బిందు వని సంజ్ఞగలదని తా.

సూ. ఏ జధో వక్రః. ౩౩

టీ. అధో = పిమ్మట, ఏజ్=ఏజ్జు, వక్రః=వక్రము. అనఁగా, ఎ ఏ ఒ ఓ అనునవి వక్రములనుసంజ్ఞగలవి యని తా.

సూ. వక్రతమ ఐచ్. ౩౪

టీ. ఐచ్=ఐచ్చు, వక్రతమః=వక్రతమము. అనఁగా ఐకార ఔకారములు వక్రతమము లనుసంజ్ఞగలవి యని తా.

సూ. హాల స్స్యు స్సమాసతః ప్రాణినః. ౩౫

టీ. సమాసతః=సామాన్యముగా, హాలః=హాల్లులు, ప్రాణినః=ప్రాణులు, స్యుః=అవును. అనఁగా సాధారణముగా హాల్లులు ప్రాణు లనుసంజ్ఞగలవి యని తా.

సూ. ద్రుతాఖ్యో నః. ౩౬

టీ. నః=నకారము, ద్రుతాఖ్యః=ద్రుతమను పేరుగలది. అనఁగా నకారము ద్రుతమనుసంజ్ఞగలది యని తా.

సూ. కచటతపాః పరుషాఖ్యాః. ౩౭

టీ. కచటతపాః=కచటతపలు, పరుషాఖ్యాః = పరుషము లను పేరు గలవి. అనఁగా వర్గప్రథమములైన కచటతపలు పరుషము లనుసంజ్ఞ గలవి యని తాత్పర్యము. ఇచటఁ దాలవ్యచకారముచేత దంత్యచకారమును గ్రహింపఁబడుచున్నది. కావున నుపయించెఁ జందరుఁ డిత్యాదికార్యము సిద్ధించుచున్నది.

సూ. గజడదబాస్తు సరళాః. 3౮

టీ. గజడదబాస్తు = గజడదబలు, సరళాః=సరళములు. అనఁగా వర్గతృతీయాక్షరములైన గజడదబలు సరళము లనుసంజ్ఞ గలవి యని తాత్పర్యము. తాలవ్యజకారముచేత దంత్యజకారమును గ్రహింపఁబడు గావున సరళసంజ్ఞ దానికిం గలిగె.

సూ. స్థిరా ఇతరే. 3౯

టీ. ఇతరే = పరుషసరళవ్యతిరిక్తములైనహల్లులు, స్థిరాః=స్థిరములు. అనఁగాఁ బరుషసరళవ్యతిరిక్తములైనహల్లులు స్థిరము లనుసంజ్ఞ గలవి యనితా. హల్లులకుఁ బ్రాణులని సామాన్యసంజ్ఞ చేసి, నకారమునకు ద్రుతమని, కచటతపలకుఁ బరుషములని, గజడదబలకు సరళములని, విశేషసంజ్ఞలు జేసి యితరములు స్థిరములని చెప్పుటచేత విశేషసంజ్ఞాకములైన వర్గప్రథమతృతీయవర్ణములకు స్థిరసంజ్ఞ రానియట్లు నకారము మునుపు విశేషసంజ్ఞాక మగుటవలన దానికి స్థిరసంజ్ఞ ప్రాప్తింపకపోఁగా నితరే యనుదానికిఁ బరుషసరళవ్యతిరిక్తములైన హల్లులని వ్యాఖ్యానము చేయుటవలన నకారమునకు స్థిరసంజ్ఞయుఁ గలిగె. నకారమునకు స్థిరసంజ్ఞ చేయుటచేత ఫలమేమనిన, సరళస్థిరవర్ణములు పరములగునపుడు ద్రుతమునకు లోపము వికల్పముగానగు ననువక్ష్యమాణవిధిచేత వచ్చె నలినాక్షుఁ డిత్యాదులయందు నలోప మిష్టముగాన నది సిద్ధించుటయే ఫలంబు. శ్లో. ఋ ౠ వర్ణౌ సంధికార్యే స్యాతాం రేఫలకారవత్.

అనుటవలన ఋకారౡకారములు (సంధియందు రేఫలకారంబులతోఁ దుల్యంబులగు.

సూ. ఇన్ద్రాద్యా అపిచ గణాః. Kavya. ౪౦

టీ. ఇన్ద్రాద్యాఅపిచ=ఇంద్రాదికములును, గణాః=గణములు,అనఁగా సంస్కృతమందున్న మయరసతజభనగణములను సంస్కృతమందు లేని యింద్రగణములు చంద్రగణములు సూర్యగణములు నీయాంధ్రమందుఁ గల వని తా. నగణ హగణములు సూర్యగణములు. నల నగ సల భ ర త లింద్ర గణములు. రగ రల తగ తల భగురు భలఘు మలఘు నగగ నలల నగల నలగ సగల సలగ సలలలు చంద్రగణములు.

సూ. వళి రాద్య మనన్తరాక్షరం ప్రాసః. Kavya. ౪౧

టీ. ఆద్యమ్=మొదటియక్షరము, వళిః=వళి, అనన్తరాక్షరమ్=రెండవ యక్షరము, ప్రాసః=ప్రాసము. అనఁగాఁ బద్యపాదాద్యక్షరము వళియను సంజ్ఞ గలది, ద్వితీయాక్షరము ప్రాసమనుసంజ్ఞ గలది యని తాత్పర్యము.

సూ. న పదా న్యవ్యయ సుప్తిఙ్క్త్వా తుమునామ్. ౪౨

టీ. అవ్యయసుప్తిఙ్క్త్వాతుమునామ్-అవ్యయ=అవ్యయములయొక్క, సుప్=సుబంతములయొక్క, తిఙ్=తిఙంతములయొక్క, క్త్వా=క్త్వాంతముల యొక్క, తుమునామ్=తుమున్నంతములయొక్క, పదాని=పదములు,న=లేవు. అనఁగా ప్రాతఃపురా యిదానీం యదా తదా ఏవమ్ కిమ్ తూష్ణీమ్ ఇత్యాద్య వ్యయములును; రామః కృష్ణః హరిః ఇత్యాది సుబంతములును; భవతి యాతి కరోతి ఇత్యాది తిఙంతములును; గత్వా కృత్వా ఇత్యాది క్త్వాంత ములును; గన్తుం యాతుం ఇత్యాది తుమున్నంతములు నీయాంధ్రమందుఁ బ్రయోగింపఁదగవని తాత్పర్యము. ఇచట నవ్యయగ్రహణము చేతనే క్త్వాంత తుమున్నంతములకు నిషేధము గలుగఁగా మఱల నిషేధించుట యేలయనిన

నవ్యయనిషేధమున కనిశ్యోవ్జ్ఞాపనార్థము. కావుననే పదాద్యవ్యయములు సత్కృవిప్రయోగరూఢములయి కానంబడుచున్నవి.

సూ. అనుకృతేఽస్తి వాక్యంతు. ౪౩

టీ. అనుకృతేతు = అనుకరణమందైన, వాక్యం = వాక్యము, అస్తి= కలదు. అనఁగా ననిత్యాది కృత్యాద్యనుకరణమందు సంస్కృతాదివాక్యము లీభాషయందుఁ బ్రయోగార్హము లగునని తా. వాక్యమనఁగా సుప్తిఙంత సముదాయము. తా. "మాసస్తే సతతం నమో యనుచు నంబ త్వాం భజే యంచు వం, దే తే పాదసరోజమంచుఁ బురస్థిత్వా మమ త్రాహి యం, చాశంకం కుశలాసి హార్దు మనుచుక్ హార్దంబుతోఁ బల్కుచుక్, ఖ్యాతి శ్రీపురుషార్థము ల్వడసెదంగా నేను గత్యాయనీ" ఇత్యాదు లూహ్యంబులు.

సూ. తిఙ్మధ్య శేషషష్ఠీసుస్కర్మప్రవచనీయజవిభక్తీః, కిఞ్చి త్ప్రశంసనాద్భుత సన్తాప యదా తదా కిమేవాంశ్చ, క్త్వా కిల తూష్ణీ మాద్యానభిదధతి కలాద్రుతో నయే షాం స్యాత్. ౪౪

టీ. తిఙ్మధ్య=మధ్యమపురుషరమాంతక్రియలు, శేషషష్ఠీ=యొక్కషష్ఠి, సుస్=ప్రథమావిభక్తి, కర్మప్రవచనీయవిభక్తీః=కూర్చివిభక్తి, కిఞ్చిత్=కించి దర్థకములు, ప్రశంసన=ప్రశంసనార్థకములు, అద్భుత=ఆశ్చర్యార్థకములును, సన్తాప=సంతాపార్థకములును, యదా=యదార్థకము, తదా=తదార్థకము, కిమ్= కిమర్థకము. ఏవాంశ్చ=ఏవార్థకములు, క్త్వా=క్త్వార్థకములు, కిల=కిలార్థకములు, తూష్ణీమ్=తూష్ణీమర్థకములు, ఆద్యాన్=మొదలుగాఁగలవానిని, కలాః=కళల నుగా, అభిదధతి=చెప్పుచున్నారు. యేషామ్ = వేనికి, ద్రుతః=నకారము, నస్యాత్=కలుగదో, అనఁగాఁ బోషించితివి, పోషించితిరి. ఇత్యాదిమధ్యమ పురుషక్రియలును; పోషించుచున్నారు, పోషించిరి ఇత్యాది రేఫాంతక్రియ లును; పోషించుచున్నాము, పోషించితిమి ఇత్యాది మాంతక్రియలును; యొక్క

షష్ఠియు, రాముఁడు,రాములు ఇత్యాదిప్రథమావిభక్తియు; కూర్చివిభక్తియు; ఇంచుక, కొంచెము ఇత్యాది కించిదర్థకములును; బళి, బాపురె, మజ్జా ఇత్యాది ప్రశంసనార్థకములును;అవుర, ఆహా, ఇత్యాద్యాశ్చర్యార్థకములును;కటకట, అక్కటా ఇత్యాది సంతాపార్థకములును;ఎప్పుడనుయదార్థకమును; అప్పుడను తదార్థకమును; ఏమి యను కిమర్థకమును; ఎ, ఏ, అ అను నేవార్థకములును; నుతించి,నుతింపక ఇత్యాదిక్త్వార్థకములును;ఊరక, మిన్నక యనుతూష్ణీమర్థకములును; ఆదిశబ్దముచే కయి, పట్టి యనువిభక్తులును; వచ్చుచున్నాఁడు, వచ్చుచున్నవి, రాఁగలఁడు, రాఁగలరు, రాఁగలవు, రాదు, రావు మొదలగునవియు; మఱే, ఏల మొదలగునక్కడి ప్రయోగరూఢము లైనవియును గళలని తాత్పర్యము. ఈశబ్దముల కంతమందు నకారము గలుగదు.

**సూ. అన్యే ద్రుతప్రకృతయో యే స్యు స్త్వనుజీవితద్రుతా నిత్యమ్. ౨౫**

టీ. అన్యే=ఇతరములు, ద్రుతప్రకృతయః = ద్రుతప్రకృతికములు, యే హి=ఏవి, నిత్యమ్=నిత్యముగా, అనుజీవితద్రుతాః-అనుజీవిత=అనుసరింపఁబడిన, ద్రుతాః=నకారముగలవి, స్యుః=అగునో, అనఁగా నకార మంతమందుఁ గలపదంబులు ద్రుతప్రకృతికము లనుసంజ్ఞగలవి యని తా.

**సూ తజ్జా సమాచ దేశ్యా గ్రామ్యా చేయం చతుర్విధా భవతి, ప్రకృతిద్వయజా తజ్జా తుల్యాతు సమా ప్రవాహినీ దేశ్యా. ౨౬**

టీ. ఇయం=ఈభాష, తజ్జా=తద్భవము, సమాచ = తత్సమమును, దేశ్యా=దేశ్యము, గ్రామ్యాచ=గ్రామ్యము నని, చతుర్విధా=నాలుగువిధములు గలదిగా, భవతి=అగుచున్నది. ప్రకృతిద్వయజా-ప్రకృతిద్వయ = సంస్కృతప్రాకృతభాషాద్వయమువలన, జా=పుట్టినది. తజ్జా=తద్భవము, తుల్యాతు = సంస్కృతప్రాకృతభాషాతుల్యమైనది. సమా=తత్సమము, ప్రవాహినీ=లోకవ్యవ

హారసిద్ధమైనది. దేశ్యా = దేశ్యము, అనఁగా నీయాంధ్రభాష తద్భవము తత్సమము దేశ్యము గ్రామ్యము నని చతుర్విధము. సంస్కృతప్రాకృతములవలనఁ బుట్టినది తద్భవము. సంస్కృతప్రాకృతభాషాతుల్యము తత్సమము. లోకవ్యవహారసిద్ధము దేశ్యము. లోకవ్యవహారసిద్ధమై శాస్త్రవిరుద్ధమైనది గ్రామ్యమని తా. తద్భవమనఁగా వర్ణలోపాగమాదేశవ్యత్యయాత్మకవికారములను యథాసంభవముగాఁ బొంది వ్యవహరింపఁబడునది. అది సంస్కృతభవము ప్రాకృతభవమని ద్వివిధము. చందురుఁడు, సంద్రము, గోడ ఇత్యాదులు సంస్కృతభవములు. పసడము, కంచు, సిరి ఇత్యాదులు ప్రాకృతభవములు. తత్సమ మనఁగా నాంధ్రవిభక్తికృతవికారమైనది. అది సంస్కృతసమము ప్రాకృతసమమని ద్వివిధము. రాముఁడు, శంభువు, నది, వనిత ఇత్యాదులు సంస్కృతసమములు. సిరి, రాణి, వంక ఇత్యాదులు ప్రాకృతసమములు. ఆంధ్రదేశ్యమని యన్యదేశ్యమని దేశ్యము ద్వివిధము. పాలు, పెరుగు, తల్లి, తండ్రి ఇత్యాదు లాంధ్రదేశ్యములు. ఆంధ్రవర్ణయుక్తమనాంధ్రవర్ణయుక్తమని యన్యదేశ్యము ద్వివిధము. తావి, మోవి, మేను, కౌను ఇత్యాదు లాంధ్రవర్ణయుక్తములు. రవిక, తేప, తావు, ఢాక ఇత్యాదు లనాంధ్రవర్ణయుక్తములు. గ్రామ్యము.—అనింద్యము, నింద్యము నని ద్వివిధము. వస్తాఁడు, తెస్తాఁడు, పోతాఁడు ఇత్యాదులు నింద్యగ్రామ్యములు. కలకంఠుఁడు. పాలిగొడ్డము, జీవగఱ్ఱ, కపిలకన్నులు, కపిలగడ్డము ఇత్యాదు లనింద్యగ్రామ్యములు.

సూ. విరళాః వేచోపాదికశబ్దాః ప్రవ్యాహారస్తు శబ్దజ్ఞాః,
ఇహ తు ప్రవ్యాహార్యం సజ్జేతిత సుప్రసిద్ధమేవ
పదమ్. ౪౭

ఇతి శ్రీసకలభాషావాగనుశాసన నన్నయభట్టవిరచితాన్ధ్రశబ్ద
చిన్తామణౌ ప్రథమ స్సంజ్ఞాపరిచ్ఛేదః.

టీ. శబ్దజ్ఞాః=వ్యాకరణజ్ఞులు, విరళాన్=విరళములయిన, వేచోషాదిక
శబ్దాన్=వేచోషాదికశబ్దములను, ప్రవ్యాహరన్తు=ప్రయోగింతురుగాక. ఇహ
తు=ఈయాంధ్రమందు, సత్కృతికసుప్రసిద్ధమ్-సత్కృతిక=కవిసంకేతితమయి,
సుప్రసిద్ధం=మిక్కిలిప్రసిద్ధమైన, పదమేవ=పదమే, ప్రవ్యాహార్యం=ప్రయో
గింపఁబడినది. అనఁగా వేదములయం దన్నిశబ్దంబులను బ్రయోగంబు గలు
గుటవలన నాద్యవ్యాకరణాభిజ్ఞులు ప్రయోగసాధుంబులుగాని వేచ, ఊష
ఇత్యాదిశబ్దంబులఁ బ్రయోగింతురు. ఈయాంధ్రభాషయందన్ననో కవిసమ
యసిద్ధమై మిక్కిలి ప్రసిద్ధమైనపదమే ప్రయోగింపఁబడినదిగాని యప్రసిద్ధ
మైనపదము ప్రయోగార్హంబు గాదని తాత్పర్యము.

గద్య. ఇది శ్రీసకలభాషావాగనుశాసన నన్నయభట్టారక ప్రణీతంబైనయాంధ్ర
శబ్దచింతామణియందు మొదటిదగు సంజ్ఞాపరిచ్ఛేదము.

# సన్ధిపరిచ్ఛేదము.

సూ. సన్ధిర్నాచోఽచ్యనుతః. ౧

టీ. అనుతః=ఉకారవ్యతిరిక్తమయిన, అచః=అచ్చునకు, అచి=అచ్చు పరమగుచుండఁగా, సన్ధిః=సంధి, న=లేదు. అనఁగా నుకారవ్యతిరిక్తంబయిన యజంతమున కచ్చుపరంబగునపుడు సంధిలేదు. ఉకారంబునకు సంధివచ్చు నని తాత్పర్యము. శ్లో. "ఆద్యన్తవర్ణయోరైక్యం సన్ధి రిత్యుచ్యతే బుధైః, పూర్వస్య పరరూపత్వ మత్రైవ నియతం భవేత్" అనుటవలన, సంధియనఁగా నిచ్చటఁ బరరూపము. ఉదాహరణము.—నపలాయిది, హరియతఁడు, శ్రీయిచ్చె, కూయిడె, వన్నెయొల్లె, రేయెండ, మైయొఱపు, ఒకొ్కయెడ, రోయీవి, గ్లౌయుదయించె, సంధి వచ్చుట కుదాహరణము.—రాముఁ డతఁడు, సోముఁడితఁడు, అందమగు మోము. ద్రుతప్రకృతికంబునకు సంధి రాదు. ఉ.—నావుడు సిట్లు, అనవుడు నాతఁడు ఇత్యాదులు. శ్లో. "న స్యా ద్వాక్యవిరామే తు సంధ్యభావోఽపి దోషకృత్" అనుటవలన వాక్యవిరామ మందు సంధిలేకున్నను దోషంబులేదు. ఉ.—"పడగనున్న హనుమ భయ విహ్వలుఁడు గాఁడు, అరదమునకు సూతుఁ డచ్యుతుండు" ఇత్యాదులు.

సూ. వాఽతః. ౨

టీ. అతః=అకారమునకు, అచి = అచ్చుపరమగుచుండఁగా, సన్ధిః= సంధి, వా=వికల్పముగా, స్యాత్=అగును. అనఁగా నకారాంతశబ్దమున కచ్చు పరమగునపుడు సంధివికల్పముగా నగునని తాత్పర్యము. ఉ.—మేనత్త, మే నయత్త ఇత్యాదులు. ఇందుఁ బూర్వసూత్రమునుండి అచి, సంధిః అను పద ద్వయ మనువర్తించుచున్నది. కా. "ఏవార్థకస్య సంబోధనస్య చాత్రో నస ర్వత్ర, స్త్రీవాచకసమనామ్నోః కవిత్రయకృతౌ న దృశ్యతే సన్ధిః" అనుట

వలన స్త్రీవాచకములకుఁ దత్సమములకు సంబోధనములకు నవధారణార్థమునకు సంధిగలుగదు. ఉ.—నెలకి యనికుంతల, హంసయేది, చెలువుఁడ యిట రమ్ము, రాముఁడ యిరిభీముఁడు ఇత్యాదు లుదాహార్యంబులు. "కుత్రచిత్సంస్కృతీయోఽపి ప్రాప్తోఽప్యత్ర చ్యుతో భవేత్" అనుటవలన నొకానొక చోటఁ దత్సమశబ్దాంబులకును సంధియగు. ఉ.—గంగనుకాసె, శ్రీరంగభర్తంచు ఇత్యాదులు. శ్లో. "భవస్తికేచిచ్ఛబ్దాస్తు సాన్ద్రత్వేనైవ సాధవః" అనుట వలన పంటలక్క, చింతాకు. పొన్నాకు ఇత్యాదులందు సంధినిత్యము.

సూ. అనాదిషు విభక్తిషూతో వా. 3

టీ. అనాదిషు=ప్రథమేతరములైన, విభక్తిషు=విభక్తులయందు, ఉతః=ఉకారమునకు, అచి=అచ్చుపరమగుచుండఁగా, సన్ధిః=సంధి, వా=వికల్పముగా, స్యాత్=అగును. అనఁగా ప్రథమావిభక్తికంటె నన్యంబులగువిభక్తులయందున్న యుకారమునకు సంధివైకల్పికముగా నగునని తాత్పర్యము. ఉ.—నన్నేలె, నన్ను నేలె, నాకొఱకిచ్చె, నాకొఱకునిచ్చె, నాకనురక్తుఁడు, నాకుననురక్తుఁడు, నాయందనురక్తి, నాయందుననురక్తి ఇత్యాదు లుదాహార్యంబులు. ద్విత్వలోపంబునందు సంధిలేదు. ఉ.—నను నేలె, మము నేలె ఇత్యాదులు.

సూ. నిత్యమనుత్తమపురుషక్రియాస్వితః. ౪

టీ. అనుత్తమపురుషక్రియాసు=ఉత్తమపురుషవ్యతిరిక్తక్రియాపదములయందు, ఇతః=ఇకారమునకు, అచి=అచ్చుపరమగుచుండఁగా, సన్ధిః=సంధి నిత్యం=నిత్యముగా, స్యాత్=అగును. అనఁగా మధ్యమపురుషంబునం దికారమునకు సంధినిత్యముగా వచ్చునని తాత్పర్యము. ఉ—సేవించితివచ్యుతుని, సేవించితిరచ్యుతుని. ప్రథమోత్తమపురుషంబులు కిమాదిలోఁ జేరినవి గావున వానికి సంధి వైకల్పికం బని యెఱుంగునది. ఉ.—వచ్చిరమరులు, వచ్చిరియమరులు, వచ్చితిమిప్పుడు, వచ్చితిమియిప్పుడు. ద్రుతాంతంబులైన టి, డి వర్ణకాంతంబులకురాదు. ఉ.—వింటినప్పుడు, తింటినన్నము, పోషించెడినచ్యుతుఁడు

ఇత్యాదులు. శ్లో. "ప్రథమేచోత్తమేచైవ క్రియేతో వా భవేచ్ఛ్రుతిః,నిత్య మన్యస్యవికృతౌ క్త్వార్థేతోన భవేత్సదా" అనుటవలనఁ బ్రథమపురుషమున కును సంధి వైకల్పికమనియే చెప్పఁబడెను.

సూ పరిమితౌ సమస్తానాం. ౫

టీ. పరిమితౌ=పరిమాణార్థకమైన యేఁడువర్ణకము పరమగుచుండఁగా, సమస్తానామ్=అన్నియచ్చులకు, సన్ధిః=సంధి, నిత్యమ్=నిత్యముగా, స్యాత్= అగును. అనఁగాఁ బరిమాణార్థకమైన యేఁడువర్ణకము పరమగునపుడుసమస్త ప్రాణములకు సంధి నిత్యముగానగునని తాత్పర్యము. ఉ.—బారెఁడు, మూరెఁ డు, పుట్టెఁడు, వీసెఁడు ఇత్యాదులు. కా. "ప్రసృత్యాదేర్లివర్ణస్య లోపశ్చ పరిదృశ్యతే" అనుటవలన, ఈయేఁడువర్ణకము పరమగునపుడు దోసిలి, పిడి కిలి ఇత్యాదిశబ్దములయందున్న లివర్ణమునకు లోపము నిత్యముగానగు ఉ.— దోసెఁడు, పిడికెఁడు ఇత్యాదులు.

సూ. న స్యాత్తద్ధర్మోతః. ౬

టీ. తద్ధర్మోతః-తద్ధర్మ=తద్ధర్మార్థకవిశేషణముయొక్క, ఉతః=ఉకార మునకు, అచి=అచ్చుపరమగుచుండఁగా, నః=నకారము, స్యాత్=అగును. అనఁగాఁ దద్ధర్మార్థకక్రియాజన్యవిశేషణమున కచ్చుపరమగునపుడు నకారం బంతాగమంబుగా వచ్చునని తాత్పర్యము. ఉ.—వచ్చునచ్యుతుఁడు, వచ్చెఁడునచ్యుతుఁ డిత్యాదులు.

సూ. చో ర్వా స్యా ద్వర్తమానవిహితస్య. ౭

టీ. వర్తమానవిహితస్య=వర్తమానార్థమందు విధింపఁబడిన, చోః= చువర్ణముయొక్క, ఉతః=ఉకారమునకు, అచి = అచ్చుపరమగు చుండఁగా, సన్ధిః=సంధి, వా=వికల్పముగా, స్యాత్=అగును.అనఁగా వర్తమానార్థకమందు విధించఁబడిన చువర్ణకముయొక్కయుకారమున కచ్చుపరమగునపుడు సంధి

వికల్పముగా నగునని తాత్పర్యము. ఉ.—వచ్చుచుండె, వచ్చుచునుండె నిత్యాదులు.

సూ. తద్వ త్తదాదిజస్య. ౮

టీ. తదాదిజస్య=తదాదులందున. ఇతః=ఇకారమునకు, అచి=అచ్చు పరమగుచుండఁగా, సన్ధిః=సంధి, తద్వత్=దానివలె, స్యాత్=అగును. అనఁగా అది, అవి, ఇది, ఇవి, ఏది, ఎవి, ఏది, ఏవి అనుసీశబ్దముల యికారమున కచ్చు పరమగునపుడు సంధి వికల్పముగా నగునని తాత్పర్యము. ఉ.—అదేమి, అది యేమి, అవెల్ల, అవియెల్ల ఇత్యాదులు. ఈసూత్రమునందు, ఇతః-అనుపదము ఉత్తరసూత్రమునుండి యపకర్షింపఁబడినది.

సూ. ప్రాయస్తు స్యా త్కిమాదికస్యేతః. ౯

టీ. కిమాదికస్య=కిమాదికముయొక్క, ఇతః=ఇకారమునకు, అచి=అచ్చు పరమగుచుండఁగా, సన్ధిః=సంధి, ప్రాయస్తు=తఱుచుగానే, స్యాత్ = అగును. అనఁగా ఏమి మొదలగుశబ్దములయొక్క యికారమునకు సంధి వికల్పముగా నగు నని తాత్పర్యము. ఉ.—ఏమయ్య, ఏమియయ్య, మఱేమి, మఱి యేమి, హరికిచ్చె, హరికినిచ్చె నిత్యాదులు. కిమాదికం బాకృతిగణము.

సూ. అపిశబ్దార్థస్యేతః. ౧౦

టీ. అపిశబ్దార్థస్య=అపిశబ్దార్థకమయిన యేనిశబ్దముయొక్క, ఇతః= ఇకారమునకు, లుక్=లోపము, వా=వికల్పముగా, స్యాత్=అగును. అనఁగా నేనిశబ్దముయొక్క ఇకారమునకు లోపము వికల్పముగానగునని తాత్పర్యము. ఉ.—ఎందేనిడెందము, ఎందేన్ డెందము, ఎందేడెందము, అయ్యయేని, యమ్మయేని, అయ్యయే నమ్మయేని ఇత్యాదులు. ఇచట నుత్తరసూత్రమునుండి లుక్-వా అని పదద్వయ మపకర్షింపఁబడుచున్నది.

సూ. చౌరే రుపధాత్మనశ్చ లుగ్వా స్యాత్. ౧౧

టీ. చౌ=చివర్ణముపరమగుచుండఁగా, ఉపధాత్వనః=ఉపధాత్మకమైన, రేః=రివర్ణముయొక్క, ఇతః=ఇకారమునకు, లుక్=లోపము, వా=వికల్పముగా, స్యాత్=అగును. అనఁగాఁ జివర్ణమునకుఁ బూర్వమందున్న రివర్ణముయొక్క యికారమునకు లోపము వైకల్పికముగా నగునని తాత్పర్యము. ఉ.—అమరిచి, అమర్చి, చేరిచి, చేర్చి ఇత్యాదులు. ఉపధ యనఁగాఁ గడపటియక్షరమునకు ముందున్న యక్షరము. ఇచట నుపధాగ్రహణంబువలన నలవరించి, వారిచిలుక ఇత్యాదులయం దీవిధి ప్రవర్తింపదు. ఇచట ఇతః అనుపదము పూర్వసూత్రమునుండి అనువర్తించుచున్నది.

సూ. శత్రర్థే తూత శ్చౌ నోః. ౧౨

టీ. శత్రర్థే=శత్రర్థకమయిన, చౌ=చువర్ణకము పరమగుచుండఁగా, నోః=నువర్ణముయొక్క, ఉతః=ఉకారమునకు, లుక్=లోపము, వా=వికల్పముగా, స్యాత్=అగును. అనఁగా శత్రర్థకచువర్ణకము పరమగునపుడు నువర్ణముయొక్క యుకారమునకు లోపము వైకల్పికముగా నగునని తా. ఉ.—వినుచు, విన్చు, అనుచు, అన్చు ఇత్యాదులు. ఉత్తరసూత్రమునందలి యపిశబ్దమువలన చనుచు, ఎన్నుచు, పూనుచు నిత్యాదులయం దీకార్యము గలుగదు. ఇచటను మఱికొన్నిసూత్రములందును పూర్వసూత్రమునుండి, లుక్ వా అను పదము లనువర్తించుచున్నవి.

సూ. తస్య స్యాచ్చ పూర్ణబిన్దురపి. ౧౩

టీ. తస్య = ఆనకారమునకు, పూర్ణబిన్దురపి = నిండుసున్నయును, స్యాత్=అగును. అనఁగా నానకారమునకు నిండుసున్న వైకల్పికముగా నగునని తాత్పర్యము. ఉ.—వించు, అంచు ఇత్యాదులు.

సూ. శబ్దా త్తచ్ఛబ్దాతః. ౧౪

టీ. శబ్దాత్=శబ్దముకంటెఁ బరమయిన, తచ్ఛబ్దాతః-తచ్ఛబ్ద=అది అవి

యనుశబ్దములయొక్క, అతః=అకారమునకు, లుక్=లోపము, వా=వికల్పముగా, స్యాత్=అగును. అనఁగా వృత్తియందు శబ్దంబు మీఁది యది యవి శబ్దంబులయకారమునకు లోపము వికల్పముగా నగునని తాత్పర్యము. గొప్పది, గొప్పయది, గొప్పవి, గొప్పయవి, నీది, నీయది, నీవి, నీయవి, నాది, నాయది, నావి, నాయవి ఇత్యాదులు. కాఁపువి ఇట లోపంబు నిత్యంబు. తద్ధర్మవిశేషణోకారంబుమీఁద నీలోపంబుగలుగదు. ఉ.—చేయునది ఇత్యాదులు.

సూ. పోశ్చ తదాద్యర్థవాచకేషూతః. ౧౫

టీ. తదాద్యర్థవాచకేషు = అపు డిపు డెపు డను శబ్దములయందు, పోః=పువర్ణముయొక్క, ఉతః=ఉకారమునకు, లుక్=లోపము, వా=వికల్పముగా, స్యాత్=అగును. అనఁగా అపు డిపు డెపు డనుశబ్దముల పువర్ణముయొక్క యుకారమునకు లోపము వికల్పముగా నగునని తాత్పర్యము. ఉ.—అప్డు, అపుడు ఇత్యాదులు.

సూ. ప్రథమావైభక్తికమోర్బిన్దుశ్చ మహాన్పల్క్రియార్థేషు.

టీ. పల్క్రియార్థేషు = పడ్వాదులు పరములగునపుడు, ప్రథమావైభక్తికమోః=ప్రథమావిభక్తి మువర్ణకమునకు, మహాన్=పూర్ణమైన, బిన్దుశ్చ=సున్నయును, స్యాల్=అగును. అనఁగాఁ బడ్వాదులు పరంబులగునపుడు ప్రథమావిభక్తి మువర్ణకమునకు నిండుసున్నయుఁ జకారముపలస లోపంబును వికల్పముగా నగునని తాత్పర్యము. ఉ.—భయంపడు, భయపడు ఇత్యాదులు. పడ్వాదు లనఁగా పడు, పట్టు, పాటు అనునవి.

సూ. షష్ఠ్యా ఉతోఽచి ను మ్సే చ. ౧౭

టీ. షష్ఠ్యాః=షష్ఠియొక్క, సే=సమాసమందు, ఉతః=ఉకారాంతపదమునకు, అచి=అచ్చుపరమగుచుండఁగా, నుమ్=నుమాగమము, స్యాత్=అగును.

అనఁగా షష్ఠీసమాసమం దుకారాంతపదమున కచ్చుపరమగునపుడు నుమాగమంబు వచ్చునని తాత్పర్యము. ఉ.—రామునాజ్ఞ, పానునెమ్ములు, గురువునానతి ఇత్యాదులు. చకారంబువలన ఋకారాంతపదంబునకును నుమాగమంబువచ్చును. పితాతృనాజ్ఞ ఇత్యాదులు.

సూ. ఆద్య స్యామ్రేడితే_న్త్యలోపశ్చ. ౧౮

టీ. ఆమ్రేడితే=ద్విరుక్తమందు, ఆద్యస్య=మొదటిపదమునకు, అచి=అచ్చుపరమగుచుండఁగా, అన్త్యలోపశ్చ = అంత్యలోపమును, స్యాత్ = అగును. అనఁగా నామ్రేడితమందు మొదటిపదమున కచ్చు పరమగునపు డంత్యవర్ణము లోపించునని తాత్పర్యము. ఉ.—ఓహోహో, ఔరౌర ఇత్యాదులు. ఆమ్రేడిత మనఁగా రెండుమారు లుచ్చరింపఁబడుమాట.

సూ. అహమాదీనాం ద్విత్వమ్. ౧౯

టీ. అహమాదీనామ్=అహమాదిశబ్దములకు, ద్విత్వమ్=ద్విత్వము,వా=వికల్పముగా, స్యాత్ = అగును. అనఁగా నిసుకరణంబు పరంబగునపు డహమాదిశబ్దముల మకారమునకు ద్విత్వము వికల్పముగా నగునని తాత్పర్యము. ఉ.—దాసోహమ్మనియె, దాసోహమనియె ఇత్యాదులు. మకారేతర హల్లులకు ద్విత్వము నిత్యముగానగు. ఉ.—జగత్తనియె, దిక్కనియె ఇత్యాదులు.

సూ. లోపో నమఆదికే విసర్గస్య. ౨౦

టీ. నమఆదికే=నమశ్శబ్దము మొదలయినదానియందు, విసర్గస్య=విసర్గమునకు, లోపః=లోపము, స్యాత్=అగును. అనఁగా నమః ప్రభృతిశబ్దముల కనుకరణంబు పరంబగునపుడు విసర్గంబు లోపించుననుట. ఉ.—రామాయనమయనియె, శ్వ మేవగతియనియె ఇద్యాదులు. కా. "నమశ్శబ్దవిసర్గస్య లోపమోత్వమ పీష్యతే" అనుటవలన నమశ్శబ్దంబుతుది యకారమునకు నోత్వంబునగు. రామాయ నమో యనియె ఇద్యాదులు. ఉదంతనామంబు

నకు వృకారాగమంబగు. ఉ.— పాపీచిరాయుః సియె. అనుకరణంబనఁగా ఇత్యర్థకంబగు అనిశబ్దముతోఁ జేర్చి శబ్దస్వరూపము నుచ్చరించుట.

సూ. పరుషా ద్రుతప్రకృతికా త్సరళా స్స్యు స్తద్ద్రితం చ బిన్దు స్స్యాత్. ౨౧

టీ. ద్రుతప్రకృతికాత్ = ద్రుతప్రకృతికముకంటెఁ బరంబులైన, పరుషాః=కచటతపలు, సరళాః=గజడదబలుగా, స్యుః=అగును. తద్ద్రితం= దానినకారము, బిన్దుశ్చ=సున్నయును, స్యాత్=అగును. అనఁగా ద్రుతప్రకృతికముమీఁది కచటతపలు గజడదబ లగును. ఆ ద్రుతప్రకృతికము యొక్క నకారము సున్నయునగు. చకారమువలన స్వత్వము నగుననుట. స్వత్వమనఁగా ని, ను వర్ణములు. వక్ష్యమాణసూత్రమువలన బిందుస్వత్వములు వైకల్పికములు గావున నాలుగురూపంబులు. ఉ.— వచ్చెం గమలాక్షుఁడు, వచ్చెను గమలాక్షుఁడు, వచ్చెక్ గమలాక్షుఁడు, వచ్చె న్గమలాక్షుఁడు ఇత్యాద్యు లూహ్యంబులు. కా. "ఇ ఈ ఐభ్యః పరం స్వత్వం ని స్స్యా దన్యత్ర ను ర్భవేత్" అనుటవలన ఇ ఈ ఐ అనునచ్చులకంటెఁ బరముగ స్వత్వము నివర్ణముగను, పెరయచ్చులమీఁద స్వత్వము నువర్ణంబుగను వచ్చుననుట.

సూ. అవికారగతే తస్మిన్నపి సరళా ఏవ సన్తి తే పరతః. ౨౨

టీ. తస్మిన్=ఆనకారము, అవికారగతేఽపి=బిందుస్వత్వరూపవికారమును బొందనిదయినను, పరతః=పరమందున్న, తే=ఆకచటతపలు, సరళా ఏవ=గజడదబలే, సన్తి=అగుచున్నవి. అనఁగా ద్రుతము బిందుస్వత్వరూపములను బొందనిదైనను నా ద్రుతముమీఁది కచటతపలు గజడదబలే యగుననుట స్వత్వబిందువులు వైకల్పికములు, పరుషములకు సరళాదేశము నిత్యమని యెఱుంగునది.

సూ. గసడదవా స్స్యుః ప్రథమామ్రేడితా దాత్త్వాస్మదో ర్ద్విస్త్వై వై తే. ౨౩

టీ. ఆత్మాస్మదోర్ద్వినైవ = తాను నేను శబ్దములకు మాత్రము దక్క, ప్రథమామాత్రాత్=ప్రథమామాత్రముకంటెఁ బరములయిన, ఏతే=ఈకచట తపలు, గసడదవాః=గసడదవలు, స్యుః=అగును. అనఁగాఁ బ్రథమమీఁది కచటతపలకు గసడదవ లాదేశములగు. తాను నేను శబ్దములమీఁదివానికిఁ గలుగవు. అవి ద్రుతప్రకృతికములు గావున వానిమీఁదివి గజడదబ లగునను ట. ఉ.—రాముఁడు గరుణాభిరాముఁడు, హరి సనుదెంచె, గోపాలుఁడు డక్కులాఁడు, రాముఁడు దారకనాముఁడు. హరి వోషించె, తాఁ జదివె, నేఁ బలికితి ఇత్యాదులు. ఇచట మాత్రశబ్దము కృత్స్నార్థకము. అపు డపు డెపుడు, వచ్చుచున్నాఁడు ఇత్యాదులు ప్రథమాసమములే. కా. "పరుషా వా స్వరూపేణ ప్రథమాంతోపరిస్థితాః, కాకా సంబోధనే చాపి హ్యవ్యయే కర్మధారయే, అచేతనార్థకే శబ్దే ఇతి శృఙ్గారభూషణః" అనుటవలన, ఈగ సడదవలు కాక్వర్థమునందును, సంబోధనమునందును, అవ్యయమునందును, అచేతనార్థకశబ్దమందును, కర్మధారయ సమాసమందును వైకల్పికములని శృంగారభూషణునిమతము.

సూ. న వికృతిశబ్దా త్పరత స్సాంస్కృతికానాం భవన్తి గసడదవాః. ౨౮

టీ. వికృతిశబ్దాత్=తెనుఁగుశబ్దములకంటె, పరతః=పరములైన, సాంస్కృతికానాం=సంస్కృతశబ్దములకు, గసడదవాః=గసడదవలు, నభవన్తి=కలుగవు. అనఁగాఁ దత్సమవ్యతిరిక్తములైన తెనుఁగుశబ్దములమీఁది తత్సమశబ్దముల కచటతపలకు గసడదవలు రావనుట. ఉ.—అతఁడు కరుణించె, తండ్రి చంద్రధరుఁడు, ఇతఁడు టంకాయుధుఁడు, వాఁడు తామరసాక్షుఁడు, వీఁడు పావనుఁడు ఇత్యాదులు.

సూ. లు గ్వా ద్రుతప్రకృతికా త్పరత స్సరళే స్థిరే చ నస్య స్యాత్. ౨౯

టీ. ద్రుతప్రకృతికాత్ = ద్రుతప్రకృతికముకంటె, సరళే=సరళవర్ణము. స్థిరేచ=స్థిరవర్ణమును, పరశః=పరములగునపుడు, నస్య=నకారమునకు, లుక్=లోపము, వా=వికల్పముగా, స్యాత్=అగును. అనఁగా ద్రుతప్రకృతికమునకు సరళవర్ణముగాని స్థిరవర్ణముగాని పర మగునపుడు నకారమునకు లోపము వికల్పముగా నగుననుట. ఉ.—వచ్చె గదాధరుఁడు, మెచ్చె వనజోదరుఁడు ఇత్యాదులు.

సూ. అలుకి చ సంశ్లేష స్స్యాత్. ౨౬

టీ. అలుకి=లోపాభావమందు, సంశ్లేషశ్చ=సంశ్లేషమును, స్యాత్ = అగును. అనఁగా లోపాభావమందు సంశ్లేషమును, చకారమువలన స్వత్వము నగుననుట. సంశ్లేషమనఁగా మీఁది హల్లులతోడికూడిక. ఉ.—వచ్చె న్గదాధరుఁడు, వచ్చెను గదాధరుఁ డిత్యాదులు.

సూ. బిన్దుం ప్రవదన్తి తం క్వచి త్కేచిత్. ౨౭

టీ. కేచిత్=కొందఱు, క్వచిత్ = ఒకానొకచోట, తం=ఆనకారమును, బిన్దుం=అనుస్వారమునుగా, ప్రవదన్తి=చెప్పుచున్నారు. అనఁగాఁ గొందఱొకానొకచోట నాద్రుతము పూర్ణబిందువు నగునని చెప్పుదురనుట. ఉ.—వచ్చెం గదాధరుఁ డిత్యాదికము. క్వచిత్తనుటవలన దీనికిఁ బ్రయోగవైరళ్యంబు సూచింపఁబడియె.

సూ. సర్వ త్రాజ్వ త్కార్యం జ్ఞేయం యస్య ద్రుతప్రకృతికేభ్యః. ౨౮

టీ. ద్రుతప్రకృతికేభ్యః=ద్రుతప్రకృతికములకంటెఁ బరమైన, యస్య=యకారమునకు, సర్వత్ర=అంతట, అజ్వత్=అచ్చునకువలె, కార్యం =కార్యము, జ్ఞేయం=ఎఱుఁగఁదగినది. అనఁగా సూత్రకారులమతమందుఁ బదాదిని యకారంబు గలదు గావున నది ద్రుతప్రకృతికంబుకంటెఁ బర

మయ్యేనేని దానికి నచ్చునకువలెఁ గార్యంబగుననుట. హలంశము లోపింపక యాకార్యంబు సిద్ధింపదు గావున యకారమాత్రంబునకు లోపంబు యకారము స్థిరవర్ణము గావున నలోపమును సంశ్లేషమును బ్రాప్తింపఁగా దీనిచేత వారింపఁబడుచున్నది. సర్వత్ర అనుటవలన రానితావులయందు నట్లయగు. ఉ.—పచ్చె నెదుట, వారల నెల్ల, వాఁడెపఁడు, అతఁ డెదురువడియె ఇత్యాదు లూహ్యంబులు.

సూ. లుక్సంశ్లేషౌ నాచి. ౨౯

టీ. అచి=అచ్చుపరమగుచుండఁగా, లుక్సంశ్లేషౌ=లోపసంశ్లేషములు, న=లేవు. అనఁగా నచ్చుపరంబగునపుడు ద్రుతంబునకు లోపసంశ్లేషంబులు గలుగవనుట. ఉ.—సేవింతు నచ్యుతు, రాము నభిరాముఁడలఁచెద, చేయ నున్నాఁడు, అనవుడు నిట్లు, నావుడు నాతఁడు ఇత్యాదులు. కొందఱచ్చు పరంబగునపుడు ద్రుతంబునకు ద్విత్వరూపం బగుసంశ్లేషంబు గలుగునని సేవింతున్నచ్యుతు నని యుదాహరింతురు. అది దుస్సంధియనఁబడునుగాన గ్రాహ్యంబు గాదు.

సూ. ద్రుతస్య సర్వత్ర లుక్సమాసేషు. ౩౦

టీ. సమాసేషు=సమాసములయందు, సర్వత్ర=అంతట, ద్రుతస్య = నకారమునకు, లుక్=లోపము, స్యాత్=అగును. అనఁగా సమాసంబులం దెల్లయెడల ద్రుతంబునకు లోపంబు గలుగుననుట. ఉ.—అతనియాకృతి, సీతారాములప్రాపు, ఒప్పులకుప్ప ఇత్యాదులు.

సూ. నుమ్వోఽతః. ౩౧

టీ. ఉతః=ఉకారాంతపదమునకు, నుమ్=నుమాగమమును, స్యాత్= అగును. అనఁగాఁ బూర్వసూత్రమునుంచి సమాసేషు అనునది యనువర్తించు చున్నది గాన సమాసములయం దుకారాంతపదమునకుఁ బరుషసరళంబులు పరంబులగునపుడు నుమాగమంబు వచ్చుననుట. గండుంగోయిల, కఱకుం

దెక్కులు, మురువుం డెక్కులు, సొగసుందలిరులు, కులుకుంబలుకులు, తళుకుం గజ్జెలు, అలరుంజొంపములు, పొలుపుండాలు ఇత్యాదులు. కా. "పరుషే సరళే చైవ సమాసే ను ముతో భవేత్, ఆదృతస్సరళా ద్దందు పట్టి కూర్చి విభక్తిషు, తనేచ కుత్రచి దతో వికారాచ్చాపి కేచన" అనుటవలన, ఈను మాగమము అందు, పట్టి, కూర్చివిభక్తులు పరంబులగునపుడును, తనవర్ణకము పరంబగునపుడును ఒకానొకచోట స్థిరవర్ణంబు పరంబగునపుడును పుంప్వాదివికారంబుకంటెఁ బరంబుగను వచ్చును. ఉ.—వనమునందు, జ్ఞానముం బట్టి మోక్షము, జపముంగూర్చి వర్షము, చక్కందనము, సొగసుందనము, సరసంపుంబలుకు, సరసపున్మురువు ఇత్యాదులు.

సూ. పరుషాణాం గసడదవా స్స్యుగ పదా ద్ద్వన్ద్వే. ౦ 3౨

టీ. ద్వన్ద్వే=ద్వంద్వసమాసమందు, పదాత్ = పదముకంటెఁ బరములైన, పరుషాణాం=కచటతపలకు, గసడదవాః = గసడదవలు, స్యుః=అగును. అనఁగా ద్వంద్వసమాసమందుఁ బదంబుకంటెఁ బరంబులగు కచటతపలకు గసడదవలు వచ్చునని తాత్పర్యము. ఉ.—అరిగోరులు, కాలుసేతులు, టక్కుడెక్కులు, తల్లిదండ్రులు, ఊరువల్లెలు ఇత్యాదులు.

సూ. సామానాధికరణ్యేషూదన్తానాం టుగాగమోఽచిస్యాత్.

టీ. సమాసేషు = సమాసములయందు, ఉదన్తానామ్=ఉకారాంతములకు, అచి=అజాదులకు, సామానాధికరణ్యేషు=సమానాధికరణశబ్దములు పరములగునపుడు, టుక్=టుక్కనియెడి, ఆగమః=ఆగమము, స్యాత్=అగును. అనఁగా సమాసములయం దుకారాంతంబుల కజాదులగు సమానాధికరణపదంబులు పరంబులగునపుడు టుగాగమంబువచ్చునని తాత్పర్యము. సమానాధికరణంబు లనఁగా నభిన్నార్థకంబులు. ఉ.—చిగురుటాకు, కఱకుటమ్ము ఇత్యాదులు. ఆగమశాస్త్రం బనిత్యంబు గావునఁ జిగురాకనియుం గలదు.

సామానాధికరణ్యేషు అను బహువచనసారస్యముచేత అసమానాధికరణశబ్దంబులకును గలుగును. ఉ.—వేల్పుటావు ఇత్యాదికము.

సూ. దారార్థేఽత ఉదపి రః. 34

టీ. దారార్థే=దారార్థకమైనయాలుశబ్దము పరమగుచుండఁగా, అతః=అకారమునకు, ఉదపి=ఉకారమును, రః=రేఫాగమమును, స్యాత్=అగును. అనఁగాఁ గర్మధారయసమాసమం దాలుశబ్దము పరమగునపు డకారంబున కుకారంబును దానిమీఁద రేఫాగమంబును వచ్చు నని తా. ఉ.—ధీరురాలు, గుణవంతురాలు ఇత్యాదులు. ఇచ్చట నాలుశబ్దము స్త్రీమాత్రపరము. అపిశబ్దమువలన నుకారంబు దేశ్యంబునం దఱుచుగాఁ గలుగదని యాశయము. ఉ.—పేదరాలు, బాలింతరాలు ఇత్యాదులు. కొన్నియెడల ముందుండిన యుకారంబుమీఁద రేఫాగమముమాత్రము గానఁబడియెడు.ఉ.—గొడ్డురాలు, వియ్యపురాలు ఇత్యాదులు.

సూ. మోస్తు విభక్త్యేకవచనకే పుం పూ. 35

టీ. విభక్త్యేకవచనకే=విభక్త్యేకవచనమందు విధింపఁబడిన, మోస్తు=ముపర్ణకమునకు, పుంపూ=పుం పు అను నీయాదేశములు, స్యాతామ్=అగును. అనఁగాఁ గర్మధారయసమాసమందు విభక్త్యేకవచనమందు విధింపఁబడిన ముపర్ణకంబునకుఁ బువర్ణకంబును బిందుపూర్వకపువర్ణకంబును వచ్చు నని తాత్పర్యము. ఉ.—సరసఁపుఁబలుకు, సరసంపుఁబలుకు ఇత్యాదులు. తుశబ్దముచేత ఇవి బహువచనంబునందునగు. ఉ.—సరసఁపుఁబలుకులు, సరసంపుఁబలుకులు ఇత్యాదులు. ముపర్ణకమువలన బువర్ణకములు గ్రహింపఁబడును.

సూ. ప్రథమలుగపి ద్వినులోర్వః. 36

టీ. ద్వినులోర్వః-ద్వి = ద్విత్వముగల, నులోర్వః=నులు అనువర్ణముల యొక్క, ప్రథమలుగపి-ప్రథమ=మొదటియక్షరమునకు, లుగపి=లోపమును,

స్యాత్=అగును. అనఁగా సమాసమందు ద్విత్వసహితము లగు నులువర్ణముల ప్రథమాక్షరములోపము వికల్పముగా నగునని తాత్పర్యము. ఉ.—కన్నుదోయి, ముల్లుకంప, ములుకంప ఇత్యాదులు. కా. "అన్యత్రాపి భవేద్వైక్యం క్వచిత్సుకవిసమ్మతేః" అనుటవలన నొకానొకచోట నితరస్థలమందు నీలోపంబు గలుగును. ఇల్లుసేరక్, ఇలుసేరక్, చన్నుగుడుపక్, చనుగుడుపక్, తల్లిదండ్రులు ఇత్యాదులు. అచ్చు పరంబగునపు డీలోపంబు లేదు. ఉ.—మిన్నేఱు, కన్నాకు.

సూ. ఇచ్చు విభక్త్యన్తిమస్య. 32

టీ. విభక్త్యన్తిమస్య-విభక్తి = తోడ చేత వలన అనియెడు విభక్తుల యొక్క, అన్తిమస్య=కడపటివర్ణమునకు, ఇచ్చు=ఇకారాదేశంబును, స్యాత్=అగును. అనఁగా సమాసమందు చేత తోడ వలన విభక్తుల యంత్యవర్ణముల కికారాదేశంబు వచ్చునని తా. ఉ.—నీచేతిపోరు, నీతోడిచెలిమి, నావలన నేరమి ఇత్యాదులు.

సూ. జే రలిచ. 33

టీ. జేః=అందు అనుసప్తమీవిభక్తికి, అలిచ = అల్యాగమంబును, స్యాత్=అగును. అనఁగా సమాసమందు అందు అను సప్తమీవిభక్తికి అలి యను నాగమంబువచ్చునని తాత్పర్యము. ఉ.—నాయందలికరుణ, వారల యందలికరుణ ఇత్యాదులు. చకారమువలన ఇందునకు నీయాగమంబగును. ఉ.—ఇందలి రత్నసానువులు ఇత్యాదులు.

సూ. ఔపవిభక్తికసంజ్ఞా వర్ణాష్టిణ్త్యాదయో భవన్తీహ,
రుల్యాదేర్నామ్నాం స్యుస్తే హి విభక్తౌ సమాసే చ. 34

టీ. ఇహ=ఈయాంధ్రభాషయందు, టిణ్త్యాదయః = టింటిఅనునవి మొదలుగాఁగల, వర్ణాః=వర్ణములు, ఔపవిభక్తికసంజ్ఞాః=ఔపవిభక్తికము

లను సంజ్ఞగలవి, భవన్తి=అగుచున్నవి. తే=ఆటింట్యాదులు, విభక్తౌ=విభక్తి పరమగునపుడు, సమాసేచ = సమాసమందును, నామ్నాం=ప్రాతిపదికముల యొక్క, రుల్వాదేః=రులు మొదలగువానికి, స్యుర్హి=అగునుగదా. అనఁగా నీయాంధ్రభాషయందు టింటి యనునవి మొదలుగాఁ గలవర్ణములు ఔపవిభక్తికము లనియెడిపేరు గలిగినవి యగుచున్నవి. ఆటింట్యాదులు విభక్తిపరమగునపుడు సమాసమందు నామముల రులు మొదలగువానికి వచ్చునని తాత్పర్యము. హిశబ్దము ప్రయోగప్రసిద్ధినిఁ దెలియఁజేయుచున్నది. కావున నీటింట్యాదులు కొన్నియెడల విభక్తిసమాసములయందును, కొన్నియెడల విభక్తిమాత్రము పరమగునపుడును, కొన్నియెడల సమాసమాత్రమందును వచ్చును. క్రమముగా నుదాహరణములు. ఏఱు, ఏటికి, ఏటికాలువ. విల్లు, వింటికి, వింటికొప్పు. కూడు, కూటికి, కూటికుండ. అంబలి, అంబటికి, అంబటినీళ్లు. నేయి, నేతికి, నేతికుండ. మిఱ్ఱు, మిత్తికి, మిత్తిచేను. కన్ను, కంటికి, కంటితుద. గొడ్డలి, గొడ్డంటికి, గొడ్డంటిచిప్ప. ముల్లు, ముంటికి, ముల్లుకంప. మిన్ను, మింటికి, మిన్నేఱు. పుడిసెఁడు, పుడిసెఁటికి, పుడిసెఁడునీళ్ళు. పాము, పామునకు, పాఁపఱేఁడు. వేము, వేమునకు, వేఁపచెట్టు. కొన్నియెడల సమాసవిభక్తులరెంటను గలుగవు. ఉ.—పైరు, పైరునకు, పైరుజొంపము. కల్లు, కల్లునకు, కల్లుగుండ. ఎన్ను, ఎన్నునకు, ఎన్నుగంట ఇత్యాదులూహ్యంబులు.

## సూ. వాత్మాస్మదో ర్ద్రుతస్య స్యా ల్లుక్. ౪౦

టీ. ఆత్మాస్మదోః=తాను నేనులయొక్క, ద్రుతస్య = నకారమునకు, లుక్=లోపము, వా=వికల్పముగా, స్యాత్=అగును. అనఁగా నరళస్థిరవర్ణంబులు పరంబులగునపుడు "సలోలోశ్చ" యను వక్ష్యమాణసూత్రంబునందలి చకారమువలన నుకారమునకు వైకల్పికముగా లోపమురాఁగా మిగిలినతాన్, నేన్ అనుశబ్దముల నకారమునకు లోపము వికల్పముగా నగునని తా. ఉ.-

తా ఘనుఁడు, తాఁ ఘనుఁడు, తాను ఘనుఁడు. నేవింటి, నేఁ వింటి, నేను వింటి ఇత్యాదులు. ఈసూత్రారంభముచేత "లుగ్వా ద్రు"తేత్యాదిసూత్రం బనిత్యం బని తోఁచుచున్నది. దానివలన మ్రాఘ్నము ఇత్యాదులం దాసూత్రము ప్రవర్తింపదు.

సూ. వాక్యాన్త గత పదానాం చ. ౪౧

టీ. వాక్య=వాక్యములయొక్క, అన్త=అవసానమును, గత=పొందిన, పదానాంచ=పదములయొక్కయు, ద్రుతస్య=నకారమునకు, లుక్=లోపము, వా=వికల్పముగా, స్యాత్=అగును. అనఁగా వాక్యంబుల తుదినుండెడి పదంబుల నకారంబునకు లోపము వికల్పముగా నగునని తాత్పర్యము. వాక్యమనఁగా నేకక్రియాన్వితపదసమూహము ను పద్యపాదంబును. ఉ.—అతఁడు వోయె, అతఁడు వోయెఁ, అలరసెత్తావి కేళీవనాగ్రసీమ, సాత్యవతేయుఁ గొల్చెదఁ ఇత్యాదులు.

సూ నలడాదే రన్త రుత శ్చ. ౪౨

టీ. అన్తః=నడుమనుండెడి, నలడాదేః=నకార లకార డకారములు మొదలుగాఁగల వర్ణములకంటెఁ బరంబయిన, ఉతశ్చ = ఉకారమునకును, లుక్=లోపము, వా=వికల్పముగా, స్యాత్=అగును. అనఁగాఁ బదంబుల నడుమనుండెడు నలడాది వర్ణంబులకంటెఁ బరం బగునుకారమునకు లోపము వికల్పముగా నగునని తాత్పర్యము. ఉ.—పునుక, పున్క, కినుక, కిన్క, మినుకులు, మిన్కులు, చిలుక, చిల్క, పలుకులు, పల్కులు, కడుపు, కడ్పు, ఆదిశబ్దముచేత మురువు, ముర్వు, దొరువు, దొర్వు, కాలుపోతు, కార్పోతు ఇత్యాదు లూహ్యంబులు.

సూ. అన్యేషాం చ ప్రయోగమహితానామ్. ౪౩

ఇతి శ్రీసకలభాషావాగనుశాసన నన్నయభట్టవిరచితాన్ధ్రశబ్ద
చిన్తామణౌ ద్వితీయ స్సన్ధిపరిచ్ఛేదః.

టీ. ప్రయోగమహితానామ్-ప్రయోగ=ప్రయోగముచేత, మహితానామ్=పూజ్యములగు, అన్యేషాంచ=ఇతరము లగు నచ్చులకును, లుక్=లోపము, వా=వికల్పముగా, స్యాత్=అగును. అనఁగా నలఁగాదులకంటెఁ బరము లగు పెఱయచ్చులకును బ్రామాణికప్రయోగంబులందు లోపంబు వికల్పంబుగా నయ్యెడినని తాత్పర్యము. ఉ.—ఉనికి, ఉన్కి, కలికి, కల్కి, బుడిపి, బుడ్పి, ఉంగరము, ఉంగ్రము ఇత్యాదు లూహ్యంబులు. ప్రయోగమహితానా మనుటవలన తలియ, గద్దియ, తామర, ముంగల ఇత్యాదులయందు లోపము గలుగదు. ఈప్రయోగ మహితత్వవిశేషణంబు పూర్వసూత్రంబునందుఁ గ్రహింపవలయు. దానివలన ఏనుఁగు, అడుగు, మడుఁగు, పడుగు ఇత్యాదులలోపంబు గలుగదు.

ఇది శ్రీసకలభాషావాగనుశాసన నన్నయభట్టారకప్రణీతంబైన యాంధ్రశబ్దచింతామణియందు రెండవదగు సంధిపరిచ్ఛేదము.

# అజన్తపరిచ్ఛేదము.

సూ. డు ము వు లవః ప్రథమా స్యాత్. ౧

టీ. డుమువులవః = డుమువులు అనునవి, ప్రథమా=ప్రథమావిభక్తి, స్యాత్=అగును. అనఁగా డు, ము, వు, లు అనువర్ణకములు ప్రథమావిభక్తులని తాత్పర్యము.

సూ. కూర్చి ల ను నయో భవే ద్ద్వితీయా తు. ౨

టీ. కూర్చిలనునయః=కూర్చి, ల, ను, ని అనునవి, ద్వితీయాతు=ద్వితీయావిభక్తి, భవేత్=అగును. అనఁగా కూర్చి, ల, ను, ని అను వర్ణకములు ద్వితీయావిభక్తులని తాత్పర్యము.

సూ. తో చేత తోడ చే చ తృతీయాయాః. ౩

టీ. తృతీయాయాః=తృతీయావిభక్తికి, తోచేతతోడచేచ=తో చేత తోడ చే అనునవి, స్యుః=అగును. అనఁగా తో, చేత, తోడ, చే అనువర్ణకములు తృతీయావిభక్తులని తా.

సూ. కొఱకు కయి చతుర్థ్యాః స్తః. ౪

టీ. చతుర్థ్యాః=చతుర్థీవిభక్తికి, కొఱకు కయి=కొఱకు కయి అనునవి, స్తః=అగుచున్నవి. అనఁగా కొఱకు, కయి అనువర్ణకములు చతుర్థీ విభక్తులని తాత్పర్యము.

సూ. పట్టి వలన కంటె ఇతి పఞ్చమీ. ౫

టీ. పట్టివలనకంటె ఇతి = పట్టి వలన కంటె యని, పఞ్చమీ=పంచమీవిభక్తి, స్యాత్=అగును. అనఁగా పట్టి, వలన, కంటె యనువర్ణకములు పంచమీవిభక్తులని తాత్పర్యము.

సూ. అథ లోపల కి కు యొ క్కాన్యా. ౬

టీ. అథ=పిమ్మట, లోపల కి కు యొక్క=లోపల కి కు యొక్క యను నవి,అన్యా=ఇతరమైన విభక్తి, అనఁగా షష్ఠీవిభక్తి, స్యాత్=అగును. అనఁగా లోపల, కి, కు, యొక్క యనువర్ణకములు షష్ఠీవిభక్తులని తాత్పర్యము.

సూ. అం ద్విందు నా స్తు స ప్తమీ. ౭

టీ. అంద్విందునాస్తు=అందు, ఇందు, న అనునవి. సప్తమీ=సప్తమీ విభక్తి, స్యాత్=అగును. అనఁగా అందు, ఇందు, నయనువర్ణకములు సప్తమీ విభక్తులని తాత్పర్యము.

సూ. ఓయీత్యామన్త్రణం చ వికృతౌ స్యాత్. ౮

టీ. వికృతౌ=ఆంధ్రభాషయందు, ఆమన్త్రణం చ=సంబోధనమును, ఓయీతి=ఓయి యని, స్యాత్=అగును. అనఁగా నాంధ్రభాషయందు సంబోధనం బోయిపదంబుచే నగునని తాత్పర్యము. ఈ యోయిపదంబునందలి 'యి' వర్ణమునకు మహదామంత్రణంబునందు వికల్పముగా, అమహదామంత్రణంబున నిత్యంబుగా లోపంబు గలుగు. నీచత్వ మిత్రత్వంబు లర్థంబగు నపుడు పుంవాచకంబున రి, అనియు స్త్రీవాచకంబున సి, అనియు నాదేశం బులగు. ఉ.—ఓయిరాముఁడ, ఓరాముఁడ, ఓచెలి, ఓమృగమ, ఓవనమ, ఓరి దురాత్మ, ఓరి చెలికాఁడ, ఓసి దురాత్మురాల, ఓసిచెలి ఇత్యాదులు.

సూ. స్త్రీ పశు జడా న్వినా న్యే మహదాఖ్యాః. ౯

టీ. స్త్రీపశుజడాన్ = స్త్రీపశుజడములను, వినా=తక్క, అన్యే= ఇతరములు, మహదాఖ్యాః=మహత్తులను పేరుగలవి, స్యుః=అగును. అనఁగా స్త్రీలు తిర్యగ్జంతువులు నచేతనములు నమహత్తు లను పేరుగలవి. ఇతరములు మహత్తు లను పేరుగలవి యని తాత్పర్యము.

సూ. తద్విశేషణాశ్చాపి. ౧౦

టీ. తద్విశేషణాశ్చాపి-తత్=వానియొక్క, విశేషణాశ్చాపి=విశేషణములును, మహదాఖ్యాః=మహత్తు లను పేరుగలవి. అనఁగా నమహచ్ఛబ్ద విశేషణములు అమహత్తులు, మహచ్ఛబ్దవిశేషణములు మహత్తులని తా.

సూ. మహతోఽత ఉ ద్విభక్తౌ. ౧౧

టీ. మహతః=మహచ్ఛబ్దముయొక్క, అతః=అకారమునకు, విభక్తౌ=విభక్తిపరంబగునపుడు, ఉత్=ఉకారము, స్యాత్=అగును. అనఁగా విభక్తి పరమగునపుడు మహచ్ఛబ్దసంబంధియగు నకారంబునకు ఉకారంబు వచ్చునని తా. ఉ.—రాముఁడు, రాములు ఇత్యాదులు.

సూ. మహత స్సో ర్డు జనితో భవే త్పుంసి. ౧౨

టీ. అనితః = ఇకారాంతముగాని, మహతః=మహచ్ఛబ్దముయొక్క, సోః=సుప్రత్యయమునకు, డుఙ్=డుఙాదేశము, పుంసి = పుంలింగమందు, భవేత్=అగును. అనఁగా పుంలింగమం దికారాంత వ్యతిరిక్త మహచ్ఛబ్ద సుప్రత్యయంబునకు డుఙ్లు వచ్చునని తా. ఙకారం బిత్తు గావున దానికి లోపంబు గలుగును. "సానునాసికోచ్చారణం ఙిత్" అనుటవలన ఙకారం బిత్తు గాఁగలది బిందుపూర్వకంబగును గావున డువర్ణకంబునకు బిందుపూర్వకత్వంబు. ఉ.—రాముఁడు, సుగుణాభిరాముఁడు ఇత్యాదులు. 'పుంసి' యనుటవలన 'దశరథాపత్యము' ఇత్యాదులందును 'మహతః' అనుటవలన 'వృక్షము' ఇత్యాదులందును 'అనితః' అనుటవలన 'హరి' ఇత్యాదులందును డువర్ణకంబులేదు. ఒకానొకచోట నమహచ్ఛబ్దంబునకు మహత్త్వవివక్షయందు డుఙ్లు వచ్చును. ఉ.—సముద్రుఁడు, మేఘుఁడు. ఇచట సు అనునది సంస్కృత ప్రథమైకవచనము.

సంస్కృతవిభక్తు లేవి యనిన:—

| ఏకవచనము. | ద్వివచనము. | బహువచనము. | |
|---|---|---|---|
| సు | ఔ | జస్ | ప్రథమావిభక్తి. |
| అమ్ | ఔట్ | శస్ | ద్వితీయావిభక్తి |
| టా | భ్యామ్ | భిస్ | తృతీయావిభక్తి. |
| జే | భ్యామ్ | భ్యస్ | చతుర్థీ విభక్తి. |
| జసి | భ్యామ్ | భ్యస్ | పంచమీవిభక్తి. |
| జస్ | ఓస్ | ఆమ్ | షష్ఠీవిభక్తి. |
| జి | ఓస్ | సుప్ | సప్తమీవిభక్తి. |

ఆన్ధ్రభాషయందు ద్వివచనంబు లేదు.

సూ. ఆమన్త్రణసుజసో స్త్వగ క్రమేణ చాదారదాగమావన్తే.

టీ. ఆమన్త్రణసుజసోః-ఆమన్త్రణ=సంబోధనముయొక్క, సుజసోః= ఏకవచన బహువచనములకు, అన్తే = అంతమందు, క్రమేణ=క్రమముగా, అదారదాగమౌ=అత్, ఆరత్ అను నాగమములు, స్తః=అగుచున్నవి. అనఁగా సంబోధనప్రథమైకవచనంబున కదాగమంబును, బహువచనంబున కారదాగమంబును వచ్చునని తా. తకారం బుచ్చారణార్థంబు. ఉ.—ఓరాముఁడ, ఓరాములార ఇత్యాదులు. ఈయాగమంబులకుఁ గొండొకచోట దీర్ఘంబు వికల్పంబుగానగు. ఓరాముఁడా, ఓరాములారా ఇత్యాదులు.

సూ. లు జసో ల శసోఽలాన్తాత్. ౧౮

టీ. అలాన్తాత్=లాంతముగానిప్రాతిపదికముకంటెఁ బరమైన, జసః= ప్రథమాబహువచనమునకు, లు=లువర్ణకము, శసః = ద్వితీయా బహువచనమునకు, ల=లవర్ణకము, స్యాత్=అగును. అనఁగా నకారపరక లకారాంతవ్యక్తిరిక్తప్రాతిపదికముకంటెఁ బరమయిన ప్రథమాబహువచనంబునకు ంలువర్ణ

బును, ద్వితీయాబహువచనంబునకు లవర్ణకంబు నాదేశంబు లగునని తా. ఉ.—రాములు, రాములన్ ఇత్యాదులు.

సూ. లాన్తాత్తు రరౌ తయోః క్రమేణ స్తః. ౧౫

టీ. లాన్తాత్ = లకారాంతప్రాతిపదికముకంటెఁ బరములయిన, తయోస్తు=అప్రథమాబహువచన ద్వితీయాబహువచనములకైతే, క్రమేణ= క్రమముగా, రరౌ=రురవర్ణకములు, స్తః=అగుచున్నవి. అనఁగా నకారపరక లకారాంతప్రాతిపదికముకంటెఁ బరమయిన ప్రథమాబహువచనమునకు రువర్ణకము, ద్వితీయాబహువచనమునకు రవర్ణకమును వచ్చునని తా. ఉ.—బాలురు, బాలురన్ ఇత్యాదులు. అకారపరక లకారాంతమని వ్యాఖ్యానము చేయుటవలన, బుద్ధిశాలులు, బుద్ధిశాలులన్, మృదుతాలులు, మృదుతాలులన్ ఇత్యాదులందు రురవర్ణకంబులు రావు.

సూ. నిరమో మహతామ్. ౧౬

టీ. మహతామ్=మహచ్ఛబ్దములయొక్క, అమః=ద్వితీయైకవచనమునకు. నిః=నివర్ణకము, స్యాత్=అగును. అనఁగా మహచ్ఛబ్దంబుల ద్వితీయైక వచనంబులకు నివర్ణకంబు వచ్చును. నష్టాశ్వదగ్ధరథన్యాయమువలన నమహత్తుల ద్వితీయైకవచనమునకు, నువర్ణకంబు వచ్చునని తా. ఉ.—రాముని, వనమును ఇత్యాదులు.

సూ. లుక్చ స్యాత్. ౧౭

టీ. లుక్చ=లోపమును, స్యాత్=అగును. అనఁగా ని ను వర్ణకములకు లోపంబు వికల్పంబుగా నగునని, తా. ఉ.—రామున్, వనమున్ ఇత్యాదులు.

సూ. కర్మప్రవచనీయకే కూర్చిః ౧౮

టీ. కర్మప్రవచనీయకే=కర్మప్రవచనీయార్థమందు, కూర్చిః=కూర్చి వర్ణకము, స్యాత్=అగును. అనఁగా 'కర్మప్రవచనీయయుక్తే ద్వితీయా'

అనుసూత్రమందు విధింపఁబడినద్వితీయ కూర్చియని యగునని తా. ఉ.— జపముంగూర్చి వర్షము ఇత్యాదికము.

సూ. మహతో నిలౌ విభక్తౌ టాదౌ వచనద్వయే క్రమేణ స్తః.

టీ. మహతః=మహచ్ఛబ్దమునకు, టాదౌ = తృతీయ మొదలుగాఁగల, విభక్తౌ=విభక్తిపరమగుచుండఁగా, వచనద్వయే = ఏకవచనబహువచనముల యందు, క్రమేణ=క్రమముగా, నిలౌ = నిలవర్ణకములు, స్తః=అగుచున్నవి. అనఁగా మహచ్ఛబ్దంబునకుఁ దృతీయాది విభక్తిపరమగునపు డేకవచనంబున 'ని' అను నాగమంబును, బహువచనంబున 'ల' అను నాగమంబును వచ్చునని తా. ఉ.—రామునిచేతన్, రాములచేతన్, రామునికొఱకున్, రాములకొఱకున్ ఇత్యాదులు. ఇచట 'మహతః' అను నేకవచనసారస్యముచేత నేకవచనమందు వచ్చునట్టి న్యాగమము మహచ్ఛబ్దనియతము, బహువచనమందు లాగమము మహదమహత్సాధారణ మని యెఱుంగునది.

సూ. టాదివిభక్తౌ నిర్నేత్యేకే. ౨౦

టీ. టాదివిభక్తౌ-టా=తృతీయైకవచనము, ఆది= మొదలుగాఁగల, విభక్తౌ=విభక్తిపరమగుచుండఁగా, నిః=న్యాగమము, నేతి=లేదని, ఏకే=కొందఱు. అనఁగా టాదివిభక్తి పరంబగునపుడు న్యాగమంబులేదని కొందఱందురని తా. ఉ.—రాముచేతన్, రాముకొఱకున్ ఇత్యాదులు.

సూ. నామన్త్రణే డు జిత్యన్యే. ౨౧

టీ. ఆమన్త్రణే=సంబోధనమందు,డుజ్=డుజాదేశము, నేతి=లేదని, అన్యే=ఇతరులు. అనఁగా సంబోధనమునందు డుజ్జు లేదని మఱికొందఱందురని తా. ఉ.—ఓరామ ఇత్యాదులు. ఈపక్షంబున 'ఏజ్ హ్రస్వాత్సంబుద్ధేః' అను సంస్కృతవ్యాకరణముచేత సుప్రత్యయంబు లోపించుచున్నదని తెలియవలయు.

సూ. టాస శ్చేతః. ౨౨

టీ. టాసః=తృతీయావిభక్తికి, చేతః=చేతవర్ణకము, స్యాత్=అగును. అనఁగా తృతీయైకవచనబహువచనములకుఁ జేతవర్ణకం బాదేశంబుగా వచ్చునని తా. చేతవర్ణకంబు చేవర్ణకంబున కుపలక్షణము. ఉ.—రామునిచేత, రామునిచే. రాములచేత, రాములచే ఇత్యాదులు.

సూ. జేసః కయి కొఱకూ. ౨౩

టీ. జేసః=చతుర్థీవిభక్తికి, కయికొఱకూ=కయి కొఱకు వర్ణకములు, స్తః=అగుచున్నవి. అనఁగాఁ జతుర్థీవిభక్తికిఁ గయి కొఱకు వర్ణకంబు లాదేశంబులుగా వచ్చునని తా. ఉ.—రామునికయి, రాములకయి, రామునికొఱకు, రాములకొఱకు ఇత్యాదులు.

సూ. ఙసిస ఉచ్యతే వలనః. ౨౪

టీ. ఙసిసః=పంచమీవిభక్తికి, వలనః=వలనవర్ణకము, ఉచ్యతే=చెప్పఁబడుచున్నది. అనఁగా పంచమీవిభక్తికి వలనవర్ణకం బాదేశంబుగా వచ్చునని తా. ఉ.—రామునివలన, రాములవలన ఇత్యాదులు.

సూ. నః కౌ. ౨౫

టీ. కౌ=కువర్ణకము పరమగుచుండఁగా, నః=నాగమము, స్యాత్=అగును. అనఁగా నుకారాంతంబుకంటెఁ బరమయిన షష్ఠ్యేకవచనంబునకుఁ గువర్ణకం బాదేశం బగునపుడు నకారంబు పూర్వాగమంబుగా వచ్చునని తా. ఉ.—రామునకు, గురువునకు ఇత్యాదులు. ఈనకారాగమంబు ఋకారాంతపదంబునకుఁ గూడ దఱచుగా నగు. ఉ.—విధాతృనకు, సవితృనకు ఇత్యాదులు.

సూ. ఙసః కు రనితామ్. ౨౬

టీ. అనితామ్=ఇకారాంతములుగాని శబ్దములయొక్క, ఙసః=షష్ఠీవిభక్తికి, కుః=కువర్ణకము, స్యాత్=అగును. అనఁగా ఇకారాంత వ్యతిరిక్తంబు

లగుశబ్దంబుల షష్ఠీవిభక్తికి కువర్ణకం బాదేశంబుగా వచ్చునని తా. ఉ.—
రామునకు, రాములకు ఇత్యాదులు.

సూ. అందు ఙేపః. ౨౭

టీ. ఙేపః=సప్తమీవిభక్తికి, అందు=అందువర్ణకము, స్యాత్=అగును. అనఁగా సప్తమీవిభక్తికి అందువర్ణకం బాదేశంబుగా వచ్చునని తా. ఉ.- రామునియందు, రామునందు, రాములయందు, రాములందు ఇత్యాదులు.

సూ. సవిధవర్తినా మిందు. ౨౮

టీ. సవిధవర్తినామ్=సమీపబోధకశబ్దములకు, ఇందు=ఇందువర్ణకము, స్యాత్=అగును. అనఁగా సమీపవర్తియగు నిదంశబ్దార్థమున కధికరణత్వమును వివక్షించునపుడు ప్రకృతి ప్రత్యయ సముదాయంబునకు ఇందువర్ణకంబు వచ్చునని తా. ఉ.-ఇందు భుజియించె, ఇందు శయనించె, ఇందలి రత్నసానువులు ఇత్యాదులు.

సూ. తోడ సహార్థే టాసః. ౨౯

టీ. సహార్థే=సహార్థమందు, టాసః=తృతీయావిభక్తికి, తోడ=తోడ వర్ణకము, స్యాత్=అగును. అనఁగా 'సహయుక్తేఽప్రాధానే' అనుసూత్రమందు విధింపఁబడిన తృతీయావిభక్తికిఁ దోడవర్ణకంబు వచ్చునని తా. తోడవర్ణకంబు తోవర్ణకంబున కుపలక్షణము. ఉ.—రామునితోడవచ్చెసీత, రామునితోవచ్చెసీత ఇత్యాదులు. ఈతోడ తోవర్ణకములు ఉక్తికర్మంబు శ్రోతయగునపుడును, యుజిరర్థయోగాదులయందునగు.ఉ.—రామునితోడ నిట్లనియె, రామునితో నిట్లనియె. దానితోఁ గలసె, దానితోఁ దుల్యము, చక్రముతోఁ దునిమె, దయతోఁ బ్రోచె, నాటితో ముగిసె, గురునితోఁ జదివె ఇత్యాదు లూహ్యంబులు.

సూ. పట్టీతి తు పఞ్చమీ గుణే హేతౌ. 30

టీ. గుణే=గుణము, హేతౌ=కారణమగుచుండఁగా,పట్టీతి=పట్టియను నట్టి, పఞ్చమీ=పంచమీవిభక్తి, స్యాత్=అగును. అనఁగా "విభాషాగుణేఽ

స్త్రియామ్” అనుసూత్రమందు విధింపఁబడిన పంచమీవిభక్తికిఁ బట్టివర్ణకంబు వచ్చునని తా. ఉ.—జ్ఞానముంబట్టి మోక్షము, జాడ్యముంబట్టి బద్ధుఁడు ఇత్యాదులు.

సూ. కంటేఽన్యారాదాదేః. 31

టీ. అన్యారాదాదేః=అన్యారాదాదిసూత్రముచేత విధింపఁబడిన పంచమీవిభక్తికి, కంటె=కంటెయని, స్యాత్=అగును. అనఁగా “అన్యారాదితరర్తే” ఇత్యాదిసూత్రమందు విధింపఁబడిన పంచమీవిభక్తికిఁ గంటెవర్ణకంబాదేశంబుగా వచ్చునని తా. ఉ.—రాముకంటె నితరుఁడు, వానికంటెనధికుఁడు, దానికంటె సమీపము, దానికంటె దూరము, దానికంటెఁ దూర్పు ఇత్యాదులు.

సూ. లోపల నిర్ధారణోద్భవా షష్ఠీ. 32

టీ. నిర్ధారణోద్భవా-నిర్ధారణ=నిర్ధారణార్థమందు, ఉద్భవా=పుట్టిన, షష్ఠీ=షష్ఠీవిభక్తి, లోపల=లోపలయని, స్యాత్=అగును. అనఁగా “యతశ్చ నిర్ధారణ”మనుసూత్రమందు విధింపఁబడిన షష్ఠీవిభక్తికి లోపలవర్ణకం బాదేశంబుగా వచ్చునని తా. ఉ.—దేవతలలోపల సీత యధికురాలు, ధేనువులలోపల కపిలధేను వుత్తమము ఇత్యాదులు.

సూ. యొక్క చ శేషే షష్ఠీ. 33

టీ. శేషే=శేషార్థమందు విధింపఁబడిన,షష్ఠీ=షష్ఠీవిభక్తి, యొక్క-చ=యొక్కయనియుం, స్యాత్=అగును. అనఁగా “షష్ఠీ శేషే” అనుసూత్రమందు విధింపఁబడిన షష్ఠీవిభక్తికి యొక్కవర్ణంబు వచ్చునని తా. ఉ.—రామునియొక్కగుణములు, రాజుయొక్కపురుషుఁడు ఇత్యాదులు.

సూ. విషయనిమిత్తాదిజా తథైవాన్యా. 34

టీ. విషయనిమిత్తాదిజా=విషయనిమిత్తాద్యర్థములందుఁబుట్టిన, అన్యా=ఇతరవిభక్తి అనఁగా సప్తమీవిభక్తి, తథైవ=అప్రకారమే, అనఁగా విషయ

నిమిత్తాద్యర్థంబులందుఁ గలిగిన సప్తమీవిభక్తి ప్రథమాసమముగానేయుండు నని తా. ఆదిశబ్దముచేత సతిసప్తమి గ్రహింపఁబడు. ఉ.—దేవతలవిష యము భక్తి, చర్మమునిమిత్తము పులినిఁ జంపె, భృత్యులావులఁ బిదుకంగ వచ్చిరి ఇత్యాదులు.

సూ. స్యాదమహతాం విభక్తౌ సోశ్చ ము. 35

టీ. అమహతాం = అమహచ్ఛబ్దములకు, విభక్తౌ = విభక్తిపరమగు చుండఁగా, సోశ్చ = ప్రథమైకవచనమునకు, ము=మువర్ణకము, స్యాత్ = అగును. అనఁగా అమహచ్ఛబ్దంబుల ప్రథమైకవచనంబునకు మువర్ణకం బాదేశంబుగను, ప్రథమాబహువచనంబు మొదలుగాఁ దక్కినవిభక్తులు పరము లగునపు డాగమంబుగా నగునని తా. ఉ.—వనము, వనములు, వనమును, వనముల ఇత్యాదులు.

సూ. తదుపరి పున ర్ముబూ ప్రాచామ్. 36

టీ. తదుపరి=ఆమువర్ణకముమీఁద, పునః=మరల, ముబూ=ముబువర్ణక ములు, ప్రాచాం=ప్రాచీనుల మతమునందు, స్యాతాం=అగును. అనఁగా ఆము వర్ణకముమీఁద రెండియు మువర్ణం బువర్ణకంబులు ప్రాచీనులమతమందు వచ్చునని తా. ఉ.—వనమ్ము, వనమ్ములు, వనంబు, వనంబులు ఇత్యాదులు. ఇచట 'సలోలోశ్చ' యను వక్ష్యమాణసూత్రమునందలి చకారంబువలన మువర్ణకంబునందలి యుకారంబునకు లోపంబురాఁగా మిగిలినమకారంబునకు మువర్ణకము పరంబగునపుడు సంశ్లేషమును, బువర్ణకంబు పరంబగునపుడు పూర్ణబిందువు నగునని యెఱుంగవలయు. కా. "ఞా పరే మస్య బిందుస్స్యాత్ స్మా పరే మేళనం భవేత్."

సూ. సో ర్లు గితః. 37

టీ. ఇతః=ఇకారాంతశబ్దముయొక్క, సోః = ప్రథమైకవచనమునకు, లుక్=లోపము, స్యాత్=అగును. అనఁగా నికారాంతశబ్దముల సుప్రత్యయం బునకు లోపంబువచ్చునని తా. ఉ. హరి, మతి, వారి ఇత్యాదులు.

సూ. ఉద్బహుత్వే. ౩౮

టీ. బహుత్వే=బహువచనము పరమగుచుండఁగా, ఇతః=ఇకారాంతమునకు, ఉత్=ఉకారము, స్యాత్=అగును. అనఁగా ఇకారాంతశబ్దములకు బహువచనంబు పరంబగునపుడు, ఉకారంబంతాదేశంబుగా నగునని తా. ఉ.—హరులు, మతులు, వారులు ఇత్యాదులు.

సూ. సంబుద్ధౌ నాత్. ౩౯

టీ. సంబుద్ధౌ=సంబోధనైకవచనాంతమందు, అత్=అదాగమము,న=లేదు. అనఁగా నికారాంతశబ్దముల సంబోధనప్రథమైకవచనాంతమునందు అదాగమంబు లేదని తా. ఉ.—ఓహరి, ఓమతి, ఓవారి ఇత్యాదులు.

సూ ఇతాం జసః కిశ్చ. ౪౦

టీ. ఇతాం=ఇకారాంతశబ్దములయొక్క, జసః=షష్ఠ్యేకవచనమునకు, కిశ్చ=కివర్ణకమును, స్యాత్=అగును. అనఁగా ఇకారాంతశబ్దముల షష్ఠ్యేకవచనమునకుఁ గివర్ణకం బాదేశంబుగా నగునని తా. ఉ.—హరికి, మతికి ఇత్యాదులు.

సూ. టాదా వితో న నిస్స్యాత్. ౪౧

టీ. ఇతః=ఇకారాంతమునకు, టాదౌ=టాదివిభక్తిపరమగుచుండఁగా, నిః=న్యాగమము, నస్యాత్=కలుగదు. అనఁగా ఇకారాంతశబ్దమునకుఁ దృతీయాదివిభక్తి పరంబగునపుడు న్యాగమంబు లేదని తాత్పర్యము. ఉ.—హరిచేత, హరికొఱకు ఇత్యాదులుఁ.

సూ. ఈదన్తా ఇద్వదేవ కృతహ్రస్వాః. ౪౨

టీ. కృతహ్రస్వాః-కృత=చేయఁబడిన, హ్రస్వాః=హ్రస్వముగల, ఈదన్తాః=ఈకారాంతములు, ఇద్వదేవ = ఇకారాంతములవలెనే, భవన్తి=అగుచున్నవి. అనఁగా "దీర్ఘాణాం హ్రస్వస్స్యాత్" త్తనువక్ష్యమాణసూత్రము

చేత హ్రస్వాంతములైన యీకారాంతశబ్దము లికారాంతశబ్దములవలె నగునని తా. ఉ.—గ్రామణి, గ్రామణులు, నది, నదులు ఇత్యాదులు.

సూ. వికృతౌ క్వచిచ్చ లోపో మోర్దీర్ఘ శ్చాత ఆదిమస్య భవేత్. ౪౩

టీ. వికృతౌ=ఆంధ్రమందు, క్వచిత్=ఒకానొకచోట, మోః=ముపర్ణకమునకు, లోపః=లోపమును, ఆదిమస్య=మొదటిదయిన, అతః=అకారమునకు, దీర్ఘశ్చ=దీర్ఘమును, భవేత్=అగును. అనఁగా నాంధ్రమం దొకానొకచోట ముపర్ణమునకు లోపంబును, ఆముపర్ణముకంటెఁ బూర్వమందున్న అకారంబునకు దీర్ఘంబును వచ్చునని తా. ఉ.—జొంపములు, జొంపాలు, చందములన్, చందాలన్, ప్రాణమునన్, ప్రాణానన్ ఇత్యాదులు.

సూ. సర్వత్రోదోతో ర్వు ర్భవతి ముపత్. ౪౪

టీ. సర్వత్ర=లింగత్రయమందు, ఉదోతోః=ఉకార ఓకారాంతములకు, వుః=వుపర్ణకము, ముపత్=ముపర్ణకమువలె,భవతి=అగుచున్నది. అనఁగా ఉకారౌకారాంతశబ్దములకు వుపర్ణకము ముపర్ణకమువలెఁ బ్రథమైకవచనమున కాదేశముగా నితరవిభక్తులు పరమగునపు డాగమంబుగా నగునని తా. ఉ.—గురువు, గురువులు, ధేనువు, ధేనువులు, వస్తువు, వస్తువులు, గోవు, గోవులు ఇత్యాదులు.

సూ. డు జ్మహత్పదానాం వా. ౪౫

టీ. మహత్పదానామ్ = మహచ్ఛబ్దములకు, డుజ్ = డుజాదేశము, వా=వికల్పముగా, స్యాత్=అగును. అనఁగా నుకారాంతంబు లగు మహచ్ఛబ్దంబులకు డుజ్జు వికల్పంబుగా నగునని తా. డుపర్ణకము న్యాదుల కుపలక్షణము గావున డుజ్జు వచ్చుపక్షంబున అకారాంతమహచ్ఛబ్దంబునకువలె రూపంబు. ఉ.—గురుఁడు, గురులు, గురునిన్, గురులన్, గురునిచేన్, గురువు, గురువులు ఇత్యాదులు.

సూ. డుజతౌతు న ప్లుత స్స్యాత్సంబుద్ధా వి త్యుతాం విదుః కేచిత్. ౮౬

టీ. కేచిత్=కొందఱు, ఉతామ్=ఉకారాంతములకు, సంబుద్ధౌ=సంబుద్ధియందు, డుజతౌతు=డుజాదేశాదాగమములు, న=లేవు. ప్లుతః = ప్లుతము, స్యాదితి=అగునని, విదుః=ఎఱుంగుదురు. అనఁగా నుకారాంతశబ్దములకు సంబోధన ప్రథమైకవచనమందు డువర్ణకము నదాగమంబును లేవు. ప్లుతము వచ్చునని కొందఱు పలంతురని తా. ఉ.—ఓగురూ ౩, ఓశంభూ ౩, ఇత్యాదులు. జరత్కారూ ౩, మునిశ్రేష్ఠ యను భారత ప్రయోగమునుబట్టి ప్లుతము వచ్చుపక్షంబున డువర్ణకంబునకు నిషేధంబని యెఱుంగునది.

సూ. దీర్ఘాణాం హ్రస్వ స్స్యాత్. ౮౭

టీ. దీర్ఘాణాం = దీర్ఘాంతశబ్దములకు, హ్రస్వః=హ్రస్వము, స్యాత్=అగును. అనఁగా నామంబుల తుదినుండుదీర్ఘంబునకు హ్రస్వంబగునని తా. ఉ.—అంబ, గౌరి, వధువు ఇత్యాదులు.

సూ. న చ దేశ్యపదే. ౮౮

టీ. దేశ్యపదే=దేశ్యపదమందు, నచ=లేదు. అనఁగా దేశ్యపదంబుల దీర్ఘంబునకు హ్రస్వంబు గలుగదని తా. ఉ.—నవలా, రేలా, లాగీ ఇత్యాదులు.

సూ. న చైకవర్ణేఽపి. ౮౯

టీ. ఏకవర్ణేఽపి=ఏకాక్షరశబ్దమందును, నచ=లేదు. అనఁగా నేకాక్షరసంస్కృతంబుల దీర్ఘంబునకు హ్రస్వంబు గలుగదని తా. ఉ.—శ్రీ, హ్రీ, జ్యా, మా ఇత్యాదులు.

సూ. డా బవిధాత్రాదే ఋః. ౯౦

టీ. అవిధాత్రాదేః = విధాత్రాదికాని, ఋః=ఋకారాంతశబ్దమునకు, డాప్=డాప్పు, స్యాత్=అగును. అనఁగా విధాత్రాదిగణవ్యతిరిక్తం బగు

ఋకారాంతశబ్దంబునకు డాప్పు వచ్చునని తా. ఉ.—విధాతృ, సవితృ, నేతృ ఇత్యాదులు విధాత్రాదులు. డాప్ అనుచోట డకారపకారంబులు ఇత్సంజ్ఞగలవి గావున నవి లోపింపఁగా మిగిలినది ఆకారంబు. ఈ ప్రత్యయము డిత్తు గావున ప్రాతిపదికంబునం దంత్యాచ్చుగా నుండు ఋకారంబునకు లోపంబును "దీర్ఘాణాం హ్రస్వ స్స్యా"త్తనుసూత్రంబుచేత డాప్పులో మిగిలిన ఆకారంబునకు హ్రస్వంబును గలుగును. ఉ.—పిత, మాత, భ్రాత, స్వస ఇత్యాదులు.

సూ. తస్యచ వా. ౫౧

టీ. తస్యచ = ఆవిధాత్రాదికిని, వా=వికల్పముగా, స్యాత్ = అగును. అనఁగా విధాత్రాదిగణమునకును డాప్పు వికల్పముగా నగునని తా. ఉ.—విధాత, విధాతృఁడు, సవిత, సవితృఁడు, నేత, నేతృఁడు ఇత్యాదులు.

సూ. తా వుభౌ రమేశసమౌ. ౫౨

టీ. తావుభౌ=ఆరెండును, రమేశసమా - రమా=రమాశబ్దముతోడను, ఈశ=ఈశశబ్దముతోడను, సమౌ=సమానములు. అనఁగా డాబంతంబులు రమాశబ్దతుల్యంబులు, అడాబంతము లీశశబ్దతుల్యంబులుగా నుండునని తా. ఉదాహరణంబు మున్ను చెప్పఁబడియె.

సూ. క్వచి దమహతోఽపి డు జ్స్యాత్. ౫౩

టీ. క్వచిత్ = ఒకానొకచోట, అమహతోఽపి = అమహచ్ఛబ్దమునకును, డుజ్=డుజాదేశము, స్యాత్=అగును. అనఁగాఁ గొన్నియెడల నమహచ్ఛబ్దంబులకును డుజ్ వర్ణకంబువచ్చునని తా. ఉ.—కర్తళఁడు, జన్నఁడు, పులియఁడు, వనమొకక్రఁడు ఇత్యాదులు.

సూ. ఏకాదే రమహతాంచ డా వున్న. ౫౪

టీ. ఏకాదేః = ఏకాదికిని, అమహతాంచ = అమహచ్ఛబ్దములకును, డౌ=డువర్ణకము పరమగుచుండఁగా, ఉత్ = ఉకారము, న=లేదు. అనఁగా

నేకాదిగణమునకు నమహచ్ఛబ్దంబులకును డుపర్ణకము పరమగునపుడు ఉకారంబు గలుగదని తా. ఉ.—ఏకాది కుదాహరణము. ఒక్కఁడు, అతఁడు, ఇతఁడు, ఎవ్వఁడు, మనుమఁడు, మగఁడు, మిండఁడు, గండఁడు, ఎల్లఁడు, మల్లఁడు ఇత్యాదులు. అమహత్తుల కుదాహరణము. కత్తళఁడు, కత్తళనిక్ ఇత్యాదులు. ("క్వచిదమహతోఽపి" ఇత్యాదిసూత్రమునందలి మువర్ణకంబు మహత్కార్యంబుల కుపలక్షకం బగుటంజేసి నివర్ణకంబునకువలెనుత్వంబునకుఁ బ్రాప్తియని యెఱుంగునది.)

సూ. స్త్రీత్వబహుత్వే సురాదే రసమాసే. ౫౫

టీ. సురాదేః = సురాదిశబ్దమునకు, అసమాసే = సమాసముకానియపుడు, స్త్రీత్వబహుత్వే = స్త్రీత్వబహుత్వములు, స్యాతామ్ = అగును. అనఁగా సురాదిగణమునకు సమాసములేనపుడు స్త్రీత్వబహుత్వములు వచ్చునని తా. ఉ.—సురలు, అసురయోధ, శుంఠ ఇత్యాదులు. సమాసమందు భూసురుఁడు ఇత్యాదికము. ఇచట బహుత్వనియమము సురశబ్దంబునకేయని గ్రహింపవలయు.

సూ. లుగ్భవే త్కుశాదే ర్మోః. ౫౬

టీ. కుశాదేః=కుశాదిగణముయొక్క, మోః=మువర్ణమునకు, లుక్=లోపము, భవేత్=అగును. అనఁగాఁ గుశాదిశబ్దంబుల మువర్ణకంబునకు లోపంబు గలుగునని తా. ఉ.—కుశ, దర్భ, హంస, భ్రమ, చరిత్ర, అక్షతలు ఇత్యాదులు. కా. "చరితాదికశబ్దానాం లోపం తూభయథా భవేత్" అనుటవలన, చరితము, హంసము అనియు లక్ష్యంబులు గలవు.

సూ. షష్ఠీవిశేషణానాం ప్రథమా స్యాత్. ౫౭

టీ. షష్ఠీవిశేషణానామ్ - షష్ఠీ = షష్ఠ్యంతములయొక్క, విశేషణానామ్ = విశేషణములకు, ప్రథమా=ప్రథమావిభక్తి, స్యాత్ = అగును. అనఁగా షష్ఠ్యంతవిశేషణంబులకుఁ బ్రథమావిభక్తి వచ్చునని తా. ఉ.—అనఘ

చరితుఁడు రఘునందనునకుఁ బ్రణతి ఇత్యాది. సర్వనామశబ్దంబులయందును విశేష్యపదంబులయందును బూర్వప్రయుక్తం బగుదానికిం బ్రథమావిభక్తి యిచ్చును. ఉ.—నూతులు నూఱిటికంటె, పడఁతులందఱఁ గనుఁగొని, అందఱు పడఁతులఁ జూచెను ఇత్యాదులు.

సూ. వ్యవహితాశ్చ సర్వే స్యుః. ౫౮

టీ. సర్వే = సమస్తశబ్దములు, వ్యవహితాశ్చ = వ్యవధానముగలవిగా, స్యుః=అగును. అనఁగా విశేషణవిశేష్యంబు లితరశబ్దంబులచేత వ్యవధానము గలవియు నగునని తా. చకారంబున కన్వాచయమర్థము. ఉ.—రాముఁ డలఁచెద సుగుణాభిరాముఁ నెపుడు, రాము నభిరాము సద్గుణధాముఁ దలఁతు ఇత్యాదులు.

సూ. వికృతౌ చ స్త్రీలిఙ్గాః స్త్రీలిఙ్గకసర్వనామధేయాస్స్యుః. ౫౯

టీ. వికృతౌ చ = ఆంధ్రమందును, స్త్రీలిఙ్గాః = స్త్రీలిఙ్గశబ్దంబులు, స్త్రీలిఙ్గకసర్వనామధేయాః - స్త్రీలిఙ్గక=స్త్రీలిఙ్గముగల, సర్వనామధేయాః= సమస్తవిశేషణములుగలవిగా, స్యుః = అగును. అనఁగాఁ దెనుఁగునందును స్త్రీలింగవిశేషణములు స్త్రీలింగముగలవిగానే యగునని తా. ఉ.—సీత భక్తవత్సల, పాలమున్నీటికూఁతురు, పద్మహస్త ఇత్యాదులు.

సూ. ఉభయవిధ మమహతీనామ్. ౬౦

టీ. అమహతీనామ్ = అప్రాణివాచక స్త్రీలింగములకు, ఉభయవిధమ్= రెండువిధములుగా, స్యాత్ =అగును. అనఁగా అప్రాణివాచకస్త్రీలింగవిశేషణములు స్త్రీలింగముగలవియును, స్త్రీలింగము లేనివియు నగునని తా. ఉ.— శరచ్చంద్రిక మనోహర, శరచ్చంద్రిక మనోహరము ఇత్యాది.

సూ. నియతః స్త్రీప్రత్యయస్తు సర్వాసామ్ ౬౧

టీ. సర్వాసామ్ =సమస్తస్త్రీలింగశబ్దములకు, స్త్రీప్రత్యయస్తు=స్త్రీప్రత్యయము, నియతః=నియతము, అనఁగా సమస్తములైన స్త్రీలింగశబ్దములకు,

టాప్, జీప్ మొదలయిన స్త్రీప్రత్యయములు నియతములని తా. ఉ.— రామకృప సంతాపహారిణి, సీత సర్వాభీష్టప్రదాత్రి, పుడమిచెలికూఁతురే సర్వభువనజనని ఇత్యాదులు. కంధరము, భిక్షము, విధము ఇత్యాదిలింగ వ్యత్యయంబులుం గలవు.

సూ. ఇతరత్రచ ద్వితీయా తస్యాః ప్రథమాచ జడపదానాం స్యాత్. ౬౨

టీ. జడపదానామ్ = అచేతనవాచకపదములకు, ఇతరత్ర=ద్వితీయేతర విభక్త్యర్థమందు, ద్వితీయా = ద్వితీయావిభక్తియు, తస్యాః=అద్వితీయావిభక్తికి, ప్రథమాచ=ప్రథమావిభక్తియు, స్యాత్=అగును. అనఁగా అచేతనవాచకశబ్దములకు నితరవిభక్త్యర్థమందు ద్వితీయావిభక్తియు,అద్వితీయార్థమందుఁ బ్రథమావిభక్తియు వికల్పముగా వచ్చునని తా. ఉ.— హేతిని నరుల నటికె, హేతిచేత నరులనటికె, ద్వారక నున్నవాఁడు, ద్వారకయం దున్నవాఁడు, రథ మెక్కె, రథము నెక్కె ఇత్యాదులు.

సూ. స్తోఽవావౌ రైనావోః. ౬౩

టీ. రైనావోః = రైశబ్దనౌశబ్దముల యంత్యవర్ణములకు, అవావౌ=ఓ ఆవ, అనునవి, స్తః=అగుచున్నవి. అనఁగా రైశబ్దనౌశబ్దములకు ఓ ఆవ, అనునవి క్రమముగా నంతాదేశంబు లగునని తా. ఉ.—రోయీవి రోపడఁలి, నావఁజూచె, నావనడచె ఇత్యాదులు.

సూ. స్త్రీవద్గ్లౌః. ౬౪

టీ. గ్లౌః=గ్లౌశబ్దము, స్త్రీవత్ = స్త్రీలింగమువలె, స్యాత్=అగును. అనఁగా గ్లౌశబ్దము స్త్రీలింగమువలె "అనుతాంస్త్రియా"మిత్యాది వక్ష్యమాణ సూత్రముచేత సులోపంబును బొందునని తాత్పర్యము. ఉ.—గ్లౌ యుదయించె ఇత్యాదులు.

సూ॥ భూదివోస్తు ఙౌ యత్తత్. ౬౫

టీ. భూదివోస్తు = భూశబ్ద దివ్ శబ్దములకు, ఙౌ = సప్తమ్యేకవచనమందు, యత్ = ఏరూపముగలదో, తత్ = ఆరూపము, స్యాత్ = అగును. అనఁగా భూశబ్దదివ్ శబ్దములకు సంస్కృత సప్తమ్యేకవచనమం దేరూపంబు గలదో యదియ తెనుంగునందుఁ బ్రాతిపదికం బగునని తా.—భువి దివి నీవ లనఁ బొడమెఁ బురుషవతంసా ఇత్యాది. హృచ్ఛబ్దంబునకు, హృదియని రూపంబు గలదు.

సూ॥ వాఽయి రవు ర్వక్రతమా. ౬౬

టీ. వక్రతమా = ఐకారౌకారములు, అయిః = అయియని, అవుః = అవు అని, వా = వికల్పముగా, స్యాతామ్ = అగును. అనఁగా నైకారమునకు అయి అనియు, ఔకారమునకు అవు అనియు నాదేశంబులు వికల్పముగా నగునని తా. ఉ.—చెలువయి, చెలువై, అవురా, ఔరా ఇత్యాదులు.

సూ. ఋర్ద్వన్ద్వే రః. ౬౭

టీ. ద్వన్ద్వే = ద్వంద్వసమాసమందు, ఋః = ఋకారమునకు, రః = రేఫము, స్యాత్ = అగును. అనఁగా ద్వంద్వసమాసమందుఁ బూర్వపదమందున్న ఋకారంబునకు రేఫ మాదేశంబుగా నగునని తా. ఉ.—మాత్రా పితృబుద్ధి సంబోధిపుత్త్రిఁ గొలుతు ఇత్యాది. ఇచట నుత్తరసూత్రంబునందలి క్వచిత్తనునది యపకర్షింపఁబడుచున్నది గావున నీకార్యము వైకల్పికము.

సూ. క్వచి ద్గకారో వః. ౬౮

టీ. క్వచిత్ = ఒకానొకచోట, గకారః = గకారము, వః = వకారము, స్యాత్ = అగును. అనఁగా నాంధ్రమం దొకానొకచోట గకారంబునకు వకార మాదేశంబుగా నగునని తా. ఉ.—ప్రోగు, ప్రోవు, ఈగి, ఈవి, తోగ, తోవ ఇత్యాదులు. క్వచిత్తనుటవలన రేఁగు, వాఁగు, బాగు ఇత్యాదులయందును, పగాదియందును ద్విరుక్తంబునను గలుగదు.

సూ. స్వన్తా న్నామ్నగ కుజ్నో ర్బహువచనే. ౧౯

టీ. స్వన్తాత్ = సువర్ణాంతమైన, నామ్నః = ప్రాతిపదికముకంటె, బహువచనే=బహువచనము పరమగుచుండఁగా, నోః=నువర్ణమునకు, కుజ్ = కుజాదేశము, స్యాత్ =అగును. అనఁగాఁ గొన్ని యెడల నువర్ణాంతశబ్దములకు బహువచనము పరమగునపుడు నువర్ణంబునకుఁ గుజాదేశంబు గలుగునని తా. జకారం బిత్తు గావున బిందుపూర్వకత్వంబు. ఉ.—కొలను, కొలఁకులు, కెలను, కెలఁకులు, వలను, వలఁకులు, మ్రాను, మ్రాఁకులు ఇత్యాదులు. కా. ''కేషాంచిన్న్వన్తశబ్దానాం గుస్స్యాదుశ్చార్ధబిన్దుకః'' అనుటవలనఁ గొన్ని శబ్దంబులకు గుజాదేశంబగు. ఉ.—గోను, గోఁగులు, రేను, రేఁగులు. ఈయాదేశంబు సమాసమందునుం గలదు. ఉ.—గోఁగువార, రేఁగుచెట్టు ఇత్యాదులు.

సూ. క్వచి న్నులోపశ్చ. ౨౦

టీ. క్వచిత్ = ఒకానొకచోట, నులోపశ్చ = నువర్ణలోపమును, స్యాత్ =అగును. అనఁగాఁ గొన్ని యెడల నువర్ణాంతశబ్దములకు బహువచనము పరమగునపుడు నువర్ణమునకు లోపంబును వచ్చు నని తా. ఉ.—చేను, చేలు, పేను, పేలు, మీను, మీలు ఇత్యాదులు. ఇట్లు వేయి, వేలు, రేయి, రేలు ఇత్యాదులుం గలవు. క్వచిత్తనుటవలన మేను, మేనులు, కాను, కానులు, వీను, వీనులు ఇత్యాదులయందు నులోపంబు లేదు.

సూ. సలలో ర్బిన్దుయుతో డు ర్వా లులయోః. ౨౧

టీ. సలలోః=లకారముతోఁగూడిన లువర్ణమునకు, లులయోః=లుల వర్ణకములు పరము లగుచుండఁగా, బిన్దుయుతః = బిందువుతోఁగూడిన, డుః=డువర్ణకము, వా=వికల్పముగా, స్యాత్ =అగును. అనఁగా లకారసహితమైన లువర్ణకంబునకు లులవర్ణకంబులు పరములగునపుడు పూర్ణబిందువుతోఁగూడిన డువర్ణకంబు వికల్పంబుగా నాదేశంబగు నని తా. ఉ.—విల్లు,

విండులు, మ్రుల్లు, ముండులు, పల్లు, పండులు, విండులర్, ముండులర్, పండులర్, విల్లులు, ముల్లులు, పల్లులు ఇత్యాదులు. ఈయాదేశంబు రేల్లు, కల్లు ఇత్యాద్యనాపవిభక్తికాంతంబులకుఁ గలుగదు.

సూ. ఉల్లుగపి తయోర్గి పరతః. ౨౨

టీ. తయోః = అలులవర్ణకములు, పరతః = పరములగుచుండఁగా, ఉల్లుగపి=ఉకారలోపమును, స్యాత్=అగును. అనఁగా నా లులవర్ణకములు పరంబు లగునపుడు డువర్ణసంబంధి యుకారమునకు లోపంబు వికల్పంబుగా నగునని తా. ఉ.—విండ్లు, విండ్లర్, ముండ్లు, ముండ్లర్, పండ్లు, పండ్లర్ ఇత్యాదులు.

సూ. నిత్యం దారాదే శ్చ స్యా ల్లో ర్లులయో రురౌచ
✓ తత్ర స్తః. ౨౩

టీ. దారాదేః = అలుశబ్దము మొదలయినవానియొక్క, లోః=లువర్ణమునకు, లులయోః = లులవర్ణకములు పరములగుచుండఁగా, బిన్దుయుతః= బిందువుతోఁగూడిన, డుః = డువర్ణమును, ఉలుగపి = ఉకారలోపమును, నిత్యమ్=నిత్యముగా, స్యాత్ = అగును. తత్ర=ఆయాలుశబ్దము మొదలయిన వానియందుండెడు, లులయోః = లులవర్ణములకు, రురౌచ=రురవర్ణములును, స్తః=అగుచున్నవి. అనఁగా, అల్వాదిశబ్దంబుల లువర్ణంబులకు లులవర్ణకంబులు పరంబులగునపుడు బిందుసహితంబయిన డువర్ణంబును, ఆడువర్ణమందలి యుకారంబునకు లోపంబును, ఆయాల్వాదిశబ్దములయొక్క లులవర్ణకంబులకుఁ గ్రమముగా రురవర్ణకములును నిత్యముగా నగునని తా. ఉ.—అలు, అండ్రు, అండ్రర్, జవరాలు, జవరాండ్రు, జవరాండ్రర్, కోడలు, కోడండ్రు, కోడండ్రర్, చెల్లెలు, చెల్లెండ్రు, చెల్లెండ్రర్ ఇత్యాదులు.

సూ. రో లః. ౨౪

టీ. రః=రేఫమునకు, లః=లకారము, స్యాత్ = అగును. అనఁగా "డలటా ముదితాం తస్యచ వా లు"క్కను సూత్రముచేత ఏఱు, గోఱు ఇత్యాదిశబ్దంబుల రువర్ణమందున్నయుకారంబునకు లోపంబు వచ్చినపక్షమందా రేఫమున కలఘులకారం బాదేశంబగునని తా. ఉ.—ఏఱు, ఏళ్లు, గోరు, గోళ్లు ఇత్యాదులు. రేఫలకారంబులకును, లకారడకారంబులకు నభేదంబు గావున వానికి నీసూత్రంబుచేతనే యలఘులకారాదేశంబు. ఉ.—త్రాడు, త్రాళ్లు, తడి, తళ్లు, పాలు, పాళ్లు, అంబలి, అంబళ్లు ఇత్యాదులు.

సూ. డలటా ముదితాం తస్యచ వా లుక్. ౭౫

టీ. డలటామ్=డకారలకారటకారములయొక్క, తస్యచ=ఆరేఫము యొక్క యుకారమునకును. ఉదితామ్ = ఉకారేకారములకును, లుక్ = లోపము, వా=వికల్పముగా. స్యాత్=అగును. అనఁగా డకారలకారటకారముల యుకారేకారంబులకును, రేఫసంబంధి యగునుకారంబునకును లుల వర్ణకంబులు పరంబు లగునపుడు లోపము వికల్పముగా నగునని తా. ఉ.—త్రాడు, తాళ్లు, త్రాడులు, తడి, తళ్లు, తడులు, చాలు, చాళ్ళు చాలులు, అంబలి, అంబళ్లు, అంబలులు, చెట్టు, చెట్లు, చెట్టులు, జెట్టి, జెట్లు, జెట్టులు ఇత్యాదులు.

సూ. సలో లోశ్చ ౭౬

టీ. సలః=లకారముతోఁగూడిన, లోశ్చ=లువర్ణమునకును, లుక్ = లోపము, వా=వికల్పముగా, స్యాత్=అగును. అనఁగా లకారసహిత లువర్ణంబునకు లోపంబు వికల్పముగా నగునని తాత్పర్యము. ఉ.—పందిళ్వేసి. పందిళ్లువేసి, అంబళ్గాఁచి, అంబళ్లుగాఁచి ఇత్యాదులు.

సూ. ఔపవిభక్తికలీనా మిల్లు క్బహుళం తథైవ డుశ్చ స్యాత్.

టీ. ఔపవిభక్తికలీనాం=ఔపవిభక్తిక లివర్ణములకు, ఇల్లుక్=ఇకార లోపము, తథైవ=ఆప్రకారముగానే, డుశ్చ=డువర్ణమును, బహుళం=బహు

ళముగా, స్యాత్=అగును. అనఁగా నాపవిభక్తికయోగ్యములైన లివర్ణములను లులవర్ణకములు పరము లగునపు డికారంబునకు లోపంబును బూర్ణబిందు సహితంబైన డువర్ణంబును బహుళముగా వచ్చునని తా. ఉ.—రోఁకలి, రోఁకండ్లు, అటకలి, అటకండ్లు, గొడ్డలి, గొడ్డండ్లు ఇత్యాదులు. బహుళ గ్రహణముచేత పెండ్లిండ్లు అని. అనాపవిభక్తికములకును వచ్చును.

సూ. అపిసంయుక్తసమాప్తౌ భూయోఽన్తే లుః ప్రదృశ్యతే నామ్నామ్. ౭౮

టీ. నామ్నాం=ప్రాతిపదికములయొక్క, అన్తే=అంతమందు, లుః = లువర్ణకము,సంయుక్తసమాప్తౌఽపి=సంయుక్తమయి ముగిసినదైనను,భూయః= మఱియు, ప్రదృశ్యతే = కానంబడుచున్నది. అనఁగా నామంబులకడపట మున్ను సంయుక్తంబై ముగిసినదైనను లువర్ణకంబు మఱలఁ గానఁబడుచున్న దని తా. ఉ.—మొసళ్లులు, నెమళ్లులు, ముండ్లులు, నీళ్లులు ఇత్యాదులు. ప్రదృశ్యతే అనుటవలన నీప్రయోగ మప్రసిద్ధం బనుశంకవలదని భావము. కా. "సమాప్తవర్ణకాః కేచి ద్దృశ్యే పునరపి శ్రుతాః" అనుటవలన, కోడండ్రులయందుఁ గలిపికోలుతనము ఇత్యాదులు.

సూ. కేషాంచి దుదన్తానాం నేతివిభక్తౌ పునో లుక్స్యాత్.

టీ. కేషాంచిత్=కొన్నియయిన, ఉదన్తానాం=ఉకారాన్తశబ్దములకు, నేతివిభక్తౌ=న అనువిభక్తిపరమగుచుండఁగా, ఉనః=ఉన్ అనుదానికి, లుక్= లోపము, స్యాత్=అగును. అనఁగా నుకారాంతంబు లగుకొన్నిశబ్దంబులకు, న అనుసప్తమీవిభక్తి పరమగునపుడు నామాంతమందున్న యుకారంబునకును విభక్త్యాదియందున్న నకారంబునకును లోపంబు గలుగునని తా. ఉ.— చోటునన్, చోటన్, మీఁదునన్, మీఁదన్, ఊరునన్, ఊరన్, క్రిందు నన్, క్రిందన్ ఇత్యాదులు. కేషాంచిత్తనుటవలన ఉకారరూపాపవిభక్తి మంతంబులకు వచ్చునుగాని, కొంగున, వైపున, వీఁపున ఇత్యాదులందురాదు.

సూ. ఔపవిభక్తికనామ్నా మత్వం స్యాత్సప్తమీ తృతీయార్థే ౮౦

టీ. ఔపవిభక్తికనామ్నాం= ఔపవిభక్తికాంతములైనప్రాతిపదికములకు, సప్తమీతృతీయార్థే-సప్తమీ=సప్తమ్యర్థమందును, తృతీయార్థే = తృతీయార్థమందును, అత్వం = అత్వము, స్యాత్ = అగును. అనఁగా ఔపవిభక్తికాంతంబు లగునామంబులకు సప్తమ్యర్థతృతీయార్థములయం దత్వంబువచ్చునని తా. ఉ.—మింటన్, పంటన్, కంటన్, వింటన్, నీటన్, చేతన్ ఇత్యాదులు.

సూ. అనుతాం స్త్రియాం సమానాం సర్వస్య స్త్రీసమస్యచ సులోపః. ౮౧

టీ. అనుతాం=ఉకారాంతములు కాని, సమానాం=తత్సమములయిన, స్త్రియాం=స్త్రీలింగశబ్దములకు, సర్వస్య = సమస్తమైన, స్త్రీసమస్యచ = స్త్రీసమములకును, సులోపః=సుప్రత్యయలోపము, స్యాత్=అగును. అనఁగా నుకారాంతవ్యతిరిక్తంబులును, సంస్కృతప్రాకృతసమంబులు నగు స్త్రీలింగశబ్దంబులకును, స్త్రీసమంబులైనసమస్తదేశ్యశబ్దంబులకును సులోపంబుగలుగునని తా. ఉ.—అంబ, రమ, గౌరి, వాణి, జడ, రాణి, లచ్చి, గోద, మేడ, తావి, మోవి, ఊరు ఇత్యాదులు.

సూ. ఏదన్తతాచ నామ్నా మన్యతరస్యా మియాన్తానామ్.

టీ. ఇయాన్తానాం=ఇయాంతములైన, నామ్నాం=ప్రాతిపదికములకు, అన్యతరస్యాం=వికల్పముగా, ఏదన్తతాచ = ఏకారాంతత్వమును, స్యాత్= అగును. అనఁగా ఇయాంతంబులగుశబ్దంబుల ఇయ అనుదాని కేకారాదేశంబును, చకారమువలన నికారంబునకు లోపంబును వికల్పముగా నగునని తా. ఉ.—విడియము, విడెము, విడ్యము, ముత్తియము, ముత్తెము, ముత్యము, కడియము, కడెము, కడ్యము, మిరియము, మిరెము, మిర్యము, కన్నియ, కన్నె,

కన్నఱ్ఱ, వన్నియ, వన్నె, వన్నఱ్ఱ ఇత్యాదులు. చకారమువలన ముద్దియ,సంది యము, తలియ ఇత్యాదులయం దీకార్యంబు గలుగదు.

సూ. వికృతౌ సర్వే శబ్దాః క్లీబసమాః స్త్రీసమాశ్చ నాన్యే స్యుః ౮౩

టీ. వికృతౌ=ఆంధ్రమందు, సర్వే=సమస్తములైన, శబ్దాః=శబ్దములు, క్లీబసమాః=నపుంసకసమములు, స్త్రీసమాశ్చ=స్త్రీసమములునుగా, స్యుః = అగును. అన్యే=ఇతరములు, నస్యుః=కలుగివు. అనఁగా దేశ్యభాషయం దన్ని శబ్దంబులు నపుంసకలింగసమములును, స్త్రీలింగసమములునుగా నుండును. పుంలింగసమములు లేవు. తద్భవమందు చంగురుఁ డిత్యాదిపుంసమములును గల వని తా. వికృతిపుంసమంబు లేకాదిగణంబులోఁ జేరినవని యెఱుంగునది.

సూ. క్లీబసమా అమహద్వత్. ౮౪

టీ. క్లీబసమాః=నపుంసకసమములు, అమహద్వత్=అమహచ్ఛబ్దంబుల వలె, స్యుః=అగును. అనఁగా నపుంసకసమములగు దేశ్యశబ్దంబులు అమహచ్ఛబ్దంబులవలె ముపర్ణాంతంబులుగా నుండునని తా. ఉ.—అందము, చందము, గుజ్జము, పల్లము.

సూ. స్త్రీవత్స్యుః స్త్రీసమాః. ౮౫

టీ. స్త్రీసమాః=స్త్రీసమములు, స్త్రీవత్ = స్త్రీలింగములవలె, స్యుః = అగును.అనఁగా స్త్రీసమంబు లగు దేశ్యశబ్దంబులు తత్సమస్త్రీలింగసమములుగా నగు నని. తా. ఉ.—గోడ, మేడ, తాడి, బావి, మోవి, మూఁపు, తాఁపు, నేల, నవలా ఇత్యాదులు.

సూ. సమాస్తు సమాః. ౮౬

ఇతి శ్రీసకలభాషావాగనుశాసన
నన్నయభట్టవిరచితాన్ధ్రశబ్దచిన్తామణౌ
తృతీయోఽజన్తపరిచ్ఛేదః.

టీ. సమాస్తు=తత్సమములు, సమాః=సమానలింగములుగలవిగా, స్యుః= అగును. అనఁగాఁ దత్సమశబ్దంబులు ప్రకృతితోఁడ సమానమయినలింగముగలవిగా నుండు నని తా. ఉ.—రాముఁడు, సీత, రఘుకులము, జముఁడు, జడ, కారము ఇత్యాదులు.

ఇది శ్రీసకలభాషావాగనుశాసన నన్నయభట్టారకప్రణీతంబైన యాంధ్రశబ్దచింతామణియందు మూఁడవదగు నజంతపరిచ్ఛేదము.

---

# హలన్తపరిచ్ఛేదము.

సూ. ప్రథమైకవచనతుల్యం సర్వత్ర హలన్త మగుణవత్ప్రభృతి. ౧

టీ. సర్వత్ర=అంతటను, అగుణవత్ప్రభృతి=గుణవదాదివ్యతిరిక్తమైన, హలన్తమ్=హలంతశబ్దము, ప్రథమైకవచనతుల్యమ్-ప్రథమైకవచన=సంస్కృత ప్రథమైకవచనముతోడ, తుల్యమ్ = సమానము. భవేత్ = అగును. అనఁగా సంస్కృతప్రథమైకవచనము తెనుఁగునం దేశబ్దములకుఁ బ్రాతిపదికం బగుచున్నదో, అట్టిహలంతశబ్దంబు లగుణవద్గణ మని తా. ఉ.—కకుప్, దిక్, దృక్, ఉపానత్ ఇత్యాదులు.

సూ. గుణవద్గణో ద్వితీయైకవచనతుల్యో భవేద్వికృతౌ. ౨

టీ. వికృతౌ=ఆంధ్రమందు, గుణవద్గణః = గుణవద్గణము, ద్వితీయైకవచనతుల్యః-ద్వితీయైకవచన = సంస్కృతద్వితీయైకవచనముతోడ, తుల్యః= సమానము, భవేత్=అగును. అనఁగాసంస్కృతద్వితీయైకవచనము తెనుఁగునం దేశబ్దములకుఁ బ్రాతిపదికం బగుచున్నదో, అట్టిహలంతశబ్దములు గుణవద్గణ మని తా. ఉ.—గుణవన్తమ్, సుహృదమ్, వేదవిదమ్, ఋత్విజమ్, విద్వాంసం, అనడ్వాహం, శ్వానం, పురం ఇత్యాదులు.

సూ. ద్విత్వోత్వే సర్వహలాం హ్రస్వాత్. 3

టీ. హ్రస్వాత్ = హ్రస్వముకంటెఁ బరములయిన, సర్వహలాం = సమస్తహల్లులకు, ద్విత్వోత్వే=ద్విత్వోత్వములు, స్తః=అగుచున్నవి. అనఁగా గుణవద్గణవ్యతిరిక్తములైన శబ్దాంతములందు హ్రస్వంబుకంటెఁ బరంబులైన

హల్లులకెల్ల ద్విత్వోత్వంబులు వచ్చునని తా. ఉ.—కకుప్పు, దిక్కు,దృక్కు, ఉపానత్తు ఇత్యాదులు. వీనికి సు లోపంబు మీఁదఁ జెప్పఁబడును.

సూ. ద్విత్వన్తు దీర్ఘతో బహుళమ్. ౪

టీ. దీర్ఘతః=దీర్ఘముకంటెఁ బరములైన హల్లులకు, ద్విత్వన్తు=ద్విత్వము, బహుళం=తఱచుగా, స్యాత్=అగును. అనఁగా దీర్ఘంబుకంటెఁ బరంబులైన హల్లులకు ద్విత్వంబు తఱచుగాను నుత్వంబు నిత్యంబుగా వచ్చునని తా. ఉ.—వాకు, వాక్కు, రాట్టు ఇత్యాదులు.

సూ. అగుణవతాం సర్వహాలాం సో ర్లోపః. ౫

టీ. అగుణవతాం=గుణవద్గణవ్యతిరిక్తములయిన, సర్వహాలాం=సమస్త హాలంతశబ్దములయొక్క, సోః = సుప్రత్యయంబునకు, లోపః=లోపము, స్యాత్=అగును. అనఁగా గుణవద్గణవ్యతిరిక్తంబులైన హాలంతశబ్దముల ప్రథమైకవచనంబునకు లోపంబు వచ్చునని తాత్పర్యము.

సూ. గుణవతాం డుమూ ప్రాగ్వత్ ౬

టీ. గుణవతాం = గుణవద్గణశబ్దములకు, డుమూ=డుమువర్ణకములు, ప్రాగ్వత్=మునుపటివలె నగుచున్నవి. అనఁగా గుణవద్గణశబ్దంబులకు మునుపటివలె మహచ్ఛబ్దంబులకు డువర్ణకంబును, అమహచ్ఛబ్దంబులకు మువర్ణకంబును వచ్చునని తా. ఉ.—గుణవంతుఁడు, సుహృదుఁడు, వేదవిదుఁడు, ఋత్విజుఁడు, విద్వాంసుఁడు, అనడ్వాహము, శ్వానము, పురము ఇత్యాదులు. ఇచ్చట, "అన్యేషాంచ వా లుగంతస్య" అను వక్ష్యమాణసూత్రము చేత మకారంబునకు లోపంబు గలుగుచున్నదని యెఱుంగునది.

సూ. ఆత్మన ఇమనన్తానాం డా వా. ౭

టీ. ఆత్మనః = ఆత్మన్ శబ్దమునకు, ఇమనన్తానాం=ఇమన్నంతములకును, డా=డాప్రత్యయము, వా=వికల్పముగా, స్యాత్ = అగును. అనఁగా నాత్మన్శబ్దంబునకును, ఇమనిచ్ప్రత్యయాంతశబ్దంబునకును, డాప్రత్యయంబు

వికల్పంబుగా వచ్చునని తా. ఈప్రత్యయము మువర్ణకమువలెఁ బ్రథమైక వచనమున కాదేశంబుగా నితరవిభక్తులయం దాగమంబుగావచ్చును. డకారం బిత్తుగావున దానికి లోపంబును, ప్రత్యయంబు డిత్తుగావున టి లోపంబును, "దీర్ఘాణా" మిత్యాదిసూత్రముచేత హ్రస్వంబును గలుగును. ఉ.—అత్మ, అత్మలు, మహిమ, మహిమలు,గరిమ, గరిమలు ఇత్యాదులు. డాప్రత్యయంబు లేనిపక్షమందు "అన్యేషాంచ వాలుగంతస్య" అను సూత్రముచేత నకారంబు నకు లోపంబువచ్చును. ఉ.—అత్మము, మహత్త్వవివక్షయందు, అత్ముఁడు, మహిమము, గరిమము ఇత్యాదులు.

సూ. డు స్స్యా త్సదా రాజ్ఞః. ౮

టీ. రాజ్ఞః = రాజన్ శబ్దమునకు, డుః=డుప్రత్యయము, సదా=నిత్యముగా, స్యాత్=అగును. అనఁగా రాజన్శబ్దంబునకు డుప్రత్యయంబు నిత్యంబుగా వచ్చునని తా. ఈప్రత్యయము డాప్రత్యయమువలెనే యని యెఱుంగునది. ఉ.—రాజు, రాజులు ఇత్యాదులు.

సూ. సాన్తా దపయః ప్రభృతేః స్లోపః. ౯

టీ. అపయః ప్రభృతేః = పయోగణవ్యతిరిక్తమైన, సాన్తాత్=సకారాంతశబ్దముకంటెఁ బరమందు, స్లోపః = సకారలోపము, స్యాత్=అగును. అనఁగాఁ బయోగణవ్యతిరిక్తసకారాంత శబ్దాంతమందున్న సకారంబునకు లోపంబు వచ్చు నని తా. ఉ.—తేజము, యశము, మనము,శిరము, ధనువు, జటాయువు ఇత్యాదులు. ఇచట నుత్తరసూత్రమందలి "వా" అనునది యపకర్షింపఁబడుటవలన నీకార్యంబు వైకల్పికము గావున సకారలోపము లేని పక్షమందు ద్విత్వోత్వములు రాఁగా, తేజస్సు, యశస్సు, మనస్సు, శిరస్సు, ధనుస్సు అనియును, "ద్విత్వన్తు దీర్ఘతో బహుళ" మనుబహుళగ్రహణమువలనను, మనసు, సదసు శిరసు అనియును రూపంబులగు.

సూ. అన్యేషాం చ వా లుగన్తస్య. ౧౦

టీ. అన్యేషాంచ=ఇతరశబ్దములయొక్కయు, అన్తస్య=అంత్యవర్ణము నకు, లుక్=లోపము, వా=వికల్పముగా, స్యాత్=అగును. అనఁగా సకారాంతశబ్దములకంటె నన్యంబులగు మఱికొన్ని హలంతశబ్దంబుల యంత్య వర్ణంబునకు లోపంబు వికల్పంబుగా నగు నని తా. ఉ.—జగము, జగత్తు ఇత్యాదులు. చకారమువలన నంత్యహల్లుకంటెఁ బూర్వంబైన యచ్చున కజంతరంబును వచ్చును. ఉ.—పషము ఇత్యాది. ఈహల్లోపము గొన్ని యెడల నిత్యంబు.

సూ. ప్రాకృతభవ సంస్కృతభవ సంస్కృతవ త్ప్రాకృతభవ వికృతిభవాః. ౧౧

టీ. ప్రాకృతభవవికృతిభవాః - ప్రాకృతభవ=ప్రాకృతమందుఁ బుట్టిన, వికృతిభవాః = తెనుఁగునందు పుట్టినశబ్దములు, ప్రాకృతభవసంస్కృతభవ సంస్కృతవత్ - ప్రాకృతభవవత్ = ప్రాకృతభవములవలె, సంస్కృతభవవత్ =సంస్కృతభవములవలె, సంస్కృతవత్=సంస్కృతమువలె, స్యుః=అగును. అనఁగాఁ బ్రాకృతభాషవలనఁ బుట్టిన తెనుఁగుశబ్దములు ప్రాకృతదేశీయసమములును, సంస్కృతభవప్రాకృతసమములును, సంస్కృతసమప్రాకృతసమములునై యుండునని తా. ఉ.—అంబరము, జముఁడు అహో ఇత్యాదులు.

సూ. వ్యతిరిక్తా భూయాంసః. ౧౨

టీ. వ్యతిరిక్తాః=ఇతరములయినతద్భవములు, భూయాంసః=పెక్కులై, సన్తి=ఉన్నవి. అనఁగా వర్ణాగమవర్ణలోపంబులచేత నించుకవికారంబు నొందిన ప్రాకృతశబ్దంబులు ప్రాకృతభవవ్యపదేశంబులై పెక్కులు గానం బడుచున్న వని తా. ఉ.—కుబ్జః, కుజ్జో, కుజ్జు, సింహః, సింఘో, సింగము, లాక్షా, లక్ఖా, లక్క, వటుః, వడు, వడుగు, ఋక్షం, రిక్ఖం, రిక్క ఇత్యాదులు.

సూ. వ్యతిరిక్తా స్సమ్ప్రదాయతో వేద్యాః. ౧౩

టీ. వ్యతిరిక్తాః = ఇతరములు, సమ్ప్రదాయతః=శిష్టోపదేశపరంపర వలన, వేద్యాః=ఎఱుఁగఁదగినవి. అనఁగా సంస్కృతభవంబులును, దేశ్యంబులును, లింగభేదాది విశేషంబులును, సంప్రదాయవేద్యము లని తా. ఉ.— చందురుఁడు, సంద్రము ఇత్యాదిశబ్దంబులు సంస్కృతభవంబులు. అందు గోద ఇత్యాదులు స్త్రీలింగంబులు. చందము, అందము ఇత్యాదులు నపుంసకలింగంబులు.

సూ. దేశ్యా దస్మ ద్యుష్మచ్ఛబ్దా త్సుజసో ర్నుమూ వురూచ స్తః. ౧౪

టీ. దేశ్యాత్=దేశ్యములయిన, అస్మద్యుష్మచ్ఛబ్దాత్=అస్మద్యుష్మచ్ఛబ్దములకంటెఁ బరములయిన, సుజసోః=ప్రథమైకవచన బహువచనములకు, నుమూ=ను ము అనునవియును, వురూచ=వు రు అనునవియును, స్తః=అగుచున్నవి. అనఁగా దేశ్యాస్మచ్ఛబ్దంబైన నా అనుదాని ప్రథమైకవచన ప్రథమాబహువచనములకుఁ గ్రమముగా, ను, ము అనువర్ణకములు వచ్చును. దేశ్యయుష్మచ్ఛబ్దంబయిన నీ అనుదాని ప్రథమైకవచన ప్రథమాబహువచనములకుఁ గ్రమముగా, వు, రు అనువర్ణకములు వచ్చునని తా. ఉ.— నేను, మేము, నీవు, మీరు, "ప్రథమాయా మేదస్మదః" అని యస్మచ్ఛబ్దంబున కేత్వంబును "ఏతయోర్బహుత్వేమః" అని బహువచనమందు మకారంబును, మీఁదఁ జెప్పంబడఁగలవు. యుష్మచ్ఛబ్దబహువచనమందు, మీరలు అనియు నొకరూపంబు గలదు.

సూ. న్నుమ్మూ హ్రస్వ శ్చాదే రమి శసిచ. ౧౫

టీ. అమి=ద్వితీయైకవచనమునకు, శసిచ=ద్వితీయాబహువచనమునకు, న్నుమ్మూ=న్ను మ్ము అనునవి, స్తః=అగుచున్నవి. ఆదేః=మొదటిదానికి, హ్రస్వశ్చ=హ్రస్వమును, స్యాత్=అగును. అనఁగా నా, నీ శబ్దంబుల ద్వితీయైక

వచనమునకు న్ను అనువర్ణకమును, ద్వితీయాబహువచనమునకు మ్ము అను వర్ణకమును వచ్చును. ముం దున్నదీర్ఘమునకు హ్రస్వంబును వచ్చునని తా. ఉ.—నన్ను, మమ్ము, నిన్ను, మిమ్ము ఇత్యాదులు.

సూ. అన్యతరలుక్చ యుక్తస్య. ౧౬

టీ. యుక్తస్య = సంయుక్తముయొక్క, అన్యతరలుక్చ = రెంటిలో నొకదానికి లోపమును, స్యాత్=అగును. అనఁగా ద్విత్వయుక్తములైన న్ను, మ్ము అనువర్ణములలో రెంటిలో నొకవర్ణమునకు లోపము వికల్పంబుగా వచ్చునని తా. ఉ.—నను, మము, నిను, మిము ఇత్యాదులు.

సూ. కి ర్న జసః. ౧౭

టీ. జసః=షష్ఠీవిభక్తికి, కిః=కివర్ణకము, న=లేదు. అనఁగా షష్ఠీవిభక్తికిఁ గివర్ణకంబు రాదని తా. ఉ.—నాకు, మాకు, నీకు, మీకు "ఇతాం జసః కిశ్చ" అనుసూత్రముచేత యుష్మచ్ఛబ్దంబునకుఁ గివర్ణకంబు రాఁగా నది దీనిచేత నిషేధింపఁబడినది.

సూ. ప్రథమాయా మే దస్మదః. ౧౮

టీ. ప్రథమాయామ్=ప్రథమావిభక్తి పరమగుచుండఁగా, అస్మదః = అస్మచ్ఛబ్దమునకు, ఏత్=ఏకారాదేశము, స్యాత్=అగును. అనఁగా నస్మచ్ఛబ్దంబునకుఁ బ్రథమావిభక్తి పరమగునపు డేకారం బంతాదేశంబుగా వచ్చునని తా. ఉ.—నేను, మేము. సర్వాదేశంబని కొంద ఱంగీకరింతురు. ఉ.—ఏను, ఏము. యుష్మచ్ఛబ్దంబునకును ఈవు, ఈరు అనురూపంబులు గలవు.

సూ. ఏతయో ర్బహుత్వే మః. ౧౯

టీ. ఏతయోః=ఈరెంటికిని, బహుత్వే=బహువచనము పరమగుచుండఁగా, మః=మకారము, స్యాత్=అగును. అనఁగా నీయస్మద్యుష్మచ్ఛబ్దంబులకు బహువచనము పరమగునపుడు మకారం బాదేశంబుగా వచ్చునని తా.

ఉ.—మేము, మమ్ము, మాచేత, మాకొఱకు, మీరు, మిమ్ము, మీచేత, మీకొఱకు ఇత్యాదులు.

సూ. హ్రస్వే టాదౌ నమవాగ్ద్వయవ ద్వచనద్వయేఽన్యయో రాత్తా. ౨౦

టీ. ఆత్తా=ఆత్తన్శబ్దము, టాదౌ = తృతీయాదివిభక్తి పరమగునపుడు, హ్రస్వే = హ్రస్వముగలుగఁగా, వచనద్వయే = రెండువచనములయందు, నమవాక్=నకార మకారములు గలదిగా, స్యాత్=అగును. అన్యయోః = ఇతరవిభక్తులయందు, ద్వయవత్ = అస్మద్యుష్మచ్ఛబ్దంబులవలె, స్యాత్ = అగును. అనఁగా దేశ్యాత్మక శబ్దంబయిన తా అనునది తృతీయ మొదలగు విభక్తి పరమగునపుడు హ్రస్వమును బొంది, ఏకవచనమందు నకారంబు గలదిగా బహువచనమందు మకారంబు గలదిగా నగును. ప్రథమా ద్వితీయలు పరములగునపు డేకవచనమం దస్మచ్ఛబ్దంబువలె బహువచనమందు యుష్మచ్ఛబ్దంబువలె నగునని తాత్పర్యము. ఉ.—తాను, తారు, తన్ను, తను, తమ్ము, తము, తనచేతన్ ఇత్యాదులు. ఇచట "ద్వయవత్" అను సామాన్యోక్తిచేతఁ దాము అనియును రూపంబు గలదు.

సూ. భూమ్న ఉభయార్థవాచీ యః కశ్చి ద్భవతి నిత్యబహువచనః, తస్యజసో ము శసో లః. ౨౧

టీ. భూమ్నః=తెలుచుగా, ఉభయార్థవాచీ = యుష్మదస్మదర్థకమైన, నిత్యబహువచనః=నిత్యబహువచనాంతమైన, యః=ఏ, కశ్చిత్ = ఒకానొక శబ్దము, భవతి=కలదో, తస్య=దానియొక్క, జసః=ప్రథమాబహువచనమునకు, ము=ముపర్ణకమును, శసః = ద్వితీయాబహువచనమునకు, లః=లవర్ణకమును, స్యాత్=అగును. అనఁగా యుష్మదస్మదుభయాతిరిక్తంబై తదర్థవాచకమై నిత్యబహువచనాంతమైన మన యను దేశ్యశబ్దం బేదిగలదో, దాని ప్రథమాబహువచనమునకు ముపర్ణకంబును, ద్వితీయాబహువచనంబునకు లవర్ణకంబును వచ్చునని తాత్పర్యము. ఉ.—మనము, మనలన్.

సూ. ప్రాగ్వత్సర్వం భిసాదికే౽న్యత్ర. ౨౨

టీ. భిసాదికే=తృతీయాబహువచనము మొదలుగాఁగల, అన్యత్ర = ఇతరవిభక్తి పరమగునపుడు, సర్వమ్=సమస్తమును, ప్రాగ్వత్=మునుపటివలె, స్యాత్=అగును. అనఁగాఁ తృతీయాబహువచనాదివిభక్తి పరంబగునపుడు సర్వంబును యుష్మదస్మచ్ఛబ్దవత్తుగా నగునని తాత్పర్యము. ఉ.—మనచేత, మనకొఱకు, మనవలన ఇత్యాదులు.

సూ. కవిభల్లటైః క్రియాణాం నామ్నాంచ ఉల్లోప ఇష్యతే హ్యేషు, ప్రథమైకవచనమాత్రే వికృతౌ నాన్తాదయో౽పి కథ్యన్తే. ౨౩

టీ. వికృతౌ= ఆంధ్రమందు, కవిభల్లటైః=కవిభల్లటులచేత, క్రియాణాం=క్రియాపదములకును, నామ్నాంచ=ప్రాతిపదికములకును, ఉల్లోపః = ఉకారలోపము, ఇష్యతేహి=కోరఁబడుచున్నదిగదా. ఏషు=ఈలోపస్థలములందు, ప్రథమైకవచనమాత్రే=ప్రథమైకవచనమాత్రమందు, నాన్తాదయో౽పి=నకారాంతాదులును, కథ్యన్తే=చెప్పఁబడుచున్నవి. అనఁగాఁ గవిభల్లటులనియెడు పురాతనలాక్షణికులచేతఁ దెనుఁగునందుఁ గ్రియాపదంబులయు, నామంబులయు నుకారంబునకు లోపం బంగీకరింపఁబడుచున్నది. అట్టిలోపప్రదేశములయందు నామంబులయందు ద్విత్వంబులైన నకారాంతాదిశబ్దములు ప్రథమైకవచనమందే కానంబడుచున్నవని తాత్పర్యము. హిశబ్దము ప్రయోగప్రసిద్ధిని దెలియంజేయుచున్నది. ఉ.—చూడర్జునులు, పత్తుర్మనులు, సేవింతుర్ రాముని, కన్దైఱచి, చన్గుడిచి ఇత్యాదులు. ఆదిశబ్దముచేత లాంతాదులును గ్రహింపఁబడు. ఉ.—కల్దాఁవి, విల్బూని, పేర్వాడి, గోర్గోపి ఇత్యాదులు.

సూ. ఇదమదసేతద్యత్తచ్ఛబ్దా శ్శబ్దాన్తరాన్వయే బహుళమ్, హ్రస్వం ప్రపద్య దీర్ఘా ద్విత్వముపర్యక్షరస్య జనయన్తి.

టీ. శబ్దాన్తరాన్వయే=మఱియొకశబ్దముతో నన్వయము గలుగుచుండఁగా, దీర్ఘాః=దీర్ఘాంతములైన, ఇదమదసేతద్యత్తచ్ఛబ్దాః=ఇదమదసేతద్యత్తచ్ఛబ్దార్థములయిన, ఈ, ఏ, ఆ అనుశబ్దములు, బహుళం = బహుళముగా, హ్రస్వమ్=హ్రస్వమును, ప్రపద్య=పొంది, ఉపర్యక్షరస్య=మీఁదియక్షరమునకు, ద్విత్వమ్=ద్విత్వమును, జనయన్తి = పుట్టించుచున్నవి. అనఁగా ఇదమ్, అదస్, ఏతత్ వీనికి దేశ్యశబ్దంబు ఈ అనుశబ్దమును, యత్ అనుదాని దేశ్యశబ్దంబు ఏ అనుశబ్దంబును, తత్ అనుదాని దేశ్యశబ్దంబు ఆ అనుశబ్దంబును, మఱియొకశబ్దంబుతో నన్వయించునపుడు తాము హ్రస్వమును బొంది మీఁదివర్ణమునకు బహుళముగా ద్విత్వమును బుట్టించుచున్నవని తా. ఉ.—ఈదేశము, ఇద్దేశము, ఏదేశము, ఎద్దేశము, ఆదేశము, అద్దేశము, ఆకాలము, అక్కాలము, ఏయమరులు, ఎయ్యమరులు ఇత్యాదులు. బహుళగ్రహణముచేత శబ్దాంతరాన్వయము లేనిదైనను ద్విత్వము. ఉ.—ఏది, ఎద్ది, ఇది, ఇద్ది, అది, అద్ది ఇత్యాదులు. కా. "ఊష్మరేఫౌ పరిత్యజ్య ద్విత్వం సర్వహలాం మతమ్" అనుటవలన, ఈకార్యము శ ష స హ రేఫ ఋకారంబులు పరము లగునపుడు లేదు. ఉ.—ఆషణ్ముఖుఁడు, ఆశంకరుఁడు, ఆసేన, ఆహయము, ఆరాజు, ఆఋషి ఇత్యాదులు. సంయుక్తంబునకు లేదు. ఉ.—ఆప్రోలు, ఆత్రోవ, ఆస్వర్గము.

సూ. దిస్స్యాత్సమ్బన్ధార్థే సర్వస్మాత్. ౨౫

టీ. సర్వస్మాత్=సమస్తశబ్దముమీఁద, సమ్బన్ధార్థే=సంబంధార్థమందు, దిః=దివర్ణకము, స్యాత్=అగును. అనఁగా సమస్తశబ్దంబులమీఁదను సంబంధార్థమందు, దివర్ణకంబు వచ్చునని తా. ఉ.—రాజుది, బంటుది ఇత్యాదులు.

సూ. యుష్మదస్మదాత్మభ్యః, ద్వితివర్ణకః. ౨౬

టీ. యుష్మదస్మదాత్మభ్యః=యుష్మదస్మతాత్మన్ఛబ్దములమీఁద, ద్వితివర్ణకః=దు అనువర్ణకము, స్యాత్=అగును. అనఁగా దేశ్యయుష్మదస్మదాత్మన్ఛబ్దంబులైన, నా, నీ, తా అనువానిమీఁద సంబంధార్థమందు దువర్ణకంబు

వచ్చునని తా. ఉ.—నాదుసొమ్ము, నీదుకీర్తి, తనదుమహిమ ఇత్యాదులు. "దిస్యా" త్తనుపూర్వసూత్రమందు "సర్వస్మా" త్తనుటవలన దివర్ణకంబు వీనికి నొకపక్షంబున వచ్చును. ఉ.—నీది, నాది, తనది ఇత్యాదులు.

సూ. అ ఇ ఉ స్త్రీవిషయాః. ౨౭

టీ. అ ఇ ఉ=అకారఇకారఉకారములు. స్త్రీవిషయాః = స్త్రీలింగ ద్యోతకములు, స్యుః=అగును. అనఁగా అ ఇ ఉ అనువర్ణకములు లోకప్రసిద్ధవ్యావహారిక నామాంతమందు వర్తించుచున్నవని తా. ఉ. గౌర, గౌరి, గౌరు, లచ్చ, లచ్చి, లచ్చు ఇత్యాదులు.

సూ. త్వార్థే తనశ్చ వికృతౌ స్యాత్. ౨౮

టీ. వికృతౌ=ఆంధ్రమందు, త్వార్థే=త్వప్రత్యయార్థమందు,తనశ్చ= తనవర్ణకము, స్యాత్=అగును. అనఁగాఁ దెనుఁగునందుఁ ద్వప్రత్యయార్థంబు నందుఁ దనవర్ణకంబు వచ్చు నని తా. ఉ.—పెద్దతనము, పిన్నతనము, దొర తనము ఇత్యాదులు.

సూ. నామ్నగ కవర్ణకస్స్యా త్స్వార్థే స్యా దుత్వ మపి పరే తస్మిన్. ౨౯

టీ. నామ్నః=ప్రాతిపదికముమీఁద, స్వార్థే=స్వార్థమందు, కవర్ణకః= కవర్ణకము, స్యాత్=అగును. తస్మిన్=ఆకవర్ణకము, పరేసతి=పరమగుచుండఁగా, ఉత్వమపి = ఉకారమును, స్యాత్=అగును. అనఁగాఁ బ్రాతిపదికంబు మీఁద స్వార్థమందుఁ గవర్ణకంబు వచ్చునని తా. ఉ.—వెలఁది, వెలఁదుక, నెలఁత, నెలఁతుక, పొలఁతి, పొలఁతుక ఇత్యాదులు.

సూ. చు రితి క్రియాపదానాం సర్వేషాం వర్తమానకాలే స్యాత్. 30

టీ. సర్వేషాం=సమస్తములయిన, క్రియాపదానాం=క్రియాపదములకు, వర్తమానకాలే=వర్తమానకాలమందు, చురితి=చు అని,స్యాత్=అగును.

అనఁగా సమస్తములయిన క్రియలకు వర్తమానార్థమందు చువర్ణకంబువచ్చు నని తా. ఉ.—జయించుచున్నాఁడు, కొట్టుచున్నాఁడు, చేయుచున్నాఁడు, జయించుచు, గెలుచుచు ఇత్యాదులు.

సూ. ప్రతిషేధవాచినాం నిః. ౩౧

టీ. ప్రతిషేధవాచినాం = వ్యతిరేకమును జెప్పునట్టి క్రియాపదములకు, నిః=నివర్ణకము,స్యాత్ =అగును.అనఁగా వ్యతిరేకార్థకములైన క్రియాపదములకు నివర్ణకంబు వచ్చునని తాత్పర్యము. ఉ.—జయింపనివాఁడు, గెలువనివాఁడు, కొట్టనివాఁడు, చేయనివాఁడు ఇత్యాదులు.

సూ. భూతార్థానాం తు నః క్రియాణాం స్యాత్. ౩౨

టీ. భూతార్థానాం=భూతార్థకములైన, క్రియాణాంతు=క్రియాపదములకయితే, నః=నవర్ణకము, స్యాత్ = అగును. అనఁగా భూతార్థకములైన క్రియావిశేషణములకు నవర్ణకంబువచ్చునని తాత్పర్యము. ఉ.—జయించినవాఁడు, గెలిచినవాఁడు, కొట్టినవాఁడు, చేసినవాఁడు ఇత్యాదులు.

సూ. కర్మాదేః కర్తృత్వం ప్రథమాచ నవర్ణకశ్చ తద్వత్స్యాత్.

టీ. కర్మాదేః=కర్మాదికి, కర్తృత్వం = కర్తృత్వమును, ప్రథమాచ= ప్రథమయును, నవర్ణకశ్చ=నవర్ణకమును, తద్వత్ =దానివలె, స్యాత్ =అగును. అనఁగా విశేషణంబు లగు క్రియలకుఁ గర్తృత్వంబు వచ్చును. వాస్తవిక కర్తృవాచకంబుమీఁదఁ బ్రథమ వచ్చును. భూతార్థకక్రియాజన్యవిశేషణములకు నవర్ణకంబు మునుపటివలె వచ్చునని తాత్పర్యము.ఉ.—నీవు నుతించినరాజు, నీచేత నుతింపఁబడినరాజని యర్థము. ఇచ్చోట నుతియందుఁ గర్మంబైనరాజునకుఁ గర్తృత్వం బతిదేశించుటంజేసి పద్వానుబంధంబు లేదయ్యె. వాస్తవికకర్తృవాచకపదంబుమీఁదఁ దృతీయావిభక్తి ప్రసక్తము కాఁగా దానికి నీసూత్రముచేతఁ బ్రథమయును విధింపఁబడియె. భూతార్థమున నవర్ణకమువచ్చుననుట నివర్ణకాదుల కుపలక్షణము.నీవు నుతింపనిరాజు,

నీవు చేయుకార్యము, నీవు చేయుచున్న కార్యము ఇత్యాదులు. ఆదిపదము చేతఁ గరణాదులకు గ్రహణంబు. నీవు ప్రహరించినఖడ్గము, ఇచటఁ గరణంబునకును, నీవు గోవునిచ్చినబ్రాహ్మణుఁడు, ఇచట సంప్రదానమునకును, నీవు పూలుఁగోసినచెట్టు, ఇచట నపాదానంబునకును, నీవు భుజించినచోటు, ఇచట నధికరణంబునకును గర్తృత్వంబు.

సూ. షష్ఠీ భవే ద్ద్వితీయా తుల్యా తత్పురుషసంస్థితా నా
మ్నామ్ ౩౪

టీ. నామ్నామ్=ప్రాతిపదికములయొక్క, తత్పురుషసంస్థితా=తత్పురుషసమాసమందున్న, షష్ఠీ=షష్ఠీవిభక్తి, ద్వితీయాతుల్యా-ద్వితీయా=ద్వితీయావిభక్తితోడ, తుల్యా=సమానము, భవేత్=అగును. అనఁగాఁ బ్రాతిపదికంబుల తత్పురుషసమాసమందున్న షష్ఠీవిభక్తి ద్వితీయావిభక్తితోడఁ దుల్యంబుగా నగు నని తాత్పర్యము. ఉ.—రామునిగుణములు, రాముగుణములు, రాముల గుణములు, నిష్ఠురాణి, కవినేర్పు ఇత్యాదులు.

సూ. ఇ దుపోత్తమోత్తమానాం బహువచన ఉపోత్తమేత
ఉద్భవతి. ౩౫

టీ. బహువచనే=బహువచనము పరమగునపుడు, ఇదుపోత్తమోత్తమానామ్-ఇత్=ఇకారము, ఉపోత్తమ=ఉపోత్తమముగా, ఉత్తమానామ్ = ఉత్తమముగాఁ గలిగినశబ్దములయొక్క, ఉపోత్తమేకే=ఉపోత్తమమైనయికారమునకు, ఉత్ = ఉకారము, భవతి=అగుచున్నది. అనఁగా నికారంబు పాంత్యవర్ణము నంత్యవర్ణమునుగాఁ గలిగినశబ్దంబులకు బహువచనము పరంబగునపు డుపాంత్యంబైన యికారంబున కుకారాదేశంబు వచ్చునని తాత్పర్యము. ఉ.—బలిమి, బలుములు, కలిమి, కలుములు, చెలిమి, చెలుములు, ములికి, ములుకులు ఇత్యాదులు. దోసిలి, దోసిళులు ఇత్యాదులయం దాదేశ శకారంబుమీఁదను, విరి, విరులు ఇత్యాదులయందుఁ బదాదినిం గలుగదు.

సూ. అస్మద్యుష్మద్వాచ్యాదేకత్వ ఇతో నివీ. ౩౬

టీ. ఇతః=ఇకారాంతములైన, అస్మద్యుష్మద్వాచ్యాత్ = అస్మద్యుష్మదర్థములకంటెఁ బరముగా, ఏకత్వే = ఏకవచనమందు, నివీ=ని వి యనునవి, స్తః=అగుచున్నవి. అనఁగా నికారాంతంబులైన దేశ్యాస్మద్యుష్మచ్ఛబ్దవిశేషణముల యేకవచనమందుఁ గ్రమముగా ని వి యనువర్ణకములు వచ్చు నని తా. ఉ.—నేను కవిని, నీవు కవివి, నేను దంఁడ్రిని, నీవు తల్లివి ఇత్యాదులు.

సూ. పరేషాం తు ధర్మోత్తమమధ్యమవత్. ౩౭

టీ. పరేషాంతు=ఇతరములకైన, ధర్మోత్తమమధ్యమవత్-ధర్మ=తద్ధర్మార్థకముయొక్క, ఉత్తమమధ్యమవత్ = ఉత్తమపురుష మధ్యమపురుషములకువలె, స్యాత్=అగును. అనఁగా నికారాంతవ్యతిరిక్తములైన యస్మచ్ఛబ్దవిశేషణముల కేకవచన బహువచనములయందుఁ దద్ధర్మార్థకక్రియాపదోత్తమపురుషమునకువలె నువర్ణక మువర్ణకములును, యుష్మచ్ఛబ్దవిశేషణంబుల కేకవచన బహువచనములయందుఁ దద్ధర్మార్థకమధ్యమపురుషంబునకువలె వువర్ణకరువర్ణకంబులును వచ్చునని తా. ఉ.—నేను భక్తుఁడను, మేము భక్తులము, నీవుభక్తుఁడవు, మీరుభక్తులరు, మేముకవులము, మీరుకవులరు ఇత్యాదులు.

సూ. బహుషు న మధ్యమవత్. ౩౮

టీ. బహుషు=బహువచనములందు, మధ్యమవత్=మధ్యమపురుషమునకువలె, న=లేదు. అనఁగా యుష్మదస్మదుభయార్థక విశేషణంబునకుఁ దద్ధర్మోత్తమపురుష బహువచనమునకువలె మువర్ణకంబు వచ్చు నని తా. ఉ.—మనము కవులము, మనము భక్తులము ఇత్యాదులు.

సూ. ఉతోఽచ్చ సర్వేషు. ౩౯

టీ. సర్వేషు = అన్నియుం బరములగునపుడు, ఉతః=ఉకారమునకు, అచ్చ=అకారమును, స్యాత్=అగును. అనఁగా ను, ము, వు, రు వర్ణకములు పరములగునపుడు వానియుకారంబున కకారాదేశంబువచ్చునని తా. ఉ.—

మున్ను చెప్పఁబడియె. 'సర్వేషు' అనుటచేతఁ గ్రియాపదంబులయందుకా రంబునకును నకారంబువచ్చును. ఉ.—జయించుచున్నాఁడను, జయించు చున్నాఁడవు ఇత్యాదులు.

సూ. సర్వవిభక్తి స్సంస్కృతతుల్యా. ౮౦

టీ. సర్వవిభక్తిః=సమస్తవిభక్తి, సంస్కృతతుల్యా = సంస్కృతము తోడ సమానము. అనఁగా సంస్కృతమం దేయే యర్థంబులయం దేయే విభక్తివచ్చునో తెనుఁగునందు నాయాయర్థంబులయం దాయావిభక్తి వచ్చు నని తా. సూ.—"ప్రాతిపదికమాత్రే ప్రథమా, కర్మణి ద్వితీయా, కర్తృకర ణయో స్తృతీయా, సంప్రదానే చతుర్థీ, అపాదానే పంచమీ, శేషే షష్ఠీ, అధికరణే సప్తమీ." వీనికి—సీత సర్వోత్తమురాలు, ప్రాతిపదికార్థమునఁ బ్రథమ. సీతను దలఁచెద, కర్మార్థమున ద్వితీయ. సురలచేత నుతింపఁబడియె, కర్త్రర్థమునఁ దృతీయ, ఖడ్గముచేత నఱికె, కరణార్థమునఁ దృతీయ. నా కొఱకిచ్చె, సంప్రదానార్థమునం జతుర్థి. ప్రయాగవలనం గాశికిఁబోయె, అపాదానార్థమునఁ బంచమి రామునిదాసుఁడ, సంబంధార్థమున షష్ఠి. జగ ములకుఁ గర్త, కర్మార్థమున షష్ఠి. వైకుంఠమందుండె, అధికరణమున సప్తమి ఇత్యాదులు.

సూ. అన్యస్యాః క్వచి ద్భవే చ్చాన్యా. ౮౧

టీ. క్వచిత్=ఒకానొకచోట, అన్యస్యాః=ఒకవిభక్తికి, అన్యాచ = మఱియొకవిభక్తియు, భవేత్=అగును. అనఁగాఁ దెనుఁగునందుఁ గొన్నియె డల నొకవిభక్త్యర్థమందు మఱియొకవిభక్తి వచ్చునని తా. ఉ.—సీత నాకు వరమిచ్చె, ఇచటఁ జతుర్థ్యర్థంబునందు షష్ఠి. శిరమున గురుపాదుకల వహించితి, ఇచటఁ దృతీయార్థమందు సప్తమి. సుఖముండె, ఇచటఁ దృతీ యార్థమందుఁ బ్రథమ ఇత్యాదులు.

సూ. ఏకత్వం భేదకగతబహువచనానాంచ దృశ్యతే వికృతౌ.

టీ. వికృతౌ=ఆంధ్రమందు, భేదకగతబహువచనానామ్- భేదకగత= విశేషణముబొందిన, బహువచనానామ్=బహువచనములకు, ఏకత్వంచ=ఏకవచనమును, దృశ్యతే=కానఁబడుచున్నది. అనఁగా దెనుఁగునందు విశేషణగతములైన బహువచనముల కేకవచనమును వచ్చుచున్న దని తా. ఉ.—ఇంపయిన పలుకులు, సొంపయినసిరులు, ఇష్టమగుపదార్థములు ఇత్యాదులు.

సూ. ద్విగుకర్మధారయౌ తత్పురుష ద్వన్ద్వౌ బహువ్రీహిః,
అన్యేచ కేచి దుపమానోత్తరపదలోపరూపకాఖ్యాద్యాః
పరిదృశ్యా ఇహ. ౪౩

టీ. ఇహ=ఈయాంధ్రమందు, ద్విగుకర్మధారయౌ-ద్విగు=ద్విగుసమాసము, కర్మధారయౌ=కర్మధారయసమాసము, తత్పురుషద్వన్ద్వౌ-తత్పురుష=తత్పురుషసమాసము, ద్వన్ద్వౌ=ద్వంద్వసమాసము, బహువ్రీహిః=బహువ్రీహిసమాసము, ఉపమానోత్తరపదలోపరూపకాఖ్యాద్యాః-ఉపమాన=ఉపమానసమాసము, ఉత్తరపదలోప=ఉత్తరపదలోపసమాసము, రూపకాఖ్య=రూపకసమాసము, ఆద్యాః=మొదలుగాఁగల, అన్యేచ=ఇతరసమాసములును, కేచిత్=కొన్ని, పరిదృశ్యాః=చూడఁదగినవి. అనఁగాఁ దెనుఁగునందు ద్విగుసమాసంబును, కర్మధారయసమాసంబును, తత్పురుషసమాసంబును, ద్వంద్వసమాసంబును, బహువ్రీహిసమాసంబును, ఉపమానసమాసంబును, ఉత్తరపదలోపసమాసంబును, రూపకసమాసంబును మొదలుగాఁగలసమాసంబులు దెలియఁదగినవి యని తా. ఉ.—ముచ్చిచ్చు: ముప్పన్నె, ముక్కాక ఇత్యాదులు ద్విగుసమాసంబులు. నల్లగలువ, తెల్లదమ్మి, కఱకుటమ్ములు ఇత్యాదులు కర్మధారయములు. మల్లెపువ్వు, దొంగయలుకు, కోకచెఱఁగు ఇత్యాదులు తత్పురుషసమాసంబులు. తల్లిదండ్రులు, అన్నదమ్ములు, కాలుసేతులు ఇత్యాదులు ద్వంద్వసమాసంబులు. అలరువిల్తుఁడు, నలువ, వేఁడివెలుఁగు ఇత్యాదులు

బహువ్రీహిసమాసంబులు. కేలుదమ్మి, చెక్కుటద్దము ఇత్యాదు లుపమాన సమాసంబులు. జవ్వాదిసెట్టి, చనుబాలురామక్క ఇత్యాదు లుత్తరపదలోప సమాసంబులు. కన్నుగలువ, కౌనుమిన్ను ఇత్యాదులు రూపకసమాసంబులు. ఆద్యశబ్దముచేత రాచసింగము ఇత్యాదులైన యుపమానోత్తరపదసమాస ములును గ్రహింపఁబడు.

సూ. కార్యా ఔపవిభక్తికవ దన్తవిధయశ్చ. ౪౪

టీ. ఔపవిభక్తికవత్=ఔపవిభక్తికములవలె, అన్తవిధయశ్చ=సమాసాంతవిధులును, కార్యాః = చేయఁదగినవి. అనఁగా సమాసాంతప్రత్యయ విధులు నౌపవిభక్తికములవలెఁ జేయఁదగినవి యని తా. ఉ.—అలరువిల్తుఁడు అనుచోటఁ దకారంబు, వాలుగంటి అనుచోట బిందుపూర్వకటికారంబు, తమ్మిచూలి అనుచోట నికారంబు, నలువ అనుచోట హ్రస్వంబు ఇత్యాదులు.

సూ. లోపశ్చ విభక్త్యాదే శ్శబ్దేషు స్యాత్సమాసకాఙ్గేషు. ౪౫

టీ. సమాసకాఙ్గేషు-సమాసక=సమాసకములకు, అఙ్గేషు=అవయవము లైన, శబ్దేషు = శబ్దములయందు, విభక్త్యాదేః = విభక్తి మొదలైనదానికి, లోపశ్చ=లోపమును, స్యాత్=అగును. అనఁగా సమాసకావయవములైన శబ్ద ములయందును విభక్తిమొదలైనదానికి లోపము వచ్చునని తాత్పర్యము. ఉ.—వేల్పుదొర, రాచకొమరుఁడు ఇత్యాదులు. ఆదిపదముచేతఁ దమ్మి కంటి ఇత్యాదులయందు వాచకలోపంబును, జవ్వాదిసెట్టి ఇత్యాదులయం దుత్తరపదలోపంబును, చకారమువలన వేల్పులచెట్టు, మావులతోఁట ఇత్యా ద్యలుక్సమాసంబులు గ్రహింపఁబడును.

సూ. కేవలవికృతిపదై ర్యస్సమాసకం తం బ్రువన్తి వాక్యజ్ఞాః.

టీ. వాక్యజ్ఞాః = పండితులు, తాః=ఏసమాసము, కేవలవికృతిపదైః= శుద్ధాంధ్రపదములతోఁగూడినదో, తమ్=దానిని, సమాసకమ్ = సమాసకము

నుగా, బ్రువన్తి=చెప్పుచున్నారు. అనఁగా వ్యాకరణజ్ఞులు కేవలాంధ్రపదములతోఁగూడిన సమాసమును సమాసకమని చెప్పుచున్నారని తా. ఉ.—నిండుపున్నమనాటి జాబిల్లి వెన్నెలతేట, తియ్యనిక్రొమ్మావితోఁటనీటు ఇత్యాదులు.

సూ. సంస్కృతవైకృతశబ్దైర్మిశ్రసమాసస్సఏవ విజ్ఞేయః. ౪౭

టీ. యః=ఏసమాసము. సంస్కృతవైకృతశబ్దైః=సంస్కృతాంధ్రశబ్దములతోఁగూడినదో, సఏవ=అదే, మిశ్రసమాసః = మిశ్రసమాసముగా, విజ్ఞేయః=ఎఱుఁగఁదగినది. అనఁగా సంస్కృతాంధ్రపదములతోడఁ గూడినసమాసం బెద్దిగలదో యదియ మిశ్రసమాసంబని తా. ఉ.—పద్మాకరపుఁదావిచెలువు, పాలకడలిపట్టి రామణీయకము, సర్వైశ్వర్యలక్ష్మినెలవు ఇత్యాదులు.

సూ. సంస్కృతపదేన పరిమితమాన్ధ్రపదం కర్మధారయో భవతి. ౪౮

టీ. పరిమితమ్=స్వల్పమైన, ఆన్ధ్రపదమ్=తెనుఁగుపదము, సంస్కృతపదేన=సంస్కృతపదముతోఁగూడి, కర్మధారయః=కర్మధారయసమాసముగా, భవతి=అగుచున్నది. అనఁగా స్వల్పమైన తెనుఁగుపదము సంస్కృతపదముతో సమసించి కర్మధారయసమాసముగా నగునని తా. ఉ.—వాఁడిమయూఖములు, వేఁడిపయోధారలు, కలికిభుజంగకన్యకలు ఇత్యాదులు. ఇచట స్వల్పత్వము షడ్వర్ణపర్యంతమని యెఱుంగునది.

సూ. స్వస్వవిభక్తివికారైర్బహవశ్చ యథాతథం సమస్యన్తే.

ఇతిశ్రీసకలభాషావాగనుశాసన నన్నయభట్టవిరచితాన్ధ్ర
శబ్దచిన్తామణౌ చతుర్థో హల న్తపరిచ్ఛేదః.

టీ. బహవశ్చ=అనేకపదములును, స్వస్వవిభక్తివికారైః-స్వస్వ=తమతమయొక్క, విభక్తివికారైః=విభక్తివికారములతోడ, యథాతథమ్=యథా

యోగ్యముగా, సమస్యన్తే = సమాసములగుచున్నవి. అనఁగా ననేకంబులైన సంస్కృతశబ్దంబులు తెనుఁగుశబ్దంబులతోడను దెనుఁగుశబ్దంబులు సంస్కృత శబ్దంబులతోడను యథేచ్ఛముగాఁ దమతమవిభక్తి వికారములతో సమసించుచున్నవని తా. ఉ.—తెలిదమ్మికంటి గేహినిపుట్టి నింటిసంపత్తిపెంపు, కలువకంటికటాక్షంపుగుంపులు ఇత్యాదులు.

ఇది శ్రీసకలభాషావాగనుశాసన నన్నయభట్టారకప్రణీతంబైన యాంధ్ర శబ్దచింతామణియందు నాలవదగు హలంతపరిచ్ఛేదము.

# క్రియాపరిచ్ఛేదము.

సూ. ఉపకృతి పరిణతి సంవృతిభేదా త్త్రివిధా క్రియా. ౧

టీ. క్రియా=క్రియ, ఉపకృతిపరిణతిసంవృతి భేదాత్=ఉపకృతిపరిణతిసంవృతి భేదమువలన, త్రివిధా = ముత్తెఱంగులుగలది, స్యాత్=అగును. అనఁగాఁ క్రియ - ఉపకృతియని, పరిణతియని, సంవృతియని మూఁడువిధములు గలదిగా నుండునని తాత్పర్యము.

సూ. పుష ణ్వాది రుపకృతిః. ౨

టీ. ఉపకృతిః=ఉపకృతిక్రియ, పుషణ్వాదిః=పుష్-ణు మొదలుగాఁ గలది, స్యాత్=అగును. అనఁగా నుపకృతిక్రియ, పుష-పుష్టౌ, ణు- స్తుతౌ అనునవి మొదలుగాఁగలది యని తాత్పర్యము.

సూ. అథ భూ జ్యాదిః పరిణతిః. 3

టీ. అథ=పిమ్మట, పరిణతిః=పరిణతిక్రియ, భూజ్యాదిః=భూధాతువు, జిధాతువు మొదలుగాఁగలది, స్యాత్ = అగును. అనఁగాఁ బరిణతిక్రియ, భూ-సత్తాయాం, జి-జయే అనునవి మొదలుగాఁగలది యని తాత్పర్యము.

సూ. అన్యాతు రక్షే వస్యాదిః. ౪

టీ. అన్యాతు=సంవృతిక్రియ, రఞ్జివస్యాదిః=రంజిధాతువు, వసధాతువు మొదలుగాఁగలది, స్యాత్=అగును. అనఁగా సంవృతిక్రియ, రఞ్జ-రాగే, వస-నివాసే అనునవి మొదలుగాఁగలదియని తాత్పర్యము.

సూ. స్యా దుపకృతిః కృదన్తా. ౫

టీ. ఉపకృతిః=ఉపకృతిక్రియ, కృదన్తా=కృత్ప్రత్యయాంతముగా, స్యాత్=అగును. అనఁగా నుపకృతిక్రియ ఘఞ్, క్తిన్ మొదలయిన కృత్ప్రత్యయ మంతమందుఁ గలదియై ప్రకృతియగునని తా. ఉ.—పోష, నుతి, స్తుతి, అనుమతి, సన్తోష, రోష, మోహ, ఛేద, భేద, విరోధ ఇత్యాదులు.

సూ. సా పరిణతి రయవరన్వితైవ భవేత్. ౬

టీ. సాపరిణతిః=అపరిణతిక్రియ, అయవరన్వితైవ=అయ్,అవ్, అర్ అనువానితోఁ గూడినదిగానే, భవేత్ = అగును. అనఁగాఁ బరిణతిక్రియ అయ్, అవ్, అర్ అనువర్ణములతోడఁ గూడియు, ప్రకృతి యగునని తా. ఉ.—జయ్, క్షయ్, సంశ్రయ్, అనుభవ్, పరిభవ్, అపహ్నవ్, భర్ వర్, హర్ ఇత్యాదులు.

సూ. సంవృతి రహతాకారా. ౭

టీ. సంవృతిః=సంవృతిక్రియ, అహతాకారా-అహత=అనాదిష్టమైన, ఆకారా=ఆకారముగలదిగా, భవేత్=అగును. అనఁగా సంవృతిక్రియ యుప దేశకాలమందు సిద్ధమైనస్వరూపముతోఁ గూడినదై ప్రకృతి యగునని తా. ఉ.—రఞ్జ, వస, అర్థః, ఖచ, గర్వ, గణ, దణ్డ, భజ ఇత్యాదులు.

సూ. జ్ఞేయం త్రివిధాసుచ క్రియాస్వేవమ్. ౮

టీ. త్రివిధాసు=త్రివిధములైన, క్రియాసుచ = క్రియలయందును, ఏవమ్=ఇట్లు, జ్ఞేయం=ఎఱుంగునది. అనఁగా నుపకృత్యాది భేదమువలన ముత్తెఱంగులు గలక్రియలయం దిత్తెఱంగున లక్షణం బెఱుంగఁదగినది యని తా.

సూ. తద్ధర్మ వర్తమానాతీతాగామ్యర్థకాః క్రియా జ్ఞేయాః.

టీ. క్రియాః=క్రియలు, తద్ధర్మవర్తమానాతీతాగామ్యర్థకాః-తద్ధర్మ= తద్ధర్మము, వర్తమాన=వర్తమానము, అతీత=భూతము, ఆగామి=భవిష్యత్తు, అర్థకాః=అర్థములుకలవిగా, జ్ఞేయాః=తెలియఁదగినవి. అనఁగాఁ క్రియలు తద్ధర్మార్థక, వర్తమానార్థక, భూతార్థక, భవిష్యదర్థకము లని నాలుగువిధము లుగా నున్నవని తా. తద్ధర్మమనఁగా భూతాద్యర్థత్రయవిలక్షణమైన యొం డొక యర్థవిశేషము.

సూ. తత్ర ద్వితీయతుర్యే యాతే స్తః సానుబన్ధకావేవ.

టీ. తత్ర=వానియందు, యాః=ఏవి, ద్వితీయతుర్యా-ద్వితీయ=రెండ వదియు, తుర్యా=నాలుగవదియునో, తే=అవి, సానుబన్ధకావేవ=అనుబంధ ముతోఁగూడినవిగానే, స్తః = అగుచున్నవి. అనఁగాఁ దద్ధర్మార్థకాదిక్రియల యందు రెండవది నాలుగవది యగు వర్తమానార్థకభవిష్యదర్థకము లనుబంధ సహితములుగానే యుండునుగాని నిరనుబంధకనులుగా నుండవని తా.

సూ. వసతిరనుబన్ధకస్స్యాద్యత్ర లడర్థో వివక్షితస్తత్ర. ౧౧

టీ. యత్ర=ఎచ్చట, లడర్థః=వర్తమానార్థము, వివక్షితః = వివక్షి తమో, తత్ర=అచ్చట, వసతిః = వసధాత్వర్థము, అనుబన్ధకః = అనుబంధక ముగా, స్యాత్=అగును. అనఁగాఁ క్రియాపదంబున కెచ్చట వర్తమా నార్థంబు వివక్షితంబగునో, యచ్చోట వసధాత్వర్థమైన ఉన్న యనుశబ్దం బనుబంధకం బగునని తాత్పర్యము.

సూ. అస్తిరనుబన్ధకస్స్యాద్యత్ర లృడర్థో వివక్షితో ధాతోః.

టీ. యత్ర=ఎచ్చట, లృడర్థః = భవిష్యదర్థకము, వివక్షితః=వివక్షి తమో, తత్ర=అచ్చట, ధాతోః=ధాతువుమీఁద, అస్తిః=అసధాత్వర్థము, అనుబన్ధకః=అనుబంధకముగా, స్యాత్=అగును. అనఁగాఁ క్రియ కెచ్చట భవిష్యదర్థము వివక్షితంబగునో యచ్చట అసధాత్వర్థమైన కల యనుశబ్దం బనుబంధకంబగునని తాత్పర్యము.

సూ. భవతి క్రియాపదానాం త్రివిధానా మించుగాగమః. ౧౩

టీ. త్రివిధానాం = ముత్తెఱంగులుగల, క్రియాపదానామ్=క్రియాపదములకు, ఇంచుగాగమః=ఇంచుగాగమము, భవతి=అగుచున్నది. అనఁగా నుపకృత్యాది భేదమువలనఁ ద్రివిధములయిన క్రియాపదములకు స్వార్థమందించుగాగమంబు వచ్చునని తా. ఈయాగమము కిత్తుగావున నంత్యావయవంబుగావచ్చును.

సూ. ణేశ్చ. ౧౪

టీ. ణేశ్చ=ణ్యంతమునకును, ఇంచుగాగమః=ఇంచుగాగమము, భవతి=అగుచున్నది. అనఁగా "హేతుమతిచ" అనుసూత్రముచేత నెచ్చట ణిచ్ప్రత్యయంబు విధింపఁబడినదో యచ్చట నించుగాగమంబు వచ్చునని తా. ఈయర్థమందు దేశ్యక్రియలకు నీయాగమంబు వచ్చును.

సూ. అనుబన్ధప్రార్థనయో ర్ణౌ వ్యతిరేకాదికేచ చోః పస్స్యాత్.

టీ. అనుబన్ధప్రార్థనయోః=అనుబంధప్రార్థనార్థములందును, ణౌ=ణిజర్థమందును, వ్యతిరేకాదికేచ=వ్యతిరేకాద్యర్థమందును, చోః=చువర్ణమునకు, పః=పకారము, స్యాత్=అగును. అనఁగాననుబంధకముపరంబగునపుడును ప్రార్థనార్థము పరంబగునపుడును ణిచ్చు పరంబగునపుడును వ్యతిరేకార్థము పరంబగునపుడు నాదిపదముచేతఁదుమున్నర్థకసలిస ప్తమ్యర్థకములుపరములగునపుడు నించుగాగమసంబంధి యగు చువర్ణంబునకుఁ బకారాదేశంబు వచ్చునని తా. వర్తమానార్థకమున కుదాహరణము. పుష్-అనుధాతువుమీఁద ఘుఞ్ఞు రాఁగా పోష అనిరూపంబు. ఇంచుగాగమంబు పోషించు, 'చు' రిత్యాదిసూత్రముచేత చువర్ణకము, పోషించుచు, 'వస' తీత్యాదిసూత్రముచేత ఉన్నానుబంధకము, పోషించుచున్న-'వ్యతిరేకార్థేల్ఁటిల' టీత్యాదిసూత్రములచేత డువర్ణకము, 'వర్ణాగమోవికేషః' అనుసూత్రముచేత దీర్ఘము, పోషించుచున్నాఁడు, ఇట్లు నులించుచున్నాఁడు, జయించుచున్నాఁడు, అనుభవించుచున్నాఁడు, భరించు

చున్నాఁడు, వసించుచున్నాఁడు ఇత్యాదులు. ఇచటఁ గొందఱు చువర్ణ వ్యవధానముకలిగిన నున్నానుబంధకము పరమగునపు డించుగాగమసంబంధి యగు చువర్ణంబునకుఁ బాదేశంబు వక్కాణింతురు. ఉ.—పోషింపుచున్నాఁడు, నుతింపుచున్నాఁడు, జయింపుచున్నాఁడు ఇత్యాదులు. 'త్రివిధానామ్'అనుట వలన దేశ్యక్రియలకు స్వార్థమం దించుగాగమంబు లేదు. ఉ.—కొట్టుచున్నాఁడు. మ్రొక్కుచున్నాఁడు ఇత్యాదులు. భవిష్యదర్థకమున కుదాహరణము.—పోషించు, అనియుండఁగాఁ గలానుబంధంబు, పోషించు కల అనుబంధము పరం బగుటచేతఁ బత్వమును, 'వ్యతిరేకాదా' విత్యాదివక్ష్యమాణ సూత్రముచేత నత్వంబును, 'వ్యతిరేకార్థేల్ప్వ'టీత్యాదిసూత్రముచేత డువర్ణకమును రాఁగా, పోషింపఁగలఁడు, ఇట్లు నుతింపఁగలఁడు, జయింపఁగలఁడు, కొట్టఁగలఁడు, మ్రొక్కఁగలఁడు ఇత్యాదులు. ప్రార్థనార్థకమున కుదాహరణము.—పోషించు, 'ఏకత్వేఽథే' త్యాదిసూత్రముచేత నేకవచనమందు మువర్ణకంబును, బహువచనమందు డువర్ణకంబును, 'అనుబన్ధప్రార్థనయో' రిత్యాదిసూత్రముచేతఁ బత్వంబును రాఁగా, పోషింపుము, పోషింపుఁడు, నుతింపుము, నుతింపుఁడు, మ్రొక్కుము, మ్రొక్కుఁడు ఇత్యాదులు. ణిజర్థమున కుదాహరణము.—పోషించు. 'ణేశ్చ' అనుసూత్రముచేత సించుగాగమంబును, 'అనుబం' ధేత్యాదిసూత్రముచేత స్వార్థేంచుక్సంబంధిచువర్ణంబునకుఁ బత్వంబును, అనుబంధాదులును రాఁగా పోషింపించుచున్నాఁడు, నుతింపించుచున్నాఁడు,మ్రొక్కింపుచున్నాఁడు, పోషింపింపఁగలఁడు, నుతింపింపఁగలఁడు, మ్రొక్కింపఁగలఁడు, పోషింపింపుము, పోషింపింపుఁడు, మ్రొక్కింపుము, మ్రొక్కింపుఁడు ఇత్యాదులు. వ్యతిరేకాది కుదాహరణము మీఁదఁ జెప్పఁబడు.

సూ. వ్యతిరేకాదౌ భావిని చాఽల్స్యాత్. ౧౬

టీ. వ్యతిరేకాదౌ=వ్యతిరేకాద్యర్థమందును, భావినిచ = భవిష్యదర్థమందును, అల్ = అకారము, స్యాత్ =అగును. అనఁగా వ్యతిరేకాద్యర్థమం

దును, భవిష్యదర్థమందును, క్రియాంత్యవర్ణంబున కకారాదేశంబు వచ్చునని తా. ఆదిపదముచేతఁ దుమున్నర్థసతిసప్తమ్యాదులు గ్రహింపఁబడు. ఉ.— పోషింపఁడు, పోషింపింపఁడు, మ్రొక్కఁడు, మ్రొక్కింపఁడు, పోషింపక, పోషింపింపక, మ్రొక్కక, మ్రొక్కింపక, పోషింపనర్హుఁడు, పోషింపఁగలఁడు, మ్రొక్కఁగలఁడు ఇత్యాదులు.

## సూ. క్త్వా భూతయోరిః క్రియాన్తస్యేత్. ౧౭

టీ. క్త్వాభూతయోః=క్త్వార్థభూతార్థములయందు, క్రియాన్తస్య = ధాత్వంత్యవర్ణమునకు, ఇత్=ఇకారము, స్యాత్=అగును. అనఁగా క్త్వాప్రత్యయార్థమందును, భూతార్థమందును, క్రియాంత్యవర్ణమున ఇకారాదేశంబు వచ్చునని తా. ఉ.— పోషించి, పోషింపించి, మ్రొక్కి, మ్రొక్కించి, పోషించిరి, పోషించితివి, పోషించితిరి, పోషించితిని, పోషించితిమి, మ్రొక్కిరి, మ్రొక్కితిని ఇత్యాదులు.

## సూ. ప్రథమైకవచనలోప స్తద్ధర్మాతీతయోః క్రియాణాంస్యాత్.

టీ. క్రియాణామ్=క్రియలకు, తద్ధర్మాతీతయోః=తద్ధర్మార్థభూతార్థములందు, ప్రథమైకవచనలోపః-ప్రథమైకవచన = ప్రథమపురుషైకవచనమునకు, లోపః=లోపము, స్యాత్=అగును. అనఁగాఁ దద్ధర్మార్థమందును, భూతార్థమందును, క్రియాపదంబుల ప్రథమపురుషైకవచనంబునకు లోపంబువచ్చునని తా. ఉ.—పోషించున్, మ్రొక్కున్, పోషించెన్, మ్రొక్కెన్ ఇత్యాదులు.

## సూ. వ్యతిరేకార్థే ల్ృటి లటి డుజ్స్యాత్. ౧౯

టీ. వ్యతిరేకార్థే=వ్యతిరేకార్థమందును, ల్ృటి=భవిష్యదర్థమందును, లటి=వర్తమానార్థమందును,డుజ్=డుజ్ వర్ణకము, స్యాత్=అగును. అనఁగా వ్యతిరేకార్థమందును, భవిష్యదర్థమందును, వర్తమానార్థమందును క్రియాపదంబుల ప్రథమ పురుషైకవచనంబునకు డుజ్ వర్ణకంబు వచ్చునని తా.

ఉ.—పోషింపఁడు, మ్రొక్కఁడు, పోషింపఁగలఁడు, మ్రొక్కఁగలఁడు, పోషించుచున్నాఁడు, మ్రొక్కుచున్నాఁడు ఇత్యాదులు.

సూ. స్త్ర్యర్థే పున ర్దుదీ భవతః. ౨౦

టీ. స్త్ర్యర్థేపునః=స్త్ర్యర్థమందైతే, దుదీ=దుదివర్ణకములు, భవతః= అగుచున్నవి. అనఁగా స్త్ర్యర్థంబున వ్యతిరేకార్థకభవిష్యదర్థక ప్రథమపురుషైకవచనమునకు దువర్ణకంబును వర్తమానార్థ ప్రథమపురుషైకవచనమునకు దివర్ణకంబును వచ్చునని తా. ఉ.—కాంతపోషింపదు, మ్రొక్కదు,పోషింపఁగలదు, మ్రొక్కఁగలదు, పోషించుచున్నది, మ్రొక్కుచున్నది ఇత్యాదులు.

సూ అన్యస్మాచ్చాధాతో ర్ధాతుత్వ వివక్షయైవ భవతీంచుక్.

టీ. అధాతోః = ధాతువుగాని, అన్యస్మాచ్చ = ఇతరశబ్దముమీఁదను, ధాతుత్వవివక్షయైవ-ధాతుత్వ=ధాతువగుటయొక్క, వివక్షయైవ=చెప్పనిచ్ఛచేతనే, ఇంచుక్ = ఇంచుగాగమము, భవతి=అగుచున్నది. అనఁగా ధాతుభిన్నంబైన మఱియొకశబ్దంబుమీఁద ధాతుత్వమును వివక్షించునపు డించుగాగమంబు వచ్చునని తా. ఉ.—పల్లవించె, అస్తమించె, అప్పగించె, తల్లడించె ఇత్యాదులు.

సూ. తిర్యగ్జడేషు కర్తృషు బహువచనం చైకవచనమేవ స్యా, ద్భూతే తద్ధర్మే చ. ౨౧

టీ. భూతే=భూతార్థమందును, తద్ధర్మేచ=తద్ధర్మార్థమందును, తిర్యగ్జడేషు=తిర్యగ్జడములు, కర్తృషుసత్సు=కర్తలగుచుండఁగా, బహువచనమ్= బహువచనము, ఏకవచనమేవ=ఏకవచనంబే, స్యాత్ = అగును. అనఁగా భూతతద్ధర్మార్థములయందుఁ బశుపక్ష్యాది తిర్యక్కులు నచేతనంబులును కర్తలగునపుడు బహువచనం బేకవచనంబే యగు నని తా. ఉ.—చిలుకలు రంజిల్లె, చివుళ్లువిలసిల్లె, చిలుకలురంజిల్లున్, చివుళ్లువిలసిల్లున్ ఇత్యాదులు.

సూ. అన్యత్ర వువీ. ౨౩

టీ. అన్యత్ర=తక్కినయర్థంబులయందు, వువీ=వువివర్ణకంబులు, స్తః=అగుచున్నవి. అనఁగా తిర్యగ్జడములు కర్తలగునపుడు భూతతద్ధర్మార్థముల కంటె నన్యంబు లగువ్యతిరేకభవిష్యదర్థంబుల బహువచనమందు వువర్ణకంబును, వర్తమానార్థకబహువచనమందు వివర్ణకమును వచ్చునని తా. ఉ.—చిలుకలు రంజిల్లవు, చివుళ్లు విలసిల్లవు, చిలుకలు రంజిల్లఁగలవు, చిగుళ్లు విలసిల్లఁగలవు, చిలుకలు రంజిల్లుచున్నవి, చివుళ్లు విలసిల్లుచున్నవి ఇత్యాదులు.

సూ. స్త్రీవ దేకవచనంతు. ౨౪

టీ. ఏకవచనంతు = ఏకవచనమైతే, స్త్రీవత్ = స్త్ర్యర్థమందువలె, స్యాత్=అగును. అనఁగాఁ దిర్యగ్జడములు కర్తలగునపుడు స్త్ర్యర్థంబునందు వలె వ్యతిరేక భవిష్యదర్థక ప్రథమపురుషైకవచనంబున దువర్ణకమును వర్తమానార్థక ప్రథమపురుషైకవచనమున దివర్ణకమును వచ్చు నని తా. ఉ.—చిలుక రంజిల్లదు, చివురు విలసిల్లదు, చిలుక రంజిల్లఁగలదు, చివురు విలసిల్లఁగలదు, చిలుక రంజిల్లుచున్నది, చివురు విలసిల్లుచున్నది ఇత్యాదులు.

సూ. ఉత్వయుతౌ వనకారౌ స్యాతాం మధ్యోత్తమైకవచనానామ్. ౨౫

టీ. మధ్యోత్తమైకవచనానామ్=మధ్యమపురుషైకవచనోత్తమపురుషైకవచనములకు, ఉత్వయుతౌ=ఉకారముతోఁగూడిన, వనకారౌ=వకారనకారములు, స్యాతామ్=అగును. అనఁగా సమస్తక్రియలయం దన్నియర్థంబుల మధ్యమపురుషైకవచనములకు వువర్ణకమును, ఉత్తమపురుషైకవచనమునకు నువర్ణకమును వచ్చు నని తా. ఉ.—పోషించుచున్నావు, పోషింపఁగలవు, పోషింపవు, పోషింతువు, పోషించుచున్నాను, పోషింపఁగలను, పోషింపను, పోషింతును ఇత్యాదులు. భూతార్థమందుమాత్రము ఉత్తరసూత్రమునందలి

విశేషవిధిచేత వునువర్ణకములయం దుకారమున కికారము వచ్చును. పోషించితివి, పోషించితిని ఇత్యాదులు.

సూ. సర్వేషాం బహువచనే రుఇతి స్యాత్. ౨౬

టీ. సర్వేషామ్=సమస్తక్రియలయొక్క, బహువచనే = బహువచనమందు, రుఇతి=అనువర్ణకము, స్యాత్=అగును. అనఁగా నుత్తమపురుషంబునఁ దప్ప సమస్తక్రియాపదంబులబహువచనమందు రువర్ణకంబు వచ్చు నని తా. ఉ.—పోషించుచున్నారు, పోషింపఁగలరు, పోషింపరు, పోషింతురు, పోషింపుదురు, పోషించెదరు ఇత్యాదులు. భూతార్థమందుమాత్రము విశేషవిధిచే రువర్ణకమునకు బదులు రివర్ణకము వచ్చును. పోషించిరి, పోషించితిరి ఇత్యాదులు.

సూ. ఉత్తమస్యతు భవేన్మః. ౨౭

టీ. ఉత్తమస్యతు = ఉత్తమపురుషమునకైతే, మః = మువర్ణకము, భవేత్=అగును. అనఁగా సమస్తక్రియలయం దుత్తమపురుషబహువచనమునకు మువర్ణకంబు వచ్చు నని తా. ఉ.—పోషించుచున్నాము, మ్రొక్కుచున్నాము, పోషింపఁగలము, మ్రొక్కఁగలము, పోషింపము, మ్రొక్కము ఇత్యాదులు. భూతార్థమందుమాత్రము విశేషవిధిచే మువర్ణకమునకుబదులుగా మివర్ణకము వచ్చును. పోషించితిమి, మ్రొక్కితిమి ఇత్యాదులు.

సూ. ఏకత్వేఽథ బహుత్వే ముడుజౌ సంప్రార్థనార్థకేషు స్తః.

టీ. అథ=పిమ్మట, సంప్రార్థనార్థకేషు=ప్రార్థనార్థకములయందు, ఏకత్వే=ఏకవచనమందు, బహుత్వే = బహువచనమందు, ముడుజౌ=మువర్ణక డుజ్ వర్ణకములు, స్తః=అగుచున్నవి. అనఁగా ప్రార్థనార్థకక్రియలయం దేకవచనమందు మువర్ణకమును, బహువచనమందు డుజ్ వర్ణకమును వచ్చునని తా. ఉ.—పోషింపుము, పోషింపుఁడు, మ్రొక్కుము, మ్రొక్కుఁడు ఇత్యాదులు.

సూ. దాచోర్ఘ్ల క్తధ్వే. ౨౯

టీ. తద్ధర్శే=తద్ధర్మార్థమందు, దౌ=దువర్ణకము పరమగుచుండఁగా, చోః=చువర్ణకమునకు, లుక్=లోపము, స్యాత్=అగును. అనఁగాఁ దద్ధర్మార్థ మందు దువర్ణకంబు పరమగునపు డించుగాగమసంబంధియగు చువర్ణంబునకు లోపంబు వచ్చునని తా. తకారంబు మీఁదఁ జెప్పఁబడఁగలదు. ఉ.—పోషింతురు, పోషింతువు, పోషింతును ఇత్యాదులు. ఈకార్యంబు వైకల్పి కము గావున పోషింపుదురు, పోషింపుదువు అనియును రూపంబులు గలవు.

సూ. ప్రథమైకస్యైద్భవేచ్చ భూతార్థే. ౩౦

టీ. భూతార్థే=భూతార్థమందు, ప్రథమైకస్య = ప్రథమపురుషైక వచనమునకు, ఏత్=ఏకారము, భవేచ్చ=అగును. అనఁగా భూతార్థమందుఁ బ్రథమపురుషైకవచనాంతక్రియాపదంబున కేకారంబు వచ్చునని తా. ఉ.—పోషించె, మ్రొక్కె ఇత్యాదులు. లఘ్వాదిన్వంతధాతువునకు యకా రంబుతోఁగూడిన యెకారంబు వచ్చును. ఉ.—కనియె ఇత్యాదులు.

సూ. దుతివర్ణకౌ క్రమాత్ స్తః. ౩౧

టీ. దుతివర్ణకౌ = దువర్ణకతివర్ణకములు, క్రమాత్=క్రమమువలన, స్తః=అగుచున్నవి. అనఁగాఁ బూర్వసూత్రద్వయమునుండి తద్ధర్శే, భూతార్థే, అనుపదద్వయ మనువర్తించుచున్నది గావున, తద్ధర్మార్థమందు దువర్ణకంబును, భూతార్థమందు తివర్ణకంబును వచ్చునని తా. ఉ.—పోషింపుదురు, పోషిం పుదువు, మ్రొక్కుదురు, మ్రొక్కుదువు; పోషించితివి, పోషించితిరి; మ్రొక్కి తివి, మ్రొక్కితిని ఇత్యాదులు.

సూ. నాద్యస్యాదేః. ౩౨

టీ. ఆద్యస్య=మొదటిదైన తద్ధర్మార్థముయొక్క, ఆదేః=ప్రథమపురు షైకవచనమునకు, న = లేదు. అనఁగాఁ దద్ధర్మార్థకప్రథమపురుషైకవచనము నందు దువర్ణకంబు లేదని తా. ఉ.—పోషించుఁ, మ్రొక్కుఁ ఇత్యాదులు.

సూ. ద్వయోశ్చ భూతార్థే. 33

టీ. భూతార్థే=భూతార్థమందు, ద్వయోశ్చ = ఏకవచనబహువచనములకును, న=లేదు. అనఁగా భూతార్థకక్రియాపద ప్రథమపురుషైకవచన బహువచనములయందుఁ దివర్ణకంబు లేదని తా. ఉ.—పోషించె, పోషించిరి, మ్రొక్కె, మ్రొక్కిరి ఇత్యాదులు.

సూ. బిన్దుపరస్య తకారో దో స్యాత్. 3౪

టీ. బిన్దుపరస్య = బిందువుకంటెఁ బరమయిన, దోః=దువర్ణకమునకు, తకారః = తకారము, స్యాత్=అగును. అనఁగా 'దాచోర్లుక్తద్ధర్తే' అను సూత్రముచేతఁ జువర్ణంబు లోపింపఁగా బిందుపరమైన దువర్ణకంబునకుఁ దకారాదేశంబు వచ్చునని తా. ఉ.—పోషింతురు, పోషింతువు ఇత్యాదులు.

సూ. భూతా దుతాం పరేషా మిత్. 3౫

టీ. భూతాత్ = భూతార్థకక్రియాపదముకంటె, పరేషాం=పరములయిన వర్ణకములయొక్క, ఉతామ్ = ఉకారములకు, ఇత్ =ఇకారము, స్యాత్ =అగును. అనఁగా భూతార్థకక్రియాపదంబులమీఁది, ను, రు, ము అనువర్ణకములయందలి యుకారంబున కికారాదేశంబు వచ్చునని తా. ఉ.—పోషించిరి, పోషించితివి, పోషించితిరి, పోషించితివి, పోషించితిమి, మ్రొక్కిరి, మ్రొక్కితివి, మ్రొక్కితిరి ఇత్యాదులు.

సూ. లఘ్వేకాక్షర పూర్వ క్రియాన్తిమ స్యానయో భవే ది ద్వా. 3౬

టీ. అనయః=అయంతముగాని, లఘ్వేకాక్షరపూర్వక్రియాన్తిమస్య-లఘు=లఘువైన, ఏకాక్షర = ఒకయక్షరము, పూర్వ = పూర్వముగాఁగల, క్రియాన్తిమస్య=ధాత్వంత్యవర్ణమునకు, ఇత్ =ఇకారము, వా=వికల్పముగా, భవేత్ =అగును. అనఁగా నయంతంబు గానిదియయి లఘువయిన యొకయక్షరము పూర్వమునందుఁ గలక్రియ కంత్యంబైన వర్ణంబున కికారాదేశంబు

వికల్పంబుగా వచ్చునని తా. ఉ.—ఘటించె, ఘటియించె, నటించె, నటియించె, వధించె, వధియించె ఇత్యాదులు. లఘువనుటవలన రంజించె, సాధించె ఇత్యాదులందును, ఏకాక్షర మనుటవలన కరుణించె, విహరించె ఇత్యాదులందును, అనయః అనుటవలన జయించె, నయించె ఇత్యాదులందును ఇకారాదేశంబు లేదు. కొండొకచోటఁ బ్రాదియోగంబుననగు. ఉ.—ఉత్తరించె, ఉత్తరియించె ఇత్యాదులు.

సూ. త్విజ్మధ్యనామకా స్స్యు ర్మధ్యమపురుషాశ్చ యే రమాన్తాశ్చ. 32

టీ. యే=ఏవి, మధ్యమపురుషాశ్చ=మధ్యమపురుషక్రియలును, రమాన్తాశ్చ=రాంతమాంతక్రియలునో, తే=అవి, త్విజ్మధ్యనామకాః=త్విజ్మధ్యము లను పేరుగలవిగా, స్యుః=అగును. అనఁగా మున్ను త్విజ్మధ్యంబులు కళలని చెప్పఁబడినవి. అవి యేవి యను నాకాంక్ష కిచ్చోటఁ బ్రసక్తిరాఁగా మధ్యమపురుషక్రియాపదములును, రాంత మాంత క్రియాపదములును ద్విజ్మధ్యము లని చెప్పఁబడినవి యని తా. ఉ.—పోషించితిమి, పోషించితిరి,పోషించిరి, పోషించితిమి ఇత్యాదులు.

సూ. చో రాత్మనేపదార్థేగృహ్ణాతా వాగమస్య వేత్వంస్యాత్.

టీ. ఆత్మనేపదార్థే=క్రియాఫలకర్తృగామిత్వార్థకమైన, గృహ్ణాతౌ=కొనుధాతువు పరమగునపుడు, అగమస్య=ఇంచునాగమముయొక్క, చోః=చువర్ణకమునకు, ఇత్వమ్=ఇకారము, వా=వికల్పముగా, స్యాత్=అగును. అనఁగాఁ గ్రియాఫలకర్తృగామిత్వార్థద్యోతక మగు కొనుధాతువు పరమగు నపుడించునాగమసంబంధి చువర్ణమున కికారంబు వికల్పంబుగా నంతాదేశం బగు నని తా. ఉ.—పోషించికొనియె, పోషించుకొనియె ఇత్యాదులు. దేశ్యక్రియలయందు స్వార్థేంచునాగమము లేదు గావున ధాత్వంతోకారంబున కికారంబు. ఉ.—మ్రొక్కికొనియె, మ్రొక్కుకొనియె ఇత్యాదులు.

సూ. రఞ్జతిఘట్యాదీనాం బిన్దో శ్చస్యాపి లావుభౌ భవతః. ౩౯

టీ. రఞ్జతిఘట్యాదీనాం=రంజతిఘట్యాదిధాతువులయొక్క, బిన్దోః= సున్నకును, చస్యాపి=చకారమునకును, ఉభౌ=రెండైన, లౌ = లకారములు, భవతః=అగుచున్నవి. అనఁగా రఞ్జ-రాగే, ఘట-చేష్టాయా మిత్యాద్యకర్మక ధాతువుల యించుగాగమసంబంధిబిందుచకారంబులకు రెండులకారంబులు సంశ్లిష్టంబులయి యాదేశంబు లగునని తా. ఉ.—రంజిల్లు, ఘటిల్లు, విస్త రిల్లు ఇత్యాదులు. ఆదిగ్రహణము చేతఁ దద్భవములకును. ఉ.—అవటిల్లు, నివ్వటిల్లు ఇత్యాదులు. ద్విత్వాభావంబుగఁ బ్రయోగంబులు గలవు. రంజిలు, నివ్వటిలు ఇత్యాదులు.

సూ. న తు ణౌ భవే చ్చ లోపో ణ్యర్థే యో వర్తతే పరే తస్మిన్. ౪౦

టీ. ణౌతు=ణిచ్చుపరంబగునపుడైతే, న=లకారాదేశములేదు, ణ్యర్థే= ణిజర్థమందు, యః = ఏయించుగాగమము, వర్తతే = ఉన్నదో, తస్మిన్ = ఆయించుగాగమము,పరేసతి=పరమగుచుండఁగ , లోపశ్చ=స్వార్థంచుగాగమ లోపమును, భవేత్=అగును. అనఁగా రంజతిఘట్యాదిధాతువులకు, ణిచ్చుప రంబగునపుడు లకారద్వయాదేశము గలుగదు. మఱియేమియనిన, ణిజర్థంచు గాగమము పరమగునపుడు లద్వయాదేశయోగ్యస్వార్థంచుగాగమలోపంబు గలుగునని తా. ఉ.—రంజించె మమ్ము, ఘటించె సత్కార్యము ఇత్యాదులు.

సూ పున రాగమః క్రియాణామ్. ౪౧

టీ. క్రియాణాం = క్రియలకు, పునః = విశేషమైన, ఆగమః=ఆగ మము, స్యాత్=అగును. అనఁగాఁ గ్రియాపదంబులకు విశేషాగమంబు వచ్చు నని తా. ఉ.—పోషించెదుర్, పోషించెదేన్, పోషించెదరు, పోషింప కుము, పోషింపక, పోషించుఁదుర్, పోషించినన్ ఇత్యాదులు.

సూ. పర్యాప్తౌ మన్మతేతు సఙ్కేతః. ౪౨

టీ. మన్మతే తు=నామతమందైతే, సఙ్కేతః=సంకేతము, పర్యాప్తః= సంపూర్ణము. అనఁగాఁ దత్సమక్రియలకుఁ జేయఁదగినసంకేతం బింతియ. తక్కినయంశంబు సంస్కృతంబునందు సిద్ధంబని తా. మఱలఁ జెప్పుట దార్ఢ్యప్రదర్శనార్థము.

సూ. సంప్రార్థనార్థకా దీత్. ౮౩

టీ. సంప్రార్థనార్థకాత్ = ప్రార్థనార్థకముమీఁద, ఈత్ = ఈకారము, స్యాత్=అగును. అనఁగా ప్రార్థనార్థక క్రియాపదంబుమీఁద నీకారంబు వచ్చునని తా. ఉ.—పోషింపుమీ, పోషింపుఁడీ ఇత్యాదులు.

సూ. ఏదాతౌ ప్రశ్నలక్షణౌ భవతః. ౮౪

టీ. ఏదాతౌ=ఏకార ఆకారములు, ప్రశ్నలక్షణౌ. ప్రశ్న=అడుగుటకు, లక్షణౌ=ద్యోతకములు, భవతః = అగుచున్నవి. అనఁగాఁ క్రియాపదంబులమీఁద నేకారాకారములు ప్రశ్నద్యోతకములుగా వచ్చునని తా. ఉ.—నన్నుఁజూచితివే కృష్ణనలిననయన, కరుణఁ బ్రోచితివా నన్నుఁ గంస వైరి. సుబంతంబుమీఁదనువచ్చును. ఉ.—ఏమిటికే కృష్ణుఁజూడ నేఁగితి రాధా, ఇత్యాదులు.

సూ. ఏదోతౌ వ్యతిరేకాదపి సంప్రార్థనపరౌ క్రియాణాం స్తః.

టీ. క్రియాణాం=క్రియలలోపల, వ్యతిరేకాదపి = వ్యతిరేకార్థముమీఁదను, ఏదోతౌ=ఏకార ఓకారములు, సంప్రార్థనపరౌ = సంప్రార్థనార్థకములుగా, స్తః = అగుచున్నవి. అనఁగాఁ క్రియాపదంబులలో వ్యతిరేకార్థకముమీఁద నేకారోకారములు ప్రార్థనాద్యోతకములుగా వచ్చునని తా. ఉ.—నన్నురక్షింపవే కృష్ణనందతనయ, కరుణవీక్షింపవో యమ్మ, కడలిపట్టి ఇత్యాదులు. అపిశబ్దమువలన సందేహాద్యర్థములందును వచ్చును. ఉ.-- చూచునో, చూడఁడో ఇత్యాదులు.

సూ. భావే టవర్ణకోఽన్తే సర్వేషాం చ క్రియాపదానాం స్యాత్. ౪౬

టీ. సర్వేషాం=సమస్తములైన, క్రియాపదానాం = క్రియాపదముల యొక్క, అన్తే=అంతమందు, భావే=భావార్థమున, టవర్ణకః = టవర్ణకము, స్యాత్=అగును. అనఁగా సమస్తక్రియాపదములయంతమందు భావార్థమున టవర్ణకంబు వచ్చునని తాత్పర్యము.

సూ. కర్మణ్యనుబన్ధస్స్యాత్పతిధాతుగ కర్తృవచ్చ తద్విధయః.

టీ. కర్మణి = కర్మార్థమందు, పతిధాతుః=పడుధాతువు, అనుబన్ధః = అనుబంధముగా, స్యాత్=అగును. తద్విధయః-తత్=దానియొక్క, విధయః= కార్యములు, కర్తృవత్=కర్త్రర్థకమునకువలె, స్యుః=అగుచున్నవి. అనఁగాఁ క్రియలకుఁ గర్మార్థమందుఁ బతిధాత్వర్థమైన పడుశబ్దం బనుబంధ మగును. దానిమీఁదఁ గర్తృప్రయోగమునకువలె నున్నానుబంధము మొదలైనకార్య ములు వచ్చునని తా.

ఉ.—పోషింపఁబడుచున్నాఁడు, పోషింపఁబడియె, పోషింపఁబడఁ గలఁడు, పోషింపఁబడు, పోషింపఁబడఁడు, మొ్రక్కఁబడుచున్నాఁడు ఇత్యాదులు.

సూ. అత్వాది తత్సమానామివ దేశ్యానాం క్రియాపదా నాంచ. ౪౮

టీ. తత్సమానామివ = తత్సమక్రియలకువలె, దేశ్యానాం=దేశ్యము లైన, క్రియాపదానాంచ = క్రియాపదములకును, అత్వాది = అత్వాదికా ర్యము, స్యాత్=అగును. అనఁగా 'వ్యతిరేకాదౌభావి' సీత్యాదిసూత్రముచేత విధింపఁబడిన అకారంబు మొదలుగాఁగల కార్యములు దత్సమక్రియలకువలె

దేశ్యక్రియలకును వచ్చునని తాత్పర్యము. ఉదాహరణ మయ్యె యెడ జెప్పఁబడియె.

సూ. వర్ణాగమో విశేషః పురుషేష్వర్థేషు చాపి వచనేషు.

ఇతి శ్రీసకలభాషావాగనుశాసన
నన్నయభట్టవిరచితాన్ధ్రశబ్దచిన్తామణౌ
పఞ్చమః క్రియాపరిచ్ఛేదః.

టీ. పురుషేషు=ప్రథమాదిపురుషములయందును, అర్థేషు=వర్తమాద్యర్థములయందును, వచనేషుచాపి=ఏకవచనాది వచనములయందును, వ గమః=వర్ణాగమము, విశేషః=విశేషముగా, భవతి=అగుచున్నది. అనఁ ప్రథమపురుషము మొదలగు పురుషములయందును వర్తమానార్థము మె లగు నర్థములయందును ఏకవచనము మొదలగువచనములయందును వర్ణ మంబు విశేషంబుగా వచ్చునని తా. ఉ.—ఉన్నాఁడు, రాఁడు, రావిం కాచె, కావఁడు, కావుము, పోయె, పోతిని, పంపు, చనియె. చనితి వినియె, వింటి, అయ్యె, అయితిని, కాఁడు, కమ్ము, కావించె, కా చూచుక్, చూడఁడు ఇత్యాదులు.

ఇది శ్రీసకలభాషావాగనుశాసన నన్నయభట్టారకప్రణీతంబైన యాంధ్ర
శబ్దచింతామణియందు అయిదవదగు క్రియాపరిచ్ఛేదము.

చెన్నపురి : శ్రీ 'రామ' ప్రెస్సున ముద్రితము.—1937—1000.